WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
ఆదివారం, 09 ఫిబ్రవరి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 39
పేజీలు: 08 | వెల: రూ.2:00



## రూపాయి విలువను నిర్ణయించేది మార్కెట్ శక్తులే

**ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి**

**ఆర్థికమంత్రి నిర్మలతో ఆర్‌బీఐ గవర్నర్ భేటీ**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(సాక్ష్యం): డాలరుతో రూపాయి విలువను మార్కెట్ శక్తులు నిర్ణయిస్తాయని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. దేశీయ కరెన్సీ రూపాయి విలువ క్షీణించడంపై

మిగతా 2 లో..



## త్వరలోనే పట్టాలకెక్కనున్న వందేభారత్ స్లీపర్ రైళ్లు

**కసరత్తు చేస్తున్న భారతీయ రైల్వే శాఖ**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(సాక్ష్యం): భారతీయ రైల్వే ప్రతిష్టాత్మకంగా వందే భారత్ రైళ్లను ప్రవేశపెడుతున్నది. ఇప్పటికే పలుమార్గాల్లో సెమిహైస్పీడ్ రైళ్లు పరుగులుపెడుతున్నాయి. త్వరలోనే వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కించేందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తున్నది. సుదూర ప్రయాణాల్లో

మిగతా 2 లో..

# ఢిల్లీ పీఠంపై కమలదళం

## ఇక డబుల్ ఇంజిన్ సర్కార్‌కు రంగం సిద్ధం



- ఆప్‌ను ఊడ్చిపారేసిన ఢిల్లీ ప్రజలు
- జైలుకెళ్లిన ఆప్ నేతలంతా ఓటమి
- పర్వేశ్‌సింగ్ వర్మ చేతిలో కేజ్రీవాల్ పరాజయం
- చివరి రౌండులో బయటపడ్డ సిఎం అతిషి
- ఖాతా కూడా తెరవని కాంగ్రెస్ పార్టీ

### ఆప్, కేజీవ్రాల్ నుంచి ఢిల్లీ ప్రజలకు విముక్తి

- ఇది ఢిల్లీ ప్రజలకు ముమ్మాటికీ పండగ రోజే
- ఢిల్లీ ప్రజలను ప్రేమను అభివృద్ధిలో చూపిస్తాం
- ఢిల్లీ ప్రజల భవిష్యత్తు మోదీ గ్యారంటీ
- జీరోతో పోటీపడ్డ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ
- బీజేపీ విజయోత్సవ సభలో మోడీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(సాక్ష్యం): ఆప్ నుంచి..కేజీవ్రాల్ నుంచి ఢిల్లీ ప్రజలకు విముక్తి లభించిందని ప్రధాని మోదీ అన్నారు. ఇది ఢిల్లీ ప్రజలకు పండగ రోజని అన్నారు. ఇంతటి విజయం అందించిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీ ప్రజలను ప్రేమను అభివృద్ధిలో చూపిస్తామన్నారు. ఢిల్లీలో బీజేపీ విజయం సామాన్యమైనది కాదు.. ఢిల్లీ వికాస్ , విజన్ కోసం

మిగతా 2 లో..

న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(సాక్ష్యం): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఘోర పరాజయం పాలైంది. రెండున్నర దశాబ్దాల సుదీర్ఘ విరామం తరవాత బిజెపి అక్కడ అధికారం చేపట్టబోతోంది. అవినతిని ఏడ్చేస్తానంటూ గద్దెనెక్కిన ఆప్‌ను ప్రజలు ఊడ్చి అవతల పడేశారు. ఈ నెల 5న జరిగిన ఎన్నికలకు సంబంధించి శనివారం ఓట్ల లెక్కింపు జరిగింది. 70 సీట్లకు గాను బిజెపి మ్యాజిక్ ఫిగర్‌ను దాటి 47 సీట్లలో ఆధిక్యం ప్రదర్శించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలే కౌంటింగ్‌లో కనిపించాయి. కాంగ్రెస్ ఎక్కడా ఖాతా తెరవలేదు. పోటీ బిజెపి, ఆప్ మద్యే జరిగినట్లు ఫలితాలు వెల్లడించాయి. మొత్తంగా డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడబోతోంది. ఫలితాలపై బిజెపి

మిగతా 2 లో..

# మీరాలం బ్రిడ్జిని ముఖ్యమైన చిహ్నంగా మార్చాలి

## బ్రిడ్జి నిర్మాణం ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది

- బ్రిడ్జి ద్వారా ట్రాఫిక్ సమస్యలకు చెక్
- పర్యాటక ఆకర్షణగా కూడా మారేలా ఉండాలి
- హైదరాబాద్ మరింత అందంగా తయారవ్వాలి
- ఫ్లైఓవర్ల నిర్మాణంపై సమగ్ర ప్రణాళిక అవసరం
- 90 రోజుల్లోగా డీపీఆర్ సిద్ధం చేయండి
- కొత్త ఫ్లైఓవర్లపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష



హైదరాబాద్,ఫిబ్రవరి8(సాక్ష్యం): హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త ప్రణాళికలను అమలు చేయడానికి కృషి చేస్తున్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు నూతన ఫ్లైఓవర్లు, బ్రిడ్జిల నిర్మాణంపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల జరిగిన సమీక్షా సమావేశంలో.. నగరంలోని ప్రధాన ప్రాజెక్టుల పురోగతిని సమీక్షిస్తూ.. మీరాలం చెరువుపై ప్రతిష్టాత్మక బ్రిడ్జి నిర్మాణం అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంటుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు కోసం అధికారుల నుంచి మూడు ప్రతిపాదనలు

మిగతా 2 లో..

### ఢిల్లీ ప్రజల తీర్పును గౌరవిస్తున్నాం

**అవినీతిపై తమ పోరాటం కొనసాగుతుందన్న రాహుల్**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(సాక్ష్యం): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పందించారు. ప్రజల తీర్పును గౌరవిస్తామని చెప్పారు.

## సరిహద్దులను నిర్ణయించే అధికారం సర్వేశాఖకు ఉంది

- నిర్ధిష్ట గడువులోగా సర్వే నిర్వహించాలి
- తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం




హైదరాబాద్,ఫిబ్రవరి8(సాక్ష్యం): తెలంగాణ రెవెన్యూ చట్టం, సర్వే, సరిహద్దుల చట్టం ప్రకారం సర్వే నిర్వహించి సరిహద్దులను నిర్ణయించే అధికారం సర్వే శాఖకు ఉ ందని హైకోర్టు పేర్కొంది. అయితే ఈ చట్టాల కింద జారీ అయిన పలు సర్క్యులర్ల ప్రకారం నిర్దిష్ట గడువులోగా సర్వే పూర్తి చేయాల్సి ఉందని స్పష్టం చేసింది. సర్వే నిర్వహించి భూమి హద్దులను గుర్తించడానికిగాను దరఖాస్తు చేసుకోవాల్సి ఉ ంటుందని, ప్రైవేటు వ్యక్తులు దాఖలు చేసిన దరఖాస్తులపై నిర్దిష్ట గడువులోగా సర్వే నిర్వహించాల్సి ఉందని తెలిపింది. అవసరమైన ఫీజుతోపాటు పత్రాలను సమర్పించినట్లయితే సర్వేను పూర్తి చేయాల్సి ఉందని

మిగతా 3 లో..

## కాగజ్‌నగర్‌ను మహారాష్ట్రలో కలపాలా?

### బీజేపీ ఎమ్మెల్యే వ్యాఖ్యలు దారుణం

క్షేత్రస్థాయిలో స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలి

ఆర్ఎస్ ప్రవీణ్ కష్టకాలంలో మనతో కలిశారు

తెలంగాణ భవన్‌లో కాగజ్‌నగర్ కార్యకర్తల భేటీలో కేటీఆర్



హైదరాబాద్,ఫిబ్రవరి8(సాక్ష్యం): సిర్పూర్ కాగజ్ నగర్‌ను మహారాష్ట్రలో కలపమని అక్కడి బీజేపీ ఎమ్మెల్యే సోయిలేకుండా మాట్లాడుతున్నాడని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాగజ్ నగర్ బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మనసులో ఉన్న మాట తనకు అర్థమైందని.. ఇదే విషయాన్ని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పై ఉన్న వ్యతిరేకతను ఉపయోగించుకొని వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయాలన్నారు. ప్రతిపక్షంలో ఉన్న మనపార్టీతో కలిసి నడిచేందుకు ముందుకు వచ్చిన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని కేటీఆర్ అన్నారు. తెలంగాణ సమాజం గురించి.. తెలంగాణ అభివృద్ధి గురించి

### తెలంగాణ లా సెట్, పీజీఎల్‌సెట్ షెడ్యూల్ విడుదల

హైదరాబాద్,ఫిబ్రవరి8(సాక్ష్యం): రాష్ట్రంలోని లా కాలేజీల్లో 2025-26 విద్యా సంవత్సరానికి లా కోర్సుల్లో ప్రవేశాలకు తెలంగాణ లాసెట్ 2025, పీజీఎల్‌సెట్ 2025 షెడ్యూల్‌ను రాష్ట్ర ఉన్నత విద్యామండలి శనివారంవిడుదల చేసింది. తాజా షెడ్యూల్ ప్రకారం.. లాసెట్, పీజీలాసెట్ నోటిఫికేషన్లు ఫిబ్రవరి 25వ తేదీని

మిగతా 3 లో..



### అసెంబ్లీ సాక్షిగా మాదిగలను అవమానించారు

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ**

హైదరాబాద్,ఫిబ్రవరి8(సాక్ష్యం): నిండు అసెంబ్లీలో కేసీఆర్ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని అణగ తొక్కుతా అని అవమానిస్తే, 40 నిమి షాల ప్రసంగంలో రేవంత్ రెడ్డి ఎమ్మార్పీఎస్ పేరు తీయకుండా అవమానించారన్నారని, ఎన్నో ఏళ్లుగా సమాజానికి దూరంగా ఉన్న తనను నరేంద్ర మోదీ గుర్తించి గుండెలకు హత్తుకుని హృదయంలో పెట్టుకున్నారన్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ అన్నారు. సోమాజిగూడ

మిగతా 3 లో..

### కొత్త రేషన్‌కార్డు దరఖాస్తులకు బ్రేక్ అంటూ ప్రచారం..

**అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని ఈసీ వివరణ**

హైదరాబాద్,ఫిబ్రవరి8(సాక్ష్యం): కొత్త రేషన్ కార్డులు, కొత్త రేషన్ కార్డుల్లో చేర్పులు, మార్పులకు అవకాశం కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ఎన్నికల కమిషన్ బ్రేక్ వేసిందన్న ప్రచారంతో గందరగోళం నెలకొంది. మీ సేవలో దరఖాస్తు చేసుకునే అవకాశానికి ఇసి బ్రేక్ వేసింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 41 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించిన విషయం తెలిసిందే.. కొత్త రేషన్ కార్డులు, పాత కార్డుల్లో మార్పులు చేర్పులకు మీ సేవా ద్వారా దరఖాస్తులు పెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇది నిరంతర ప్రక్రియ అని అర్హులు దరఖాస్తు

మిగతా 3 లో..

# మా రాష్ట్ర నిధులను విడుదల చేయండి

## పెండింగ్‌లో ఉన్న రూ. 408.40 కోట్లు చెల్లించండి

### ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు భట్టి వినతి



న్యూఢిల్లీ,ఫిబ్రవరి8: తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ను భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర ఆర్థికమంత్రిని ఢిల్లీ సప్దర్ జంగ్ రోడ్డులోని ఆమె అధికారిక నివాసంలో డిప్యూటీ సీఎం కలిశారు. గతంలోనూ ఈ అంశాలకు సంబంధించి కేంద్రానికి రాసిన లేఖలను

మిగతా 3 లో..

# సంపాదకీయం

## కేజ్రీవాల్ పతనం ఓ గుణపాఠం

రాజకీయాల్లో అవినీతిని ఊడ్చేస్తానంటూ ప్రగల్భాలు పలికి ..రాజకీయంగా అందలం ఎక్కి..అవినీతిని కేరాఫ్ అడ్రస్‌గా మార్చుకున్న ఆప్ పార్టీని ఢిల్లీ ప్రజలే ఊడ్చి పడేశారు. అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన కేజ్రీవాల్ కేవలం ప్రధాని పీఠంపై కన్నేసి ఎప్పుడైతే రాజకీయాలు మొదలు పెట్టారో అప్పుడే ఆయన పతనం ప్రారంభం అయ్యిందని చెప్పాలి. అవినీతి వ్యతిరేక రాజకీయాలు కొనసాగించివుంటు కేజ్రీవాల్ రాజకీయాల్లో వజ్రంలా నిలిచేవారు. దేశ ప్రధాని పదవి కోరుకోకుండానే వచ్చేది. రాజకీయాలకు చుక్కానిగా ఉండేవారు. కానీ ఆయన ఢిల్లీలో పాగా వేయడంతోనే ఇక తనకు ఎదురులేదన్న రీతిలో అవినీతి పంకిలంలో కూరుకు పోయారు. ఆయన మంత్రులు, అనుచరులు, ఎమ్మెల్యేలు అంతా అందులో దిగబడ్డారు. యధారాజా తథా ప్రజా..అన్న సామెతలాగా ఆయనలాగే ఆయన అనుచరగణం రాజకీయాలు నడిపింది. అవినీతి అన్నది అగ్నికణం లాంటిది. దానిని పట్టుకుని సాగాలంటే ధైర్యం కావాలి. కానీ కేజ్రీవాల్ అలాంటి ప్రయత్నాలు చేయలేదు. అందుకే పదేళ్లుగా అందలమెక్కించిన ఢిల్లీ ప్రజలు విసుగుచెంది ఊడ్చేశారు. అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరిన కేజ్రీవాల్ ఓటమిని ఇప్పుడు హజారేనే అభినందించే పరిస్థితి వచ్చింది. అవినీతికి దూరంగా ఉండాలని ఆయన పదేపదే హెచ్చరించినా కేజ్రీవాల్ పెడచెవిన పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలకు తానొక బ్రాండ్ అని ప్రచారం చేసుకున్న కేజ్రీవాల్ దానికి కట్టుబడి ఉండలేదు. అనేక అవినీతి కేసుల్లో తానూ, తన అనుయాయులు ఇక్కుకుని విలవిల్లాడుతూ..కేవలంమోడీని చూపి రాజకీయం చేశారు. అరవింద్ కేజ్రీవాల్..అవినీతి మరకలతో ఇప్పుడు మరోమారు తన అదృష్టాన్ని పరీక్షించుకుని పట్టుతప్పారు. అవినీతి చుట్టూ కేజ్రీవాల్ అల్లుకు పోయారని తెలుసుకున్న ప్రజలు ఇప్పుడు ఊడ్చేశారు. అవినీతికి వ్యతిరేకంగా జన లోక్‌పాల్ బిల్లుకోసం అన్నాహజారే నేతృత్వంలో జరిగిన ఉద్యమమే ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావానికి దారితీసింది. ఢిల్లీ వీధుల్లో ఒకప్పుడు సంచలనంగా మారిన ఆప్ ఇప్పుడు అడ్రస్ గల్లంతయ్యిందనే చెప్పాలి. ఈ ఎన్నికల్లో బిజెపి బాగా కష్టపడి పనిచేసిందనే కన్నా, ఆప్ తన సైద్ధాంతికత నుంచి తప్పుకోవడమే ఓటమికి కారనమని చెప్పుకోవాలి. ప్రజలకు ఉచిత బస్సు, ఉచిత కరెంట్, ఉచిత విద్య లాంటి నినాదాలతో మార్మోగించిన కేజ్రీవాల్ అసలు సమస్యలు పక్కన పెట్టారు. ఢిల్లీ వాతావరణ కాలుష్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మంచినీటి సరఫరాకు కారణమైన యమునా నది కాలుష్యం గురించి మాట్లాడలేదు. మోడీని, బిజెపిని విమర్శించడమే రాజకీయంగా ముందుకు సాగారు. అందుకే పదేళ్లుగా అధికారంలో ఉన్నా..లాభం లేకుండా పోయిందని ప్రజలు ఆలోచించారు. చివరకు కేజ్రీవాల్‌ను కూడా ఓడించేలా చేశారు. సిఎం అతిశీని కూడా ఓడించారు. రాజకీయాల్లో హీరియిజం ఉండాలి. శత్రువును ఎదుర్కొనే ధైర్యం ప్రదర్శించాలి. కానీ అలాంటివేవీ కేజ్రీవాల్ చేయలేదు. రాజకీయాల్లో అవినీతి అంతం ఆవాలంటే ఆప్ రావాలన్న పార్టీగా గుర్తింపు తెచ్చుకున్న ఆప్ అనతి కాలంలోనే అవినీతి పార్టీగా ముద్ర వేసుకుంది. ఈ క్రమంలో ఢిల్లీలో ఓటమి అన్నది కేజ్రీవాల్ స్వయంకృతం. నిజాయితీగా ఢిల్లీలో పాలన చేసివుంటే ఆయన ప్రతిభ ఇనుమడించేది. ప్రజలు ఆదరించేవారు. కానీ అది వదిలిపెట్టి దేశమంతా తిరిగి, తానే ప్రధాని కావాలన్న దురాలోచనలో రాజకీయాలు చేసి చతికిలపడ్డ తీరు..భారత రాజకీయాల్లో ఓ గుణపాఠం లాంటివి. అవినీతిపై పోరాటంలో కాంగ్రెస్‌పై యుద్ధం ప్రకటించిన కేజ్రీవాల్..అనతి కాలంలోనే దేశ ప్రజల మనసులు గెల్చుకున్నారు. ప్రజలు రాజకీయ నాయకుల అవినీతి పట్ల ఎంత అసహ్యంగా ఉన్నారనడానికి కేజ్రీవాల్ ఎదుగుదలే కారణం. కానీ అనతి కాలంలోనే కేజ్రీవాల్ నిజస్వరూపం బయటపడింది. ఆయన ముసుగు తొలగింది. అవినీతికి కేంద్రంగా కేజ్రీవాల్ రాజకీయాలు నడిచాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఇందుకు పరాకాష్ట. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో కలసి అవినీతి స్కామ్‌లో ఇరుక్కోవడం ఆయన పతనానికి నాంది పలికింది. అలాగే తన ఇంటిని వందల కోట్లతో అద్భుతంగా శీష్‌మహల్‌గా మార్చుకున్న తీరు ఆయన ప్రతిష్టను దిగజార్చింది. కాంగ్రెస్ అవినీతిని వ్యతిరేకించిన కేజ్రీవాల్... కాంగ్రెస్ పంచనే చేరారు. ఇవన్నీ గమనిస్తూ వచ్చిన ప్రజలు రాజకీయాల్లో అబద్దాలుచెప్పే వ్యక్తిగా గుర్తించారు. అబద్దాలుచెప్పేవారిని ప్రజలు పెద్దగా పట్టించుకోరు. కానీ నిజాయితీగా ఉంటానంటూ అబద్దాలుచెబితే మాత్రం సహించరు. నిప్పులేనిదే పొగరాదన్నట్లు ...కేంద్రం ఎంతగా కక్షకట్టి కేసులు పెట్టినా.. అవినీతి లేనిదే కేసులు చుట్టుకోవు. మోడీని నిందించినంత మాత్రాన తన అవినీతిని కప్పిపుచ్చు కోలేరు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి కూడా గుణపాఠం లాంటివే. తన రాజకీయ ధోరణిని కాంగ్రెస్ మార్చుకోవాల్సి ఉంది. కుటుంబ రాజకీయాలు చేసినా, ప్రజాస్వామ్య బద్ధంగా నడుచుకోవాల్సి ఉంది. ఈ క్రమంలో కేజ్రీవాల్ ఎంతగా ఇప్పుడు అరిచి గీపెట్టినా ప్రజలు ఇకముందు నమ్ముతారని అనుకోవడానికి లేదు. గెలుపు కోసం అవినీతి వ్యతిరేక పోరాటాన్ని పక్కన పెట్టిన కేజ్రీవాల్, ఉచిత పథకాలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నంలో రాజకీయాలు మొదలు పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలు పక్కన పోయాయి. కేవలం తన స్వార్థ రాజకీయాలతో దేశ ప్రధాని కావడమే లక్ష్యమన్న రీతిలో ముందుకు సాగారు. పరమపద సోపాన పటంలో పెద్దపాము మింగితే పడ్డట్లుగా కిందపడ్డారు. ఇప్పుడు ఆయన అవినీతి వ్యతిరేక మాటలు చెబితే ఇక ప్రజలు నమ్మరు. ఏం చెబితే , ఏం చేస్తే రాకీయంగా ఎదుగగలమో కొత్తగా ఆలోచించాలి. అవినీతికి సంబంధించి మాట్లాడితే ప్రజలు ఛీత్కరించే పరిస్థితి వచ్చింది. దీంతో ఇప్పుడు కేజ్రీవాల్ పతనం కూడా ఓ రాజకీయ గుణపాఠంగా చూడాలి.

# ఢిల్లీ పీఠంపై కమలదళం

మొదటిపేజీ తరువాయి..

హర్షం వ్యక్తం చేయగా, ప్రజల తీర్పును స్వాగతిస్తున్నట్లు అరవింద్ కేజ్రీవాల్ప్రకటించారు. ఇకపోతే ఫలితాల తీరును గమనిస్తే..ముఖ్యంగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఎఫెక్ట్ ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. ఆప్ కీలక నేతలంతా ఒక్కొక్కరుగా ఓటమి పాలయ్యారు. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సహా మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్, సోమనాథ్ భారతి వంటి కీలక నేతలు ఓడిపోయారు. లిక్కర్ స్కామ్‌లో జైలుకెళ్లిని కేజ్రీవాల్, సిసోడియా, సత్యేందర్ జైన్ ఓడిపోవడం గమనార్హం. సాధారణంగా జైలుకు వెళ్లి వచ్చిన ఏ నాయకుడికైనా సానుభూతి వస్తుంది, అయితే ఢిల్లీ ఓటర్లు మాత్రం లిక్కర్ స్కామ్‌లో వీరి హస్తం ఉందని భావించినట్లు ఉన్నారు. అందుకే ముగ్గురిని కూడా చావుదెబ్బ తీశారు. తనను కావాలనే బీజేపీ టార్గెట్ చేస్తోందని కేజ్రీవాల్ పదేపదే ఆరోపించినప్పటికీ ఢిల్లీ ఓటర్లు నమ్మలేదు. లిక్కర్ స్కామ్‌కి తోడు శీష్ మహల్, ప్రభుత్వ వ్యతిరేకత, మధ్య తరగతి వర్గాలు బీజేపీ వైపు వెళ్లడం ఇవన్నీ ఆప్ ఓటమికి కారణమని చెప్పవచ్చు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌ని విచారిస్తున్న సీబీఐ, ఈడీలు ఈ కేసులో ఆప్ నేతల్ని అరెస్ట్ చేశారు. బెయిల్‌పై బయటకు వచ్చిన కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేసి, అతిశీ మార్లెనాకు ఢిల్లీ పగ్గాలు అప్పగించి, అనధికార సీఎంగా పనిచేశారనే వాదనలు ఉన్నాయి. అయితే, తన నిజాయితీని ఢిల్లీ ప్రజలు నమ్ముతారని, మళ్లీ తననే అధికారంలోకి తీసుకువస్తారని కేజ్రీవాల్ భావించారు. తన నిజాయితీకి అసెంబ్లీ ఎన్నికలు రెఫరెండం అని, తనను కాపాడే బాధ్యత ఢిల్లీ ఓటర్లదే అని సెంటిమెంట్ కామెంట్స్ చేశారు. అయినా కూడా జైలుకు వెళ్లి వచ్చిన ముగ్గురు నేతలకు ఓటమి తప్పలేదు. ఇకపోతే కేజ్రీవాల్‌ను మాజీ సిఎం సాహిబ్‌సింగ్ వర్మ కుమారుడు బీజేపీ అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ ఓడించి సంచలనం సృష్టించారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో దిల్లీ ఓటర్లు భాజపాకు పట్టం కట్టారు. ఘన విజయాన్ని అందించారు. కమలదళం హోరులో.. గత మూడు పర్యాయాలు అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ కొట్టుకుపోయింది. శనివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్ (36)ను దాటి 43 స్థానాల్లో విజయం సాధించింది. మరో 5 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. అంటే 48 స్థానాల్లో



కమలం హవా కనబర్చింది. వరుసగా నాలుగోసారి అధికారంలోకి రావాలనుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఆశలకు భాజపా గండికొట్టింది. అంతేకాదు.. ఆప్ అధినేత కేజ్రీవాల్ సహా పలువురు పార్టీ పెద్దలకూ ఓటమి తప్పలేదు. ఫలితాల్లో ఆప్ 19 చోట్ల విజయం సాధించింది. మరో 3 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. మొత్తంగా 22 స్థానాలకు పరిమితమైంది. ఇక, కాంగ్రెస్ ఈ ఎన్నికల్లోనూ ఏ మాత్రం ప్రభావం చూపించలేక పోయింది. కనీసం ఒక్క స్థానంలోనూ ఆధిక్యం సాధించలేకపోయింది. దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ న్యూదిల్లీ స్థానం నుంచి ఓటమి చవిచూశారు. భాజపా అభ్యర్థి పర్వేశ్ వర్మ చేతిలో 4,089 ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. ఇదే స్థానంలో పోటీ చేసిన మాజీ సీఎం షీలా దీక్షిత్ తనయుడు సందీప్ దీక్షిత్‌కు 4,568 ఓట్లు రావడం గమనార్హం. దిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆప్ సీనియర్ నేత మనీశ్ సిసోదియా జంగ్‌పురాలో విజయం దక్కలేదు. తన సమీప భాజపా అభ్యర్థి తర్వీందర్ సింగ్ చేతిలో కేవలం 675 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ.. కాల్‌కాజీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఆది నుంచి వెనుకంజలో ఉన్న ఆమె చివరి రౌండ్లలో అనూహ్యంగా పుంజుకున్నారు. భాజపా అభ్యర్థి రమేశ్ బిధూరిపై 3,521 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఆప్ సీనియర్ నేత సత్యేంద్ర జైన్ షాకూరి బస్తీలో ఓటమిపాలయ్యారు. ఇక్కడ భాజపా అభ్యర్థి కర్నాల్ సింగ్ 20,998 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ గ్రేటర్ కైలాష్ స్థానంలో పరాజయం పాలయ్యారు. ఈ స్థానంలో భాజపా నాయకురాలు శిఖా రాయ్ 3,188 ఓట్ల తేడాతో నెగ్గారు. బిజ్వాసన్ నియోజకవర్గం నుంచి భాజపా నేత కైలాశ్ గెహ్లోత్ విజయం సాధించారు. తన సమీప ఆప్ అభ్యర్థి సురేందర్ భరద్వాజ్‌పై 9,833 ఓట్లతో గెలుపొందారు. భాజపా నేత అర్విందర్ సింగ్ లవ్లీ గాంధీ నగర్‌లో విజయం సాధించారు. ఆప్ అభ్యర్థిపై 12,748 ఓట్ల మెజార్టీతో నెగ్గారు.

## ఆప్, కేజీవ్రాల్ నుంచి ఢిల్లీ ప్రజలకు విముక్తి

మొదటిపేజీ తరువాయి..

ముందుకెళ్తామన్నారు. ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కార్ ను తెచ్చుకున్నారు. ఢిల్లీ ప్రజల సేవకోసమే బీజేపీ ఉన్నదని అన్నారు. ఢిల్లీ ప్రజల భవిష్యత్తు మోదీ గ్యారంటీ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయ ఢంకా మోగించిన విషయం తెలిసిందే. మొత్తం70 కి పైగా అసెంబ్లీ స్థానాలకు బీజేపీ48 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. మ్యాజిక్ ఫిగర్ ను దాటి 27 ఏళ్ల తర్వాత అధికారం చేపట్టబోతుంది. బిజెపి కార్యాలయంలో జరిగిన విజయోత్సాహ సభలో ప్రధాని మోడీ మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు అమిత్ షా, నడ్డాలు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే ఢిల్లీ నేతలు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ ..ఆప్ అరాచకాలు.. ఆడంబరాలకు ఇది అంతం అన్నారు.. మూడో సారి లోక్ సభ ఎన్నికల్లో విజయం సాధించాం. మోదీ గ్యారంటీలను ఢిల్లీ ప్రజలు నమ్మారు.. షార్ట్ కట్ రాజకీయాలకు షాకిచ్చి ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కార్ ను తెచ్చుకున్నారని ప్రధాని మోదీ అన్నారు. దిల్లీలో విజయం సామాన్య విజయం కాదు. వికసిత్ రాజధానిగా మార్చే



అవకాశం మాకు ఇచ్చారు. దిల్లీని అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటాం. మా పార్టీపై నమ్మకం ఉంచిన దిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు. దిల్లీ ప్రజలు చూపించిన ప్రేమను అనేక రెట్లు పెంచి తిరిగిస్తాం. పదేళ్ల కష్టాలు, సమస్యల నుంచి దిల్లీకి విముక్తి లభించింది. పదేళ్లపాటు దిల్లీని అహంకారంతో పరిపాలించారని అన్నారు. ఇక నుంచి దిల్లీలో వికాస్, విజన్, విశ్వాస్ నినాదాలతో పరిపాలన. దిల్లీ విజయానికి కష్టపడిన కార్యకర్తలకు అభినందనలు. నిజమైన విజేతలు దిల్లీ ప్రజలే. అడ్డదారుల్లో వచ్చిన వారికి ప్రజలు షాక్ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా 3 సార్లు మొత్తం సీట్లు మాకే ఇచ్చారు. డబుల్ ఇంజిన్ సర్కారుపై ఇక్కడి ప్రజలు నమ్మకం ఉంచారు. హరియాణా, మహారాష్ట్రలో కూడా గొప్ప విజయం సాధించాం అన్నారు. దిల్లీ మామూలు నగరం కాదు.. మినీ భారత్. దిల్లీలో గెలిచామంటే దేశమంతా భాజపాను దీవించినట్లే. దిల్లీ అభివృద్ధికి నాది గ్యారెంటీ. మెట్రో పనులు ముందుకెళ్లకుండా ఆప్ నేతలు అడ్డుకున్నారు. ఆయుష్మాన్ భారత్ లాభం దిల్లీ ప్రజలకు దక్కకుండా చేశారు. దిల్లీలో అభివృద్ధికి ఎవరు అడ్డు పడుతున్నారో ప్రజలు గ్రహించారు. అన్నీ ఆలోచించే ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కారును కోరుకున్నారు. దిల్లీ అభివృద్ధి కోసం పగలు, రాత్రి పనిచేస్తాం. పూర్వాంచల్ ప్రజల ప్రేమ, విశ్వాసం ఎప్పటికీ మరిచిపోలేం. ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో నిజమైన అభివృద్ధి చూడొచ్చు. మన పనితీరు చూసే అనేక రాష్ట్రాల్లో మళ్లీ మనకే అధికారం కట్టబెట్టారు. హరియాణాలో సుపరిపాలనకు నాంది పలికాం. మహారాష్ట్ర రైతులకు అన్ని విధాలా అండగా ఉన్నాం. ఏపీలో చంద్రబాబు తన ట్రాక్ రికార్డు నిరూపించుకున్నారు. సుపరిపాలన ఫలాలు పేదలు, మధ్యతరగతి ప్రజలకు దక్కాయి. దిల్లీ మెట్రోను మొట్టమొదట మేమే ప్రారంభించాం. అనేక నగరాల్లో విమానాశ్రయాలు ఏర్పాటు చేస్తున్నాం. దిల్లీని వాయుకాలుష్యం, పారిశుద్ధ్య సమస్యలు పీడిస్తున్నాయి. దిల్లీని సరికొత్త ఆధునిక నగరంగా మారుస్తాం' అని మోదీ హామీ ఇచ్చారు. ఇక కాంగ్రెస్ జీరోతో పోటీ పడిందని ఎద్దేవా చేశారు. రాహుల్ గతకొంతకాలంగా హిందూగా నటించే ప్రయత్నం చేసి భంగపడ్డారని అన్నారు. దిల్లీలో చరిత్రాత్మక విజయం సాధించాం. ఈ విజయం కోసం కార్యకర్తలు ఎంతో కృషి చేశారని, వారికి కృతజ్ఞతలని అధ్యక్షుడు జెపి నడ్డా అన్నారు. మోదీ నేతృత్వంలో పార్టీ వరుస విజయాలు సాధిస్తోంది. దిల్లీ ప్రజలు మా పార్టీపై విశ్వాసం ఉంచారు. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లోనూ దిల్లీ ప్రజలు మా వెంట ఉన్నారు. 7 లోక్‌సభ సీట్లలోనూ మా పార్టీని గెలిపించారు. పేదలు, బలహీనవర్గాల జీవితాల్లో మార్పు తేవడమే మోదీ లక్ష్యం. దిల్లీలో సుపరిపాలన అందించేందుకు కట్టుబడి ఉన్నాం. దిల్లీ ప్రజలు సురక్షితమైన తాగునీరు, మంచి రహదారులు కోరుకుంటున్నారు. ఆమ్‌ఆద్మీ పార్టీ.. అబద్దాలు ఆడే పరిశ్రమ లాంటిదని ఎద్దేవా చేశారు.

## రూపాయి విలువను నిర్ణయించేది మార్కెట్ శక్తులే

మొదటిపేజీ తరువాయి..

సంజయ్ మల్హోత్రా స్పందించారు. రూపాయి విలువ రోజువారీ మార్పులపై ఆర్‌బీఐ పెద్దగా ఆందళన చెందబోదని తెలిపారు. దీర్ఘకాల, మధ్యస్థ కాలంలో రూపాయి విలువ మార్పుపైనే ఆర్‌బీఐ దృష్టి సారిస్తుందని చెప్పారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అనంతరం ఈ మేరకు శనివారం ఆయన మిడియాతో మాట్లాడారు. డాలరుతో రూపాయి మారకం విలువ 87.50గా ఉంది. ఆర్‌బీఐ తాజాగా 25 బేసిస్ పాయింట్ల మేర రెపోరేటును సవరించిన నేపథ్యంలో 9 పైసలు మేర బలపడింది. ఈ నేపథ్యంలో మీడియా ప్రతినిధుల నుంచి రూపాయి పతనంపై ప్రశ్న ఎదురవ్వగా.. ఆర్‌బీఐ గవర్నర్ స్పందించారు. 'రూపాయి విషయంలో ఆర్‌బీఐ వైఖరిలో ఎలాంటి మార్పూ లేదు. రూపాయి విలువ స్థాయిని గానీ, ఒక బ్యాండ్‌ను గానీ మేం చూడబోం. ఎప్పుడైన భారీ స్థాయిలో ఒడుదొడుకులు ఎదుర్కొంటే జోక్యం చేసుకుంటాం. రోజువారీ విలువ తగ్గడం, పెరగడం గురించి పట్టించుకోం' అని గవర్నర్ పేర్కొన్నారు. రూపాయి విలువ 5 శాతం క్షీణిస్తే దేశీయంగా ద్రవ్యోల్బణం 30-35 బేసిస్ పాయింట్ల మేర ప్రభావం పడుతుందని మల్హోత్రా చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి, వృద్ధి ద్రవ్యోల్బణ అంచనాలను రూపొందించినప్పుడు ప్రస్తుత డాలరు- రూపాయి విలువను పరిగణనలోకి తీసుకున్నామన్నారు. అంతర్జాతీయ పరిణామాల వల్లే రూపాయి వల్లే రూపాయి విలువ క్షీణిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలపై చేస్తున్న ప్రకటనలు ఇందుకు కారణమవుతున్నాయని చెప్పారు. త్వరలోనే దీనికో పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఇది దేశీయంగా ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడానికి దోహదపడుతుందన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని పెంచేందుకు చాలా అస్త్రాలు తమ వద్ద ఉన్నాయని, అవసరం అయినప్పుడు వినియోగిస్తామన్నారు.

## త్వరలోనే పట్టాలకెక్కనున్న వందేభారత్ స్లీపర్ రైళ్లు

మొదటిపేజీ తరువాయి..

విప్లవాత్మక మార్పులను వందే భారత్ స్లీపర్ రైలు తీసుకువస్తుందని రైల్వేశాఖ పేర్కొంది. రీసెర్చ్ డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ తొలి వందే భారత్ స్లీపర్ ముంబయి-అహ్మదాబాద్ మార్గంలో 540 కిలోమీటర్ల దూరం ట్రయల్ రన్‌ను విజయవంతంగా నిర్వహించింది. 16 కోచ్‌లతో రైలు పరుగులు తీసింది. త్వరలోనే తొలి వందే భారత్ స్లీపర్




రైలును ప్రారంభించేందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తున్నది. ట్రయల్ రన్‌కు సంబంధించిన డేటాను విశ్లేషించిన అనంతరం ఆర్‌డీఎస్‌ఓ ÷నైల్ ధ్రువీకరణ పత్రం జారీ చేయనున్నది. రైల్వే సేఫ్టీ కమిషనర్ రైలును గరిష్ఠ వేగాన్ని పరిశీలించనున్నారు. ఈ ఏడాది జనవరి తొలివారం రైలు కోటాలో 30-40 కిలోమీటర్ల స్వల్ప దూరంలో ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ సమయంలో రైలు 180 కిలోమీటర్ల వేగంతో దూసుకుని వెళ్లింది. వందే భారత్ స్లీపర్ రైళ్లు రాబోయే కాలంలో రాత్రి ప్రయాణాన్ని పునర్నిర్వహించబోతున్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రోటోటైప్ విజయవంతమైన ట్రయల్ రన్ పూర్తి చేసిందని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ఏడాది మరో తొమ్మిది వందే భారత్ ట్రైన్ సెట్స్‌ను ఉత్పత్తి చేయాలని రైల్వేశాఖ భావిస్తుంది. ఏప్రిల్, డిసెంబర్ మధ్య ఐసీఎఫ్ డెలివరీ చేయనున్నది. ఈ రైలులో మూడు కేటగిరిలు అందుబాటులో ఉంటాయి. ఇందులో ఏపీ ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్ ఏసీ, ఏసీ త్రీ టైర్ అందుబాటులో ఉంటాయి. మొత్తం 1,128 బెర్తులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి. గత నెలలో భారతీయ రైల్వేశాఖ 24 వందే భారత్ స్లీపర్ రైలు 50 రేకుల కోసం ఆర్డర్ వచ్చింది. రాబోయే రెండేళ్లలో సిద్ధమయ్యే అవకాశం ఉంది. 2026-27 సంవత్సరంలో 24 సెట్స్ ఉత్పత్తి కానున్నాయి. ఇది రైల్వే టెక్నాలజీలో భారత్ స్వావలంబనను మరింత బలోపేతం చేస్తుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

# మీరాలం బ్రిడ్జిని ముఖ్యమైన చిహ్నంగా మార్చాలి

మొదటిపేజీ తరువాయి..

అందగా.. వాటిని లోతుగా పరిశీలించారు సీఎం. అవసరమైన మార్పులు, చేర్పులు సూచించి రెండు రోజుల్లో పూర్తి సమాచారం సమర్పించాల్సిందిగా ఆదేశించారు. బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి 90 రోజుల్లోగా డీపీఆర్ (డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్) సిద్ధం చేయాలని.. నిర్మాణాన్ని 30 నెలల్లో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరాన్ని మరింత అందంగా.. ఆధునీకరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మీరాలం బ్రిడ్జిని ఒక ముఖ్యమైన చిహ్నంగా మార్చాలని సీఎం అన్నారు. ఈ బ్రిడ్జి ద్వారా ట్రాఫిక్ సమస్యలు తగ్గడమే కాకుండా.. నగర అందానికి కూడా మరింత ఊతం లభిస్తుందని భావిస్తున్నారు. అంతేకాకుండా.. ఇది పర్యాటక ఆకర్షణగా కూడా మారేలా పథకాలు రూపొందించాలని అధికారులకు సూచించారు.మరోవైపు.. హైదరాబాద్‌లో రహదారుల విస్తరణపై కూడా సీఎం పలు కీలక సూచనలు చేశారు. మెట్రో ప్రాజెక్టులు, రింగ్ రోడ్లు, ఫ్లైఓవర్ల నిర్మాణంపై సమగ్ర ప్రణాళిక అవసరమని.. ప్రజలకు మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ముఖ్యంగా సముద్ర మట్టానికి ఎత్తైన ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ నగర అభివృద్ధి పై సీఎం రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు, నగరవాసులకు మెరుగైన భవిష్యత్తును అందించేందుకు సహాయపడతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.



# ఢిల్లీలో విజయంతో సీఎం అభ్యర్థిపై చర్చ

## తెరపైకి పలువురు కీలక నేత పేర్లు
## ముందంజలో పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ


న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(సాక్ష్యం): ఢిల్లీ రాష్ట్రం బీజేపీ వశం అయ్యింది. 27 ఏళ్ల




తర్వాత ఢిల్లీ అసెంబ్లీని భారతీయ జనతా పార్టీ దక్కించుకున్నది. ఈ గెలుపుతో బీజేపీలో కొత్త ఉత్సాహం వచ్చింది. ఢిల్లీలో 70 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. మ్యాజిక్ ఫిగర్ 36 స్థానాలకు మంచి బీజేపీ స్పష్టమైన ఆధిక్యంలో దూసుకెళ్లింది. ఈ క్రమంలోనే ఢిల్లీలో బీజేపీ సీఎం అభ్యర్థి ఎవరు.. రేసులో ఎవరు ఉన్నారు అనేది చర్చగా మారింది. పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ. బీజేపీ కీలక నేత. ఆప్ అగ్రనేత కేజీవ్రాల్‌ను గట్టిగా ఢీకొట్టిన లీడర్ గా పేరుంది. న్యూ ఢిల్లీ స్థానం నుంచి అరవింద్ కేజీవ్రాల్ పై బీజేపీ అభ్యర్థిగా రంగంలోకి దిగారు. కేజీవ్రాల్ ను ఓడించారు. 3 వేల 182 ఓట్లతో కేజీవ్రాల్ పై గెలిచారు. ఇతను ఢిల్లీ మాజీ సీఎం సాహిబ్ సింగ్ వర్మ కుమారుడే ఇతను. సీఎం రేసులో ఉన్న మొదటి వ్యక్తి ఇతనే. ఆప్ పార్టీని ఛాలెంజ్ చేసి.. కేజీవ్రాల్ పై పోటీ చేసి మరీ గెలిచి.. ఢిల్లీ సీఎం రేసులో మొదటి స్థానంలో ఉన్నారు పర్వేష్ సాహెబ్ సింగ్ వర్మ. మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీనే రమేష్ బిదూరి. ఇతను కరుడుగట్టిన ఆర్ఎస్ఎస్ వాది. మొదటి నుంచి బీజేపీ పార్టీలోనే ఉన్నారు. సంఘ్ పరివార్ తో గట్టి అనుబంధం ఉంది. ఢిల్లీ సీఎం ఆతిశీపై పోటీ చేశారు. చివరి వరకు గట్టి పోటీ ఇచ్చారు. కేవలం వెయ్యి ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఢిల్లీలోనే పుట్టి పెరిగిన రమేష్ బిదూరి.. వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ తరచూ వార్తల హెడ్ లైన్స్ లో ఉంటుంటారు. ప్రియాంక గాంధీ, ఆతిశీలపై ఈ ఎన్నికల ప్రచారంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసి హైలెట్ అయ్యారు. ఢిల్లీ సీఎం రేసులో గట్టిగా వినిపిస్తున్న పేర్లలో రమేశ్ బిదూరి ఒకరు. కాకపోతే ఓడిపోవటం అనేది ఆయన కొద్దిగా మైనస్. అయినా సంఘ్ పరివార్ నుంచి గట్టి మద్దతు అతని ప్లస్ కాబోతున్నది. ఢిల్లీ మాజీ సీఎం సుష్మా స్వరాజ్ కుమార్తెనే బన్సూరి స్వరాజ్. న్యూ ఢిల్లీ లోక్ సభ స్థానం నుంచి బీజేపీ ఎంపీగా ఉన్నారు. లాయర్ కూడానూ. అధిష్ఠానం దగ్గర మంచి పరిచయాలు ఉన్నాయి. మోదీ, అమిత్ షాతో ఉన్న పరిచయాలు కలిసి వచ్చే అంశం. ఢిల్లీ సీఎంగా మహిళను చేయాలి అనుకుంటే మాత్రం పరిశీలించే పేర్లలో బన్సూరి స్వరాజ్ ఒకరు. మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ పేరు కూడా ఢిల్లీ సీఎం రేసులో వినిపిస్తున్న పేర్లలో ఒకరు. మాజీ ఎంపీ. రాహుల్ గాంధీని 2019 ఎన్నికల్లో ఓడించారు. 2024 ఎన్నికల్లో రాహుల్ గాంధీపై ఓడిపోయారు. ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో బాగా పని చేశారనే పేరు ఉంది. మీడియాలో కాకుండా గ్రౌండ్ వర్క్ చేశారని నేతలు చెబుతున్నారు. మోదీకి దగ్గర వ్యక్తి. హైకమాండ్ తో మంచి సంబంధాలు ఉన్నాయి. ఢిల్లీ సీఎం రేసులో వినిపిస్తున్న పేర్లలో స్మృతి ఇరానీ ఒకరు. దుష్యంత్ గౌతమ్ బీజేపీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. దళిత నాయకుడిగా పేరుంది. ఈ ఎన్నికల్లో కరోల్ బాగ్ అసెంబ్లీ సీటు నుంచి పోటీ చేసిన దుష్యంత్ కుమార్ గౌతమ్.. ఆప్ అభ్యర్థి విశేష్ రవి చేతిలో ఓడిపోయారు. ఇది ఆయన మైనస్ పాయింట్. ఇదే సమయంలో దళిత నాయకుడిగా.. బీజేపీ పొలిట్ బ్యూరోలో మంచి పట్టున్న నేత. ఇది ప్లస్ అయినా.. ఓడిపోవటం అనేది మైనస్. దళిత లీడర్ నుంచి చూస్తే అతనికే ప్రయార్టీ ఉంటుంది అంటున్నారు.

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి అల్వాల్ పోలీసులు నోటీసులు

హైదరాబాద్,ఫిబ్రవరి8(సాక్ష్యం): మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి అల్వాల్ పోలీసులు ఇండియన్ కోడ్ సెక్షన్ 35(3) ప్రకారం శుక్రవారం నోటీసులు జారీ చేశారు. గతేడాది మార్చిలో జీహెచ్ఎంసీ అల్వాల్ సర్కిల్ కార్యాలయంలోకి విధుల నిర్వహణకు డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరెడ్డి వెళుతుండగా ఎమ్మెల్యే, ఆయన అనుచరులు అడ్డుకుని విధులకు ఆటంకం కలిగించారని డీసీ అల్వాల్ పోలీసులకు 6 మార్చి, 2024లో ఫిర్యాదు చేశారు. డిప్యూటీ కమిషనర్‌పై ఎమ్మెల్యే ఆయన అనుచరులు భౌతికదాడికి ప్రయత్నించడంతో పాటు అసభ్యంగా మాట్లాడారని, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆయన అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీసీ లిఖిత పూర్వకంగా పోలీసులను కోరారు. దీంతో దర్యాప్తు చేపట్టిన అల్వాల్ పోలీసులు ఎమ్మెల్యేతో పాటు మరో ఇద్దరికి నోటీసులను పంపారు.



## స్థానిక ఎన్నికలకు స్పీడ్ పెంచిన ఎన్నికల సంఘం

### జిల్లాకు పది మంది చొప్పున మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌ల ఎంపిక

హైదరాబాద్,ఫిబ్రవరి8(సాక్ష్యం): స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే క్రమంలో ఎన్నికల సంఘం స్పీడ్‌ను పెంచింది. ఎన్నికల నిర్వహణ కోసం జిల్లాకు పది మంది చొప్పున మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లను ఎంపిక చేసింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ పంచాయతీ ఎన్నికల్లో పాల్గొనే అధికారులకు రాష్ట్ర ఎన్నికల సంఘం శిక్షణ ఇవ్వనుంది. ఇప్పటికే మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లకు ఎంసీహెచ్‌ఆర్డీలో ఎన్నికల సంఘం ట్రైనింగ్ ఇచ్చింది. జిల్లా కలెక్టర్లకు తెలంగాణ ఎలక్షన్ కమిషన్, కీలక ఆదేశాలు జారీ చేసింది. మండల, జిల్లా పరిషత్, పంచాయతీ రిటర్నింగ్ అధికారులను ఫిబ్రవరి 10వ తేదీ లోపు ఎంపిక పూర్తి చేయాలని ఆదేశించింది. పంచాయితీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల కోసం ఎంపిక చేసిన రిటర్నింగ్ అధికారులకు ఫిబ్రవరి 12లోపు శిక్షణ పూర్తి కావాలని తెలిపింది. పోలింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లకు ఈ నెల 15లోపు శిక్షణ పూర్తి చేయాలని సూచించింది. పోలింగ్ సిబ్బందికి మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్‌తో శిక్షణ పూర్తి చేయాలని తెలంగాణ ఎలక్షన్ కమిషన్ ఆదేశించింది.

## ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు చావుదెబ్బ : హరీశ్‌రావు

హైదరాబాద్,ఫిబ్రవరి8(సాక్ష్యం): ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు కొట్టారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గాడిద గుడ్డు మిగిలిందని విమర్శించారు. మొన్న హర్యానా, నిన్న మహారాష్ట్ర, నేడు ఢిల్లీ ఘోర పరాజయంలో రాహుల్, రేవంత్ రెడ్డి పాత్ర అమోఘమని సెటైర్లు గుప్పించారు. ఇక్కడ హామీలు అమలు చేయకుండా, ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేసుకున్నంత మాత్రాన కాంగ్రెస్‌కు ఓట్లు పడతాయా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ గ్యారెంటీల నిజస్వరూపం దేశవ్యాప్తంగా బట్టబయలైందని ఆక్షేపించారు. ఢిల్లీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఆగమాగం చేసిన కులగణన ఆ పార్టీకి బెడిసికొట్టిందని విమర్శించారు. ఇప్పటికైనా తప్పులు ఒప్పుకొని, ప్రజలకు క్షమాపణ చెప్పి కులగణను మళ్లీ నిర్వహించాలని సూచించారు. అన్ని కులాలకు సమన్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేసిన తర్వాత అప్పుడు ఇతర రాష్ట్రాల్లో రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేసుకోవాలని హితవు పలికారు. లేదంటే రేవంత్ ఎక్కడ అడుగుపెట్టినా ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల్లోనూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హరీష్‌రావు హెచ్చరించారు.

## అదనపు కట్నంకోసం వేధింపులు

### మరో పెళ్లి చేసుకున్న సిఐపై భార్య ఫిర్యాదు

హైదరాబాద్,ఫిబ్రవరి8(సాక్ష్యం): అదనపు కట్నం కోసం వేధింపులకు గురిచేయడంతోపాటూ మరో మహిళను రెండో వివాహం చేసుకుని తనను వేధిస్తున్నాడని ఓ మహిళ ఆబిడ్స్ సీఐ నర్సింహాపై ఫిర్యాదు చేసింది. బాధిత మహిళ తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం బండమీదిగూడెంకు చెందిన కప్పల సోమలింగయ్య,అంజమ్మ కుమార్తె సంధ్యకు యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం వెల్దేవి గ్రామానికి చెందిన కుంభం నర్సింహకు 2012 లో వివాహం జరిగింది. నర్సింహా ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఆబిడ్స్ సీఐగా విధులు నిర్వర్తిస్తున్నాడు. వివాహ సమయంలో కట్నకానుకలు మొత్తం అప్పజెప్పారు. పెళ్లయిన కొద్ది రోజులకే అదనపు కట్నం కోసం వేధింపులకు గురిచేయడం మొదలు పెట్టాడని సంధ్య ఆవేదన వ్యక్తం చేసింది. తట్టుకోలేక 2024 జూన్‌లో తల్లిగారింటికి వచ్చి తన భర్తపై 2024 డిసెంబర్18న నల్లగొండ మహిళా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశానంది. అక్కడ చర్యలు తీసుకోకపోవడంతో 2024 డిసెంబర్ 24న శాలిగౌరారంలో ఫిర్యాదు చేశానంది. ఇదిలా ఉండగా హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో గల తన కుమార్తెను చూసేందుకని ఈ నెల 4న పాఠశాలకు వెళ్లి తన కూతురిని తల్లిగారింటికి తీసుకుని వచ్చానని తెలిపింది. దీంతో తన కుమార్తె కిడ్నాప్‌నకు గురైందని నర్సింహా సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సరూర్‌నగర్ ఎస్‌ఐ మారయ్య, ఏఎస్‌ఐ శ్రీనివాసరెడ్డి, మహిళా హెడ్‌కానిస్టేబుళ్లు శుక్రవారం బండమీదిగూడెం వచ్చి తనను విచారించి వివరాలు నమోదు చేసుకుని వెళ్లారని సంధ్య తెలిపింది. ఈ విషయమై ఆబిడ్స్ సీఐ నర్సింహా వివరణ కోరగా, తన భార్యతో గొడవలు జరుగుతున్నాయిని దీంతో విడాకుల కోసం కోర్టును ఆశ్రయించానని తెలిపారు. ప్రస్తుతం తమ కేసు కోర్టులో ఉందన్నారు.

## ఢిల్లీలో మార్పు కోరుతూ ప్రజల తీర్పు

### మీడియా సమావేశంలో ఎంపి ఈటెల రాజేందర్

హైదరాబాద్,ఫిబ్రవరి8(సాక్ష్యం) : ఢిల్లీ ప్రజల బతుకులు మారాలంటే బీజేపీ అధికారంలోకి రావాలని అక్కడ ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారని ఎంపీ ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. ఢిల్లీని తాగుబోతుల అడ్డాగా మార్చిన ఘనత కేజ్రీవాల్‌దని అన్నారు. శనివారం ఈటెల రాజేందర్ బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి మాట్లాడుతూ.. ఇది ఢిల్లీ ప్రజల స్పష్టమైన తీర్పు అని తేల్చిచెప్పారు. ఢిల్లీ గల్లీలో దుర్గంధం చూస్తే అన్నం కూడా తినలేం. ఢిల్లీ ప్రజల బతుకులు మారాలంటే బీజేపీ అధికారంలోకి రావాలని ఈ తీర్పునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో మోదీకి 400 సీట్లు ఇవ్వనందుకు ప్రజలు బాధపడుతున్నారు. అందుకే ఆ తర్వాత జరిగిన అన్ని రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం అందిస్తున్నారు ప్రజలు. ఢిల్లీలో కేజ్రీవాల్ బాగుపడ్డాడు తప్ప.. పేద ప్రజల బతుకులు మారలేదు. గల్లీ గల్లీలో లిక్కర్ షాపులు ఏర్పాటు చేశారు. ఢిల్లీని తాగుబోతు రాష్ట్రంగా మార్చిన ఘనత కేజ్రీవాల్‌ది. లిక్కర్ స్కాం తో ఢిల్లీ ప్రజలు తలదించుకున్నారు. ఢిల్లీ ప్రజల చేతిలో కేజ్రీవాల్, ?సిసోడియాలు చావుదెబ్బ తిన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్ లేదు.అన్ని ప్రాంతాల ప్రజలకు న్యాయం చేసే సత్తా మోదీకే ఉందని ప్రజలు నమ్ముతున్నారు. తెలంగాణలో పదేళ్ల బీఆర్ఎస్ పాలన చూశాక వారికి పొరపాటున కూడా ఓటేయొద్దని తెలంగాణ ప్రజలు అనుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అతి తక్కువ కాలంలో వ్యతిరేకత మూటగట్టుకుంది. తొందర్లోనే ఢిల్లీ తీర్పు తెలంగాణలో రాబోతుంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ దుర్మార్గాలపై బీజేపీ మాత్రమే కొట్లాడుతుందని ప్రజలు నమ్ముతున్నారని ఈటెల పేర్కొన్నారు.

## శంషాబాద్‌లో నాలుగు విమానాల అత్యవసర ల్యాండింగ్

హైదరాబాద్,ఫిబ్రవరి8(సాక్ష్యం): శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌లో నాలుగు అంతర్జాతీయ విమానాలు ల్యాండింగ్ అయ్యాయి. వాతావరణం అనుకూలించకపోవడంతో వాటిని ఇక్కడే ల్యాండ్ చేశారు. చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో వాతావరణం అనుకూలించకపోవడం కారణంగా అక్కడికి వెళ్లే విమానాలను శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు దారి మళ్లించారు. ఈ క్రమంలో.. సింగపూర్- చెన్నై, చెన్నై-సింగపూర్, లండన్- చెన్నై, ముంబయి-చెన్నై విమానాలను శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో ల్యాండింగ్ చేశారు. ఉదయం 7 గంటల నుండి చెన్నైలో దట్టమైన పొగమంచు కురుస్తోంది. ఈ క్రమంలో చాలా విమానాలను ఇతర ఎయిర్ పోర్టుకు దారి మళ్లించారు అధికారులు. ఈ క్రమంలో వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం చెన్నై విమానాశ్రయంలో ఖతార్ ఎయిర్‌వేస్ కార్గో విమానం ల్యాండింగ్ ప్రయత్నం విఫలం కావడంతో బెంగళూరు ఎయిర్ పోర్టుకు మళ్లించారు. మరోవైపు.. పొగమంచు కారణంగా దృశ్యమానత తక్కువగా ఉందని, రన్‌వేను చూడటం కష్టమవుతుందని చెన్నై విమానాశ్రయ అధికారులు తెలిపారు. భద్రతా కారణాల దృష్ట్యా విమానాలను దారి మళ్లించామని చెబుతున్నారు. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి అధికారులు విచారం వ్యక్తం చేశారు.

# మా రాష్ట్ర నిధులను విడుదల చేయండి



మొదటిపేజీ తరువాయి..

సైతం నిర్మలా సీతారామన్‌కు అందజేశారు.అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని పలు అంశాలపైనా చర్చ జరిగింది.
వివిధ కార్పొరేషన్లు ఋణ పునర్వ్యవస్థీకరణపై ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా కేంద్ర మంత్రి నిర్మలా ఎని భట్టి కోరారు. తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.408.40 కోట్లు తిరిగి చెల్లించేలా పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 విభాగం 94(2) ప్రకారం, వెనకబాటు జిల్లాల కోసం తెలంగాణకు ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని భట్టి కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని విభాగం 56(2) ప్రకారం, రూ.208.24 కోట్లు తెలంగాణకు తిరిగి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పవర్ ÷నాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ÷నాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించిన అదనపు బాధ్యత మేరకు రావాల్సిన మొత్తానికి సంబంధించిన అంశంపైనా చర్చ సాగింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 కింద నిధుల బదిలీ కోరుతూ కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పవర్ యుటిలిటీల మధ్య పెండింగ్‌లో ఉన్న బకాయిల పరిష్కారం చేయాలని కోరారు. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం నుంచి ప్రాయోజిత పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటును సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంట స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్ తదితరులు ఉన్నారు.

# కాగజ్‌నగర్‌ను మహారాష్ట్రలో కలపాలా?



మొదటిపేజీ తరువాయి..

భవిష్యత్తు తెలంగాణ గురించి ప్రవీణ్ కుమార్ ఆలోచనలు నా ఆలోచనలు దాదాపు ఒకే రకంగా ఉన్నాయని తెలిపారు. సిర్పూర్ కాగజ్ నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉన్నదని కేటీఆర్ తెలిపారు. 2006 నుంచి 2009 వరకు అక్కడ పార్టీ బలోపేతం కోసం పని చేశానని గుర్తుచేశారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో శనివారం జరిగిన సిర్పూర్ కాగజ్‌నగర్ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం కోసం 400 కిలోమీటర్లు ప్రయాణం చేసి వచ్చిన పార్టీ కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. అధికారం లేకున్నా.. అర్ధ రూపాయి డబ్బులు ఇవ్వకున్నా.. కేసీఆర్ మీద ప్రేమతో 400 కిలోమీటర్లు ప్రయాణించి హైదరాబాద్ వచ్చిన ప్రతి ఒక్క సోదర సోదరీమణునికి ఏమిచ్చి రుణం తీర్చుకోగలుగుతామని అన్నారు. అందరికీ వెలుగునిచ్చే సూర్యుడు కూడా అప్పుడప్పుడు మబ్బుల చాటుకు వెళ్లొస్తాడని.. అలాగే కేసీఆర్ కూడా ప్రజల ఆశీర్వాదంతో తిరిగి అధికారంలోకి వస్తారని ధీమా వ్యక్తం చేశారు. సిర్పూర్ కాగజ్ నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉన్నదని కేటీఆర్ తెలిపారు. 2006 నుంచి 2009 వరకు అక్కడ పార్టీ బలోపేతం కోసం పని చేశానని గుర్తుచేశారు. 2009లో శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా పది సీట్లు మాత్రమే గెలిచినా సిర్పూర్ కాగజ్ నగర్ లో కూడా గులాబీ జెండా ఎగిరిందని అన్నారు. కాగజ్ నగర్ లో ఉన్న ప్రత్యేకమైన ప్రేమతో అక్కడ ఉన్న ఏకైక పరిశ్రమ కాగజ్‌నగర్ పేపర్ మిల్లును తెరిపించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నం చేశానని చెప్పారు. పేపర్ మిల్లును ఓపెన్ చేసేందుకు ముంబై, కలకత్తా వంటి అనేక ప్రాంతాల్లో పర్యటించి అనేక కంపెనీలను కలిసి జేకేతో మాట్లాడి పేపర్ మిల్లును తిరిగి ఓపెన్ చేయించానని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్న మన పార్టీతో కలిసి నడిచేందుకు ముందుకు వచ్చిన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని కేటీఆర్ అన్నారు. తెలంగాణ సమాజం గురించి.. తెలంగాణ అభివృద్ధి గురించి భవిష్యత్తు తెలంగాణ గురించి ప్రవీణ్ కుమార్ గారి ఆలోచనలు నా ఆలోచనలు దాదాపు ఒకే రకంగా ఉన్నాయని తెలిపారు. అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ఇచ్చిన అనేక అవకాశాలను, పదవులను వదులుకొని బహుజన అభివృద్ధి కోసం మన పార్టీలో ఆయన చేరారని పేర్కొన్నారు. కేసీఆర్‌తోనే బహుజనుల అభివృద్ధి జరుగుతుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నమ్మారని అన్నారు.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సిర్పూర్ కాగజ్ నగర్ కార్యకర్తలు పనిచేసి అద్భుతమైన ఫలితాలను సాధించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాగజ్ నగర్ లో కమిట్మెంట్ ఉన్న నాయకులు చాలామంది ఉన్నారని తెలిపారు. కాగజ్ నగర్ నియోజకవర్గంలో ఉన్న ఏడు మండలాల్లో గులాబీ జెండా ఎగరాలని ధీమా వ్యక్తం చేశారు.

## కొత్త రేషన్‌కార్డు దరఖాస్తులకు బ్రేక్ అంటూ ప్రచారం..

మొదటిపేజీ తరువాయి..

చేసుకోవాలని శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా ఇసి బ్రేక్ వేసిందని వార్తలు ప్రచారం జరిగాయి. గతంలో ప్రజాపాలన సదస్సులు ఇటీవల జరిగిన గ్రామ, వార్డు సభల్లో భారీగా దరఖాస్తులు అందాయి. హైదరాబాద్ ప్రజాభవన్‌తో పాటు జిల్లాల్లో ప్రజావాణి కార్యక్రమం లోనూ దరఖాస్తులు వస్తున్నాయి. మీసేవ కేంద్రాల్లో దరఖాస్తులు స్వీకరించాలని డుప్లికేట్ లేకుండా అర్హులకు అందేందుకు వీలుంటుందని పౌరసరఫరాల శాఖ పేర్కొంది. అయితే



తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీకి బ్రేక్ వేసినట్లు వస్తున్న వార్తలు, సోషల్ మీడియాలో ప్రచారంపై ఎన్నికల సంఘం వివరణ ఇచ్చింది. అలాంటిది ఏమీ లేదని.. కొత్త రేషన్ కార్డుల జారీపై ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని స్పష్టం చేసింది. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలపై ఎలాంటి ఆంక్షలు విధించలేదని.. మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదని వివరణ ఇచ్చింది. మీ సేవ ద్వారానే రేషన్ కార్డుల్లో పేర్ల చేర్పులు, మార్పులు చేసుకోవచ్చని ప్రభుత్వం తెలిపింది. కానీ అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లను మాత్రం చేయలేదు. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు కోసం ప్రజలు మీ సేవ సెంటర్‌కు వెళ్తే ఆ సర్వీసు అందుబాటులో లేదని చూపిస్తున్నది.

## సరిహద్దులను నిర్ణయించే అధికారం సర్వేశాఖకు ఉంది

మొదటిపేజీ తరువాయి..

తెలిపింది. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో రెండు వేర్వేరు సర్వే నెంబర్లలోని 2.16 ఎకరాల భూమి, 1.24 సర్వే నిమిత్తం దరఖాస్తు చేసినా సర్వే నిర్వహించకపోవడంతో రమేశ్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ సి.వి.భాస్కర్ రెడ్డి విచారణ చేపట్టారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ పొరుగున ఉన్న వ్యక్తితో తరచూ సరిహద్దు వివాదాలు తలెత్తుతున్నందున సర్వే నిమిత్తం దరఖాస్తు చేసినట్లు చెప్పారు. దరఖాస్తు చేసిన 45 రోజుల్లోపు సర్వే నిర్వహించాల్సి ఉందన్నారు. ప్రభుత్వ సహాయ న్యాయవాది ఎల్.రవిచందర్ వాదనలు వినిపిస్తూ పిటిషనర్ దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. వాదనలను విన్న న్యాయమూర్తి ప్రైవేటు భూములకు సంబంధించి సర్వే అండ్ సెటిల్మెంట్ కమిషనర్ పలు సందర్భాల్లో సర్క్యులర్లు జారీ చేశారన్నారు. ఈ సర్క్యులర్ల ప్రకారం పిటిషనర్ అన్ని పత్రాలను సమర్పించినట్లయితే నిర్దిష్ట గడువులోగా సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశిస్తూ విచారణను మూసివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి పంచాయతీలో ప్రభుత్వ భూమి రక్షణకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. మండల పంచాయతీ అధికారి, కార్యదర్శుల అక్రమాలపై విచారణ జరిపి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించింది. రుద్రంగి పంచాయతీలో ప్రభుత్వ భూమిలో ఇంటి నిర్మాణాలకు అనుమతిస్తున్నారని, అక్రమాలపై గత ఏడాది డిసెంబరు 9న వినతి పత్రం సమర్పించినా చర్యలు తీసుకోకపోవడాన్ని సవాలు చేస్తూ రుద్రంగికి చెందిన నరేశ్ అనే వ్యక్తి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. పంచాయతీ కార్యాలయంలో మండల పంచాయతీ అధికారి పి.సుధాకర్, పంచాయతీ కార్యదర్శి రాందాస్ చౌహాన్ లు అక్రమాలకు పాల్పడుతున్నారన్నారని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు.ప్రభుత్వానికి చెందిన భూమిలో ఇంటి నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేస్తున్నారన్నారు. ఆర్థిక ప్రయోజనాలు పొందుతూ ఎలాంటి సర్వే నెంబరు పేర్కొనకుండా ఇంటి నెంబరు కేటాయిస్తున్నారన్నారు. ప్రభుత్వ భూముల్లో షెడ్ల నిర్మాణం జరిగిందని, వాటిని తొలగించి రక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపిస్తూ డివిజనల్ పంచాయతీ అధికారి దీనిపై విచారణ జరిపించి ఈ నివేదిక ఆధారంగా పిటిషనర్ సమక్షంలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. ఇరుపక్షాల వాదనలను విన్న ధర్మాసనం కోర్టుకు ఇచ్చిన హామీ ప్రకారం పంచాయతీలో అక్రమాలపై విచారణ జరిపి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ విచారణను మూసివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## రవాణాశాఖ కార్యాలయ ప్రక్షాళనపై ప్రభుత్వం దృష్టి

### వరంగల్ డీటీఓ లక్ష్మిపై బదిలీ వేటు

హైదరాబాద్,ఫిబ్రవరి8(సాక్ష్యం): వరంగల్ రవాణా శాఖ కార్యాలయ ప్రక్షాళనపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. డీటీసీ శ్రీనివాస్ ఇళ్లల్లో ఏసీబీ దాడులు, అరెస్టు తర్వాత మరో అధికారిపై చర్యలు తీసుకుంది. తాజాగా వరంగల్ డీటీఓ లక్ష్మిపై బదిలీ వేటు వేసింది. హైదరాబాద్‌లోని కమిషనర్ కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశించింది. ఎంవీఐ శోభన్ బాబును వరంగల్ ఇంఛార్జ్ డీటీఓగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి వరంగల్ జిల్లా రవాణా శాఖ ఉప కమిషనర్ (డీటీసీ) పుప్పాల శ్రీనివాస్ ఇళ్లల్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు శుక్రవారం సోదాలు నిర్వహించి ఆదాయానికి మించి ఆస్తులున్నాయని గుర్తించి అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

## తెలంగాణ లా సెట్, పీజీఎల్‌సెట్ షెడ్యుల్ విడుదల

మొదటిపేజీ తరువాయి..

విడుదలకానున్నాయి. గత ఏడాది తెలంగాణ లా సెట్, పీజీఎల్‌సెట్ నోటిఫికేషన్‌లు ఫిబ్రవరి 28, 2024న విడుదలైన సంగతి తెలిసిందే. ఇక ఈ ఏడాదికి లాసెట్, పీజీలాసెట్‌లకు ఆన్‌లైన్ దరఖాస్తులు మార్చి 1, 2025 నుంచి ప్రారంభమవుతాయి. ఏప్రిల్ 15వ తేదీ వరకు ఎలాంటి ఆలస్య రుసుము చెల్లించకుండా దరఖాస్తుల స్వీకరణ చేపట్టనున్నట్లు ఉన్నత విద్యామండలి పేర్కొంది. ఆలస్య రుసుముతో మే 25, 2025వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. ఇక లాసెట్, పీజీఎల్‌సెట్ పరీక్షలు జూన్ 6, 2025వ తేదీన మొత్తం 3 షిఫ్టుల్లో ఒకటే రోజున ఆన్‌లైన్ విధానంలో ఈ పరీక్షలు జరగనున్నాయి.

## అసెంబ్లీ సాక్షిగా మాదిగలను అవమానించారు

మొదటిపేజీ తరువాయి..

ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ 2025 డైరీ, క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ తన 30 ఏళ్ల పోరాటంలో ప్రతి చోటా తనతో పాటే



నడిచిందన్నారు. తన 30 ఏళ్ల పోరాటంలో జాతి కోసం కొన్ని రోజులు కష్టపడితే సమాజంలో జరిగే అనేక కష్టనష్టాలపై పోరాటం చేసిన చరిత్ర ఎమ్మార్పీఎస్‌కు ఉందని మందకృష్ణ మాదిగ అన్నారు. సమాజంలో అట్టడుగు వర్గం నుంచి వచ్చిన తమ ఉద్యమాన్ని గుర్తించి గుండెలకు హత్తుకున్న నరేంద్ర మోదీని, ఉద్యమానికి అడుగడుగున బాసటగా నిలిచిన సమాజానికి తాను రుణపడి ఉంటానని అన్నారు. సమావేశంలో మాజీ ఎంపీ బి.వెంకటేష్ నేత, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాదరావు, బీజేపీ దళిత మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, వివిధ సంఘాల నాయకులు సాయి కృష్ణ, సుధాకర్ గండే, పిట్ట శ్రీనివాస్ రెడ్డి,పెద్దాపురం నరసింహ, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, దాసన్న తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ ప్రజల తీర్పును గౌరవిస్తున్నాం

మొదటిపేజీ తరువాయి..

ఢిల్లీ ప్రజల హక్కులు,అభివృద్ధి కోసం కాంగ్రెస్ పోరాడుతుందన్నారు. ఢిల్లీ కాలుష్యం,ధరల పెరుగుదల, అవినీతిపై తమ పోరాటం



కొనసాగుందని ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, మద్దతుగా నిలిచిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. 70 అసెంబ్లీ సీట్లున్న ఢిల్లీలో బీజేపీ 48 సీట్లు గెలుచుకోగా.. ఆప్ 22 స్థానాలతో సరిపెట్టుకుంది. కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలవలేదు. కాంగ్రెస్ వరుసగా 2015, 2020 , 2025లో జరిగిన మూడు ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవలేదు. ఢిల్లీలో ఆప్,కాంగ్రెస్ విడిగా పోటీచేయడం వల్లే ప్రతిపక్షాల ఓట్లు చీలి బీజేపీ గెలిచిందనే చర్చ కూడా జరుగుతోంది. 11 స్థానాల్లో బీజేపీ అభ్యర్థుల ఆధిక్యం కంటే కాంగ్రెస్ అభ్యర్థులకు ఎక్కువ ఓట్లు వచ్చాయి. దీన్ని బట్టి రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తే ఫలితం బీజేపీకి వ్యతిరేకంగా ఉండేదనే వాదన వినిపిస్తోంది.


ON LINE AUCTION
Shankar Ramchandra
AUCTIONEERS (GOVERNMENT AUCTIONERS)
128, M.G. Road, Camp, Pune-1. PH.: 26340418

PUNE MAHANAGAR PARIVAHAN MAHAMANDAL, PUNE

On 18/02/2025 from 11:00 AM onwards on our website www.srauctioneers.co.in The following Scrap material will be sold. Scrap Buses-34 Nos./MS heavy & Light /Gear Parts/Spring Leaves/Main Shaft / Wheel disc/Alu. Copper radiator/ Water Pump/Back Plate/Cylinder head block/Hub/Clutch plate/Diesel tank/Bell housing/MS Casting/Fly- Crown wheel/Pressure plate/Radii/Tubes/Flaps/Rubber/Seats/Battery-800Nos./6 month arising basis-Empty Barrel-2000Nos./Burntoil-300barrel./Tyre-6000Nos.etc.Inspection@1]Swargate Central/Shindewadi/Nigadi/Katraj/ Hadapsar/ Sutarwadi /Balewadi/ Shewalwadi/Market yard Depot From 10th To 17th Feb From 10 Am To 4 Pm. 2] Participation fee & document to be deposited by 18th Feb 2025 Till 09.00 Am. 3] Cash will not be accepted participation fee have to be deposited in the form of RTGS/NEFT or DD in favor of Shankar Ramchandra Auctioneers payable at Pune. 4] Battery & Oil will be sold only to MPCB/CPCB license holder.

# సాక్ష్యం

హైదరాబాద్
ఆదివారం,9-ఫిబ్రవరి-2025



## పర్యాటకుల కోసం నిర్మించే కాటేజీల పనులు వేగవంతం చేయాలి



**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

సాక్ష్యం (మెదక్ జిల్లా ప్రతి నిధి) నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్క్ సమీపంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యాటకుల కోసం నిర్మిస్తున్న కాటేజీ నిర్మాణ పనులను సంబంధిత ఆర్డీఓ మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్, లతో కలిసి శనివారం ఉదయం కలెక్టర్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లాలో పర్యాటక ప్రాంతంగా విరాజిల్లుతూ ప్రకృతి రమ ణీయతను ఆకలింపు చేసుకుని పర్యాటకుల మదిని ఆకర్షించే చూడ చక్కని ప్రదేశాలు కలవని ఇందులో అర్బన్ ఫారెస్ట్ పార్క్ చూడ చక్కని ప్రదేశమన్నారు.పర్యాటకుల తాకిడిని దృష్టిలో పెట్టుకొని కాటేజీలు నిర్మాణం చేపట్టి ఉపయోగంలోకి తీసుకువచ్చినట్లయితే ఆదాయ మార్గాలు మెండుగా ఉంటాయని తెలిపారు. మొత్తం 32 కాటేజీలు నిర్మాణం చేపట్టగా ప్రస్తుతం పది కాటేజీలు నిర్మాణం పూర్తి చేసుకుని సిద్ధంగా ఉన్నాయని 22 నూతనంగా వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నాయన్నారు. నిర్దేశిత గడువు తేదీలోగా పూర్తిచేసి ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాధవి లత, సంబంధిత అటవీ అధికారులు తదితరు లు పాల్గొన్నారు.

## ఢిల్లీలో బిజెపి ఘన విజయం



* ఓబీసీ మోర్చా డోర్నకల్ నియోజకవర్గ కన్వీనర్ ఆకుల హరికృష్ణ

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 8 సాక్ష్యం న్యూస్:** ఢిల్లీ పీఠాన్ని బిజెపి కైవసం చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని ఓబీసీ మోర్చా డోర్నకల్ నియోజకవర్గ కన్వీనర్ ఆకుల హరికృష్ణ అన్నారు.దేశంలో మోడీ హవ నడుస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీకి ప్రజలలో రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి జెండా ఎగురుతుందన్నారు.. అభివృద్ధి, సుపరిపాలన ప్రజలకు అందించే దిశగా నడుస్తుంది కావున మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోడీ గెలిచారన్నారు.

## జి. పుల్లారెడ్డి డిగ్రీ కళాశాలలో సివిల్స్ ఆస్పిరెంట్స్ క్లబ్ ప్రారంభోత్సవం



హైదరాబాద్‌లోని మెహిదీపట్నం సివిల్ సర్వీసెస్ ఆస్పిరెంట్స్ కొరకు హైదరాబాద్ లోని 21సెంచరీ ఐఏఎస్ అకాడమీ వారు వింగ్స్ మీడియా మరియు జీ5 మీడియా వారి సహకారంతో, మెహదీపట్నంలోని జీ. పుల్లా రెడ్డి డిగ్రీ కళాశాలలో సివిల్స్ ఆస్పిరెంట్స్ క్లబ్‌ను శనివారం ప్రారంభించారు.సివిల్స్ ఆస్పిరంట్స్ క్లబ్‌ను జి పుల్లారెడ్డి డిగ్రీ మరియు పిజి కళాశాల కార్యదర్శి పి.సుబ్బారెడ్డి అధికారికంగా ప్రారంభించి, 21 సెంచరీ ఐఏఎస్ అకాడమీ అందించిన అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.21st సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ శ్రీ పి. కృష్ణ ప్రదీప్ మాట్లాడుతూ సమాజానికి సేవ చేయాలనే దృఢమైన కోరిక విద్యార్థులకు కలిగి ఉంటే సివిల్స్‌లో విజయం సాధించడం కష్టం ఏమీ కాదని అన్నారు.21 సెంచరీ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్,చీఫ్ మెంటర్ డాక్టర్. భవానీ శంకర్ మాట్లాడుతూ, క్లబ్ భాగంగా, 21సెంచరీ ఐఏఎస్ అకాడమీ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద ఉచిత మాస్టర్ తరగతులను అందజేస్తుందని తెలిపారు. వీటిలో 24-గంటల ఇంటెన్సివ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లు,యుపిఎస్సీ ప్రిపరేషన్ కోసం కీలకమైన సబ్జెక్టులను నిపుణులైన ఫ్యాకల్టీ సభ్యులచే నిర్వహించబడతాయి అని అన్నారు.


కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ము రళీకృష్ణ మాట్లాడుతూ 250 మంది విద్యార్థులు సివిల్స్ ఆస్పిరంట్స్ క్లబ్ లో నమోదు చేసుకున్నారని, వారిలో 103 మందిని వారికి ఉన్న ఆసక్తి ఆధారంగా ఎంపిక చేసినట్లు తెలిపారు.అధ్యాపకులు, విద్యార్థులు మరియు వింగ్స్ మీడియా మరియు జీ5 మీడియా ప్రతినిధులు-గిరి ప్రకాష్, గణేష్, మహేష్,ప్రసాద్ పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలుగా నిలవండి



**కోదాడ,ఫిబ్రవరి 08 (సాక్ష్యం)** అన్ని దానాల కన్నా గొప్పదనం రక్తదానం, రక్తదానం చేయండి మరి ఒకరికి ప్రాణదా తలుగా నిలబడండి అని ఎంబిఎం ట్రస్టు సభ్యులు అన్నారు.శనివారం కోదాడ విజయ సాయి దుర్గ హాస్పిటల్ లో కలకొండ స్వరూప కాపుగల్లువారికి అత్యవసరంగా ఓ పాజిటివ్ బ్లడ్ అవసరం అని డాక్టర్ చెప్పడంతో తెలుసుకున్న ఎంబిఎం గ్రూప్ సభ్యులైన కోదాడ లక్ష్మీపురం కు చెందిన నత్య టీవీ న్యూస్ రిపోర్టర్ షేక్ అబ్దుల్ రహి ముద్దిన్ వారికి బ్లడ్ ఇచ్చి ప్రాణదాతగా నిలిచారు.ఈ సందర్భంగా గ్రూపు నభ్యులు మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా ఇప్పటి వరకు ఎంతోమందికి రక్తాన్ని అందించి ప్రాణదాతగా నిలుస్తున్నా మని తెలిపారు. రాబోయే రోజులలో ఈ ట్రస్టు ద్వారా ఎంతోమందికి రక్తం అందించడానికి నహకరిస్తున్న గ్రూపు సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.షేక్ అబ్దుల్ రహి ముద్దిన్ ఇప్పటివరకు ఎంబీఎం ట్రస్టు ద్వారా 27 సార్లు బ్లడ్ ఇవ్వడం జరిగిందని వారికి ఎంబిఎం ట్రస్టు సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటివరకు ఈ ట్రస్ట్ కు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ట్రస్టు తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంబిఎం ట్రస్ట్ సభ్యులు మణికంఠ,ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా రాయపూడి వెంకటనారాయణ నియమకం



**కోదాడ ఫిబ్రవరి 8 (సాక్ష్యం)** సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడిగా మలిదశ ఉద్యమకారుడు రాయపూడి వెంకటనారాయణ ను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు నియమక పత్రాన్ని శనివారం అందజేశారు.. కోదాడ పట్టణంలోని సత్యాబాబు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటనారాయణ మాట్లాడుతూ... నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పజెప్పిన అధ్యక్షునికి సహకరించిన ఆర్యవైశ్య పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్యవైశ్యులకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని తన దృష్టికి వచ్చిన ఏ సమస్య అయినా పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు..

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యాబాబు, జి లక్ష్మణరావు, వంగవీటి శ్రీనివాసరావు పైడిమర్రి వెంకట్ నారాయణ పందిరి సత్యానారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం

* జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.
* జిల్లాలోని అన్ని సంక్షేమం పాఠశాలలు వసతిగృహాల్లో మెనూ పగడ్బందీగా మలు
* నర్సాపూర్ అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల వసతి గృహంలో ఉదయం విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకుంటున్న జిల్లా కలెక్టర్



**సాక్ష్యం మెదక్ (జిల్లా ప్రతినిది):** చదువు తోనే సమాజంలో ఉన్నత స్థానం సాధించవచ్చని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల వసతి గృహంలో శుక్రవారం రాత్రి బస చేసిన కలెక్టర్ ఉదయం అల్పాహారం నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. మెనూ పకడ్బందీగా అమలులో సంతృప్తి వ్యక్తపరిచారు.అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తూ పాఠశాలలో బోధన విధానం, సమస్యలు ఏమైనా ఉన్నాయా, పాఠశాలలో ఇంకా కావాల్సిన వసతులు, జీవితంలో ఏలాంటి ఉద్యోగం చేయాలి, ఏం అవ్వాలి అనుకుంటున్నారు, తల్లిదండ్రుల ఆశయం మొదలగు వివరాలను కలెక్టర్, పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచి గుణాత్మక విద్య అందిస్తున్నామన్నారు. కంప్యూటర్ యొక్క ప్రయోజనాలు, మారుతున్న టెక్నాలజీ వలన పిల్లలకు మంచి, చెడు గురించి కలెక్టర్ వివరించారు. జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు ఇప్పటి నుంచే కృషి చేయాలని అన్నారు. పాఠశాల విద్యార్థులు తాము నిర్దేశించుకున్న గమ్యాలను ప్రతి రోజూ ఉదయం లేవగానే ఒకసారి డైరీలో రాసుకోవాలని అన్నారు. లక్ష్యం సాధన దిశగా మన ప్రయాణం చేరుకునేందుకు మనల్ని మనం సన్నద్ధం చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.విద్యార్థులు వారి ఆరోగ్యం, ఎదుగుదల పట్ల కూడా శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, జంక్ ఫుడ్ తినే అలవాట్లు తగ్గించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీఓ మహిపాల్ రెడ్డి, గిరిజన గురుకుల. వసతి గృహ ప్రిన్సిపల్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ యూనివర్సిటీని ఉస్మానియాకు దీటుగా మారుస్తా



**సాక్ష్యం న్యూస్,ఆర్మూర్ :** తెలంగాణ యూనివర్సిటీని హైదరాబాద్లోని ఉస్మానియా యూనివర్సిటీకి దీటుగా మారుస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి వీ. రవీందర్ రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు సాగిన బైక్ ర్యాలీ తదనంతరం జరిగిన బహిరంగ సభలోఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీబలపరిచిన అభ్యర్థిగా, కరీంనగర్,మెదక్,అదిలాబాద్, నిజాంబాద్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నట్లు తెలిపారు. సోమవారం కరీంనగర్ లో భారీ ర్యాలీతో తాను నామినేషన్ వేస్తున్నట్లు చెప్పారు. విద్యారంగం పట్ల తనకు అపారమైన అనుభవం ఉందని, ఈ అనుభవం ద్వారా తను ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలుపొందితే, ఆర్మూర్ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల తో పాటు విద్యా వ్యవస్థలో పెను మార్పులు తీసుకువచ్చి విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే అనేక సంస్కరణలు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఇప్పటికే తాను ఆల్ ఫోర్స్ విద్య సంస్థలను నడుపుతున్నందున, విద్యార్థుల బాగోగులు తనకు బాగా తెలుసు అని విద్యార్థుల,భవిష్యత్తుకు అవసరమయ్యే అనేక కంపెనీలను తీసుకువచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఆర్మూర్ నియోజకవర్గం ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లోకి వచ్చిన తర్వాత బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, మరోవైపు మెరుగైన ప్రభుత్వ పాలనను కొనసాగిస్తుందని ఆయన అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామం నుండి కాంగ్రెస్ జెండా ఎగరాలని ఆయన ఆకాంక్షించారు. నాటి టిఆర్ఎస్ పాలనలో ప్రతి గ్రామం ఎంతో వెనుకబడిపోయిందని,ఇలాంటి సమయంలో గ్రామాల అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని ఆయన అన్నారు. ఈ బహిరంగ సభలో కాంగ్రెస్ జిల్లా ఇన్చార్జ్ మానాల మోహన్ రెడ్డి, ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, కాంగ్రెస్ నాయకులు అయ్యప్ప శ్రీనివాస్, మోత్కూర్ లింగాగౌడ్, తాజా మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రయోజనాలకు అనుగుణంగా కేంద్ర బడ్జెట్‌ను సవరించాలి

* ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్
* ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం




**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ (సాక్ష్యం న్యూస్ ) :** ప్రజా ప్రయోజనాలకు రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా కేంద్ర బడ్జెట్ ను సవరించి రాష్ట్రానికి న్యాయం చేయాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ డిమాండ్ చేశారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) వరంగల్ నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ను వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సర్కిల్ వద్ద దాహనం చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దోపిడిదారులకు అనుకూలంగా కష్టజీవులకు వ్యతిరేకంగా ఉందని ఈ క్రమంలో పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే పథకాలకు నిధులను తగ్గించి ఎన్నికల హామీలను పూర్తిగా విస్మరించారని మరోవైపు ఉన్నత వర్గాలకు పెట్టుబడిదారులకు సబ్సిడీలు రాయితీలు కల్పించారని అన్నారు. బడ్జెట్ రాబట్టడానికి ప్రజలపై భారాలు వేసేందుకు కుట్రలు చేశారనిఆరోపించారు. ఎన్నో పోరాటాలతో సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ఆహార భద్రతకు నిధులు తగ్గించి తూట్లు పొడిచారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పంటల మద్దతు ధర కల్పించేందుకు, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి తోడ్పడకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా కేంద్ర బడ్జెట్ను సవరించి దేశ ప్రజల ప్రయోజనాలను రాష్ట్రాల అవసరాలను గుర్తించి తగిన విధంగా బడ్జెట్ కేటాయించాలని తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక నిధులు ఇచ్చి కేంద్ర ప్రభుత్వ వివక్షతను మానుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ జిల్లా నగర నాయకులు ఎగ్గేని మల్లికార్జున్ ఐతమ్ నాగేష్ పరిమళ గోవర్ధన్ రాజు నలివెల రవి అప్పనపురి నర్సయ్య రాయినేని ఐలయ్య మాలి ప్రభాకర్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు స్ఫూర్తి



**కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆలోచనల మేరకు స్ఫూర్తి కార్యక్రమం**

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ) :** విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు స్ఫూర్తి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుడి ఆర్డిఓ కౌసల్యాదేవి అన్నారు.వరంగల్ జిల్లా ఖానాపురం మండలంఅశోక్ నగర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమంలో డిఆర్డిఓ కౌసల్యాదేవి,జెడ్పి సీఈఓ రామిరెడ్డిలుప్రసంగించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆలోచనల మేరకు విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు జిల్లాలో మొట్టమొదటిసారిగా వినూత్న రీతిలో స్ఫూర్తి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అందులో భాగంగా వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని 14 ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల బాల బాలికలు శనివారం స్ఫూర్తి కార్యక్రమాలను నిర్వహించి పిల్లలకు ఎదురయ్యే సమస్యలు పోటీతత్వం, అడ్డంకులు, సవాళ్లు, అనుకోని పరిస్థితులు , ఒత్తిడీలు, ఎత్తుగడలు, సమయస్ఫూర్తి తదితర అంశాలపై ఒత్తిడిని జయించి సామర్థ్యాలు పెంపొందించుకోవడానికి ఈ కార్యక్రమంతోడ్పడుతుందన్నారు. యూనిసెఫ్, యునెస్కో, డబ్ల్యూహెచ్ఓ, ప్రపంచ ఆరోగ్య సంస్థ బాల బాలికల జీవన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొనుటకు రూపొందించిన అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈ స్ఫూర్తి కార్యక్రమంలో విద్యార్థులకు వివరించడం జరిగింది. దశలవారిగా జిల్లాలోని అన్ని మండలాల్లో ఈ కార్యక్రమం స్ఫూర్తి కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది.విద్యార్థులకు అనుభవం కలిగిన రిటైర్డ్ ఉపాధ్యాయులు జిల్లా అధికారుల సమన్వయంతో విద్యార్థులకు ఉద్వేగాలను ఎదుర్కొనే నైపుణ్యాలపై వివరించి వారిలో ఆత్మస్థైర్యం కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమాలలో డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, మండల ప్రత్యేక అధికారులుగా నియమించిన 14 మంది వివిధ శాఖల జిల్లా అధికారులు ఆయా పాఠశాలల వసతి గృహాల ప్రిన్సిపాల్ లు, కేజీబీవీ ఖానాపురం స్పెషల్ ఆఫీసర్ పి. మేనక , ఉపాధ్యాయ బృందం,మల్లారెడ్డి రిటైర్డ్ హెడ్మాస్టర్లు ,ఎపీయం సుధాకర్ , సీసీ నర్సయ్య, ఈసీఈజీ టీఏ సుధాకర్ , వీఓఏ ,ఎఫ్ ఏలు ,రిటైర్డ్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం.

*నారాయణఖేడ్



**ఫిబ్రవరి 8 సాక్ష్యం న్యూస్:** నారాయణఖేడ్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు.విద్యార్థులే ఉపాధ్యాయులు, కలెక్టర్,అదనపు కలెక్టర్,జిల్లా విద్యాధికారి,మండల విద్యాధికారిగా వ్యవహరించారు. కలెక్టర్ గా ఉర్దూ మీడియంకు చెందిన కైకషా అంజుమ్,అదనపు కలెక్టర్ గా ఇంగ్లీష్ మీడియంకు చెందిన బిందు,జిల్లా విద్యాధికారిగా తెలుగు మీడియంకు చెందిన ఎం.నందిని,మండల విద్యాధికారిగా అయేషా సుల్తానా, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా తెలుగు మీడియంకు చెందిన ఎం.ఐశ్వర్యలు వ్యవహారించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదవరెడ్డి,పాఠశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## మాకుల ఆలయం సందర్శించిన నల్లాన్ వంశస్తులు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 8 సాక్ష్యం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని సుప్రసిద్ధ స్వయంభూ మాకుల బాలాజీ ఆలయాన్ని శనివారం ఆలయ అనువంశీయులు రిటైర్డ్ ప్రొఫెసర్ చింత పట్టణ గోమటం శ్రీ బాబు రమాదేవి,బురుగడ్డ హరి కుమార్ చార్యుల ఆస్ట్రాలజీ ఖమ్మంలు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నల్లాన్ చక్రవర్తుల లక్ష్మణ చార్యులు వారికీ పెరుమళ్ల శేష వస్త్రాలు అందజేశారు. అనంతరం తీర్థ, ప్రసాదాలు అందజేశారు.

## విజేతలైన క్రీడాకారులకు బహుమతులు అందజేత

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 8 సాక్ష్యంన్యూస్**

యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం నెహ్రూ యువ కేంద్ర వరంగల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడిన మరిపెడ బంగ్లా బ్లాక్ స్థాయి క్రీడా పోటీల్లో విజేతలైన క్రీడాకారులకు బహుమతులను అందజేయడం జరిగింది బాలికల కబడ్డీ విభాగంలో మొదటి బహుమతి టి సుస్మిత ఎల్లంపేట గ్రామ బాలికలు ద్వితీయ బహుమతి వీరారం గ్రామ బాలికలు, గెలుచుకున్నారు. బాలుర వాలీబాల్ విభాగంలో మొదటి బహుమతి మరిపెడ బంగ్లా విద్యార్థులు, ద్వితీయ బహుమతి విస్సంపల్లి విద్యార్థులు గెలుచుకున్నారు వీరికి ముఖ్యఅతిథిగా మరిపెడ బంగ్లా మండల ఆర్జెఆర్ఎం కళాశాల ప్రిన్సిపాల్ బానోతు లక్పతి ముఖ్యఅతిథిగా పాల్గొని బహుమతులను అందజేశారు వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు అన్ని క్రీడా విభాగాలలో మంచి నైపుణ్యాన్ని సాధించడానికి ఈ గ్రామీణ ప్రాంత క్రీడలు ఎంతో దోహదపడతాయని అదేవిధంగా క్రీడలలో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని వారు అన్నారుఈ కార్యక్రమంలో పి ఈ టి లు నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న నాయక్, యూత్ ప్రధాన కార్యదర్శి లునావత్ అఖిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# అక్షరను ఆశీర్వదించిన మాజీ మంత్రి, శాసనమండలి



బిఆర్ఎస్ పార్టీ విప్ శ్రీమతి సత్యవతి రాథోడ్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 8 సాక్ష్యం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలంలోని వెంకటియా తండా మాజీ సర్పంచ్ సూర్య నాయక్ కు మార్తె అక్షర ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరై అక్షరను ఆశీర్వదించిన మాజీ మంత్రి, శాసనమండలి బిఆర్ఎస్ పార్టీ విప్ శ్రీమతి సత్యవతి రాథోడ్ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు బండ బిక్షం రెడ్డి, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, బోడా శ్రీను, బొమ్మకంటి వెంకట్ గౌడ్, రాము గౌడ్, సంకిపల్లి నరసింహారెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు



దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ: కొండ మల్లేపల్లి: ఫిబ్రవరి 8 (సాక్ష్యం)** కొండమల్లెపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ - శ్రీధర్ రెడ్డి కుమార్తె సంజన రెడ్డి - రాం నితిన్ రెడ్డి వివాహ మహోత్సవ వేడుకల్లో భాగంగా నేడు హైద్రాబాద్ లోని శంషాబాద్ కే ఎల్ సి సి కన్వెన్షన్ హాల్ లో జరిగిన వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొని, నూతన దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,ప్రజా ప్రతినిధులు, నియోజక వర్గ ముఖ్య నాయకులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవో డైరీ ఆవిష్కరించిన కలెక్టర్



**నల్లగొండ ఫిబ్రవరి 08(సాక్ష్యం);**కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్ లో టీఎన్జీవో డైరీ నీ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు అందేలా కృషి చేయాలని తెలిపారు. నల్లగొండ ఉద్యోగులు కష్టపడి పనిచేస్తున్నారని ఈ సందర్భంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు నాగిళ్ళ మురళి, కార్యదర్శి శేఖర్ రెడ్డి,ఉపాధ్యక్షులు నరసింహ చారి, ఈసీ మెంబర్ విజయ్, జిల్లా ఫోరం అధ్యక్ష కార్యదర్శులు, ఎన్జీవో నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత సమాజ నిర్మాణం కోసం కృషి



* గణేష్
* సమాచార హక్కు చట్టం జిల్లా న్యాయ సలహాదారులుగా చేకూరి గణేష్

**నల్లగొండ ఫిబ్రవరి 08(సాక్ష్యం):** అవినీతి రహిత సమాజ నిర్మాణం కోసం తనవంతు కృషి చేస్తానని చేకూరి గణేష్ అన్నారు.చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన చేకూరి గణేష్ సమాచార హక్కు చట్టం జిల్లా న్యాయ సలహాదారులుగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు కొండ్ర మహేష్ అధ్యక్షతన జిల్లా కేంద్రంలో జరిగిన స మావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పటోళ్ల ప్రవీణ్ కుమార్ గణేష్ కి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ సామాన్యుడి వజ్ర ఆయుధం సమాచార హక్కు చట్టం 2005 అని అవినీతి రహిత సమాజాన్ని నిర్మించే విధంగా అవినీతి అక్రమాలను బహిర్గతం చేస్తూ సామాన్య ప్రజలకు మేలు జరిగే విధంగా ఈ చట్టాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి తన వంతు కృషి చేస్తానని ప్రభుత్వ నిధుల ఖర్చుల వివరాలు పథకాల అమలు మొదలగు ప్రతి సమాచారం తెలుసుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు.నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా,స్థాయి కమిటీలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఢిల్లీలో బిజెపి విజయంతో సంబరాలు



**చిట్యాల ఫిబ్రవరి 08(సాక్ష్యం);** ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో నరేంద్ర మోడీ సారథ్యంలో బిజెపి ఘన విజయం సాధించడం తో శనివారం నాడు చిట్యాల పట్టణ కేంద్రంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో మిఠాయి పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ఢిల్లీలో బిజెపి విజయంతో ఇంకా ఉత్సాహంతో ముందుకు వెళ్తామని అలాగే తెలంగాణలో రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో బిజెపి అత్యధిక స్థానాలలో విజయం సాధిస్తుందని అన్నారు. సీనియర్ నాయకులు చికిలంమెట్ల అశోక్, పల్లె వెంకన్న గౌడ్,భానుక ఉదయ్, దేవరపల్లి సురేందర్ రెడ్డి, చంద్రారెడ్డి,అక్కెనపల్లి సైదులు, మురళి తదితరులు పాల్గొన్నారు.

# తుప్రాన్ పెట్‌లోని జాతీయ రహదారిపై అండర్ గ్రౌండ్ పాసింగ్ నిర్మించాలి

* పరిధం సురేష్
* నిత్యం జాతీయ రహదారిపై ప్రాణాలు కోల్పోతున్న అమాయక ప్రజలు



చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట జాతీయ రహదారిపై అండర్ గ్రౌండ్ క్రాసింగ్ లేకపోవడంతో ప్రతిరోజు ప్రమాదాలకు గురవుతూ ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని, వెంటనే అధికారులు అండర్ గ్రౌండ్ పాసింగ్ ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానికుడు పరిధం సురేష్ డిమాండ్ చేశారు. శనివారం పత్రిక ప్రకటన ద్వారా వారు తెలియజేస్తూ.. నిత్యం తూప్రాన్ పెట్ జాతీయ రహదారిలో రోజుకు ఐదు, ఆరు యాక్సిడెంట్లు అవ్వడంతో ఎంతోమంది ప్రజలు ప్రమాదానికి గురై మరణించడంతో వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు జిఎంఆర్ కాంట్రాక్టర్ రోడ్డు భద్రత కు సంబంధించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఎలాంటి చర్యలు తీసుకుకపోవడంతో ఇలాంటి అనర్థాలు జరుగుతున్నాయని అన్నారు. జిఎంఆర్ నిర్లక్ష్యంతో ఎంతో మంది అమాయక ప్రజలు జాతీయ రహదారిపై మృత్యువాత పడుతున్నారని వెంటనే తూప్రాన్ పేట, జాతీయ రహదారిపై అండర్ గ్రౌండ్ పాసింగ్ నిర్మించి ప్రజలను కాపాడాలని, ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై బీఆర్ఎస్ ఫోకస్..



**హైదరాబాద్:** స్థానిక సంస్థల ఎన్నికలపై బీఆర్ఎస్ ఫోకస్ పెట్టింది. లోకల్ బాడీ ఎన్నికలకు కేడర్‌ను గులాబీ పార్టీ సిద్ధం చేస్తోంది. ఇవాళ(శనివారం) ఉదయం 11గంటలకు తెలంగాణ భవన్‌లో వికారాబాద్ జిల్లా నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సమావేశం కానున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై కేడర్‌కు కేటీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలని గులాబీ పార్టీ పట్టుదలతో ఉంది. మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా బీఆర్ఎస్ ఉంది. ఈనేపథ్యంలో గ్రామాలను ప్రభావితం చేసే స్థానిక సంస్థల ఎన్నికలపై కారు పార్టీ దృష్టి సారించింది.మాజీమంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ బీసీ నేతల సమావేశం రేపు(ఆదివారం) జరగనుంది. ఆదివారం ఉదయం 11గంటలకు తెలంగాణ భవన్‌లో ఈ సమావేశం నిర్వహించనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తోందని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం క్షేత్రస్థాయి కార్యాచరణకు గులాబీ పార్టీ సిద్ధమవుతోంది. బీసీ కులగణన ద్వారా కాంగ్రెస్ పార్టీ బీసీలకు ద్రోహం చేసిందని బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారు. బీఆర్ఎస్ తరఫున కార్యాచరణ ప్రకటించే అవకాశం ఉంది. బీసీలకు ఇచ్చిన హామీల అమలు కోసం ఆందోళనకు గులాబీ పార్టీ సిద్ధమవుతోంది.

# రోడ్ల మరమ్మత్తులకు మోక్షం




* మా విచక్షణాధికారాల్ని వినియోగించక తప్పదు
* గచ్చిబౌలిలో అక్రమ నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వం,
* జీహెచ్ఎంసీకి హైకోర్టు హెచ్చరిక

**హైదరాబాద్:** అక్రమ నిర్మాణాలను తొలగించకపోతే కేంద్ర ప్రభుత్వాన్ని రంగంలోకి దించక తప్పదని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది. కోర్టు గౌరవాన్ని నిలబెట్టుకోవడానికి, తమ ఆదేశాల అమలుకు కేం ద్రానికి ఆదేశాలు జారీచేయాల్సి వస్తుందని స్పష్టం చేసింది. తదుపరి విచారణ నాటికి రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలి పరిధిలోని సర్వే నంబర్లు 51, 52, 53లో అక్రమ నిర్మాణాలు తొలగించకపోతే తీవ్రచర్యలు ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం, జీహెచ్ఎంసీని హెచ్చరించింది. మార్చి 7 నాటికి అక్రమ నిర్మాణాలను తొలగించి, స్థాయీ నివేదిక సమర్పించాలని ఆదేశించింది. అక్రమ నిర్మాణాలను తొలగించకపోతే తమ విచక్షణాధికారాన్ని ఉపయోగించకతప్పదని పేర్కొంది. గచ్చిబౌలిలోని సర్వే నంబర్లు 51, 52, 53లోని భూముల్లో నిర్మాణాలపై స్టేటస్‌కో ఆదేశాలు ఉన్నప్పటికీ జీహెచ్ఎంసీ అధికారులు నిర్మాణాలకు అనుమతిస్తున్నారని హైకోర్టులో కోర్టు ధిక్కరణ వ్యాజ్యం దాఖలైంది. దీనిపై జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ వర్చువల్‌గా హాజరై భవన నిర్మాణ అనుమతులు, అక్రమ నిర్మాణాల తొలగింపులో తమ ప్రమేయం ఉండదని తెలిపారు.దీంతో ఆయనకు హాజరు నుంచి మినహాయింపు ఇస్తూ ధర్మాసనం ఆదేశాలు జారీచేసింది. అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వలేదని జీహెచ్ఎంసీ అధికారులు కౌంటర్‌లో పేర్కొన్నారని.. పిటిషనర్ మాత్రం అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని అంటున్నారని ధర్మాసనం వ్యాఖ్యానించింది. 'తాజాగా స్థాయీ నివేదిక ఇవ్వాలని పలుమార్లు ఆదేశాలిచ్చి నా అధికారులు అమలు చేయడం లేదు. అందుకే ప్రత్యక్ష హాజరుకు ఆదేశాలు ఇవ్వాల్సి వచ్చింది. జీహెచ్ఎంసీ అధికారులు కోర్టును తప్పుదోవ పట్టిస్తున్నారని పిటిషనర్ పేర్కొంటున్నారు. హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయంటే కోర్టు ధిక్కరణ కిందకే వస్తుంది. వచ్చే విచారణ తేదీ నాటికి పూర్తి గా అక్రమ నిర్మాణాలను తొలగించి.. స్థాయీ నివేది క సమర్పించాలి' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. తదుపరి విచారణ మార్చి 7కు వాయిదా వేసింది.

# కేసీఆర్ ఉద్యమాన్ని అవమానిస్తే



రేవంత్‌రెడ్డి అవహేళన చేశారు..
- ఎమ్మార్పీస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్:** నిండు అసెంబ్లీలో కేసీఆర్ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని అణగ తొక్కుతా అని అవమానిస్తే, 40 నిమి షాల ప్రసంగంలో రేవంత్ రెడ్డిఎమ్మార్పీఎస్ పేరు తీయకుండా అవమానించా రన్నారని, ఎన్నో ఏళ్లుగా సమాజానికి దూరంగా ఉన్న తనను నరేంద్ర మోదీ గుర్తించి గుండెలకు హత్తుకుని హృదయంలో పెట్టుకున్నారన్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగఅన్నారు.శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ 2025 డైరీ, క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ తన 30 ఏళ్ల పోరాటంలో ప్రతి చోటా తనతో పాటే నడిచిందన్నారు. తన 30 ఏళ్ల పోరాటంలో జాతి కోసం కొన్ని రోజులు కష్టపడితే సమాజంలో జరిగే అనేక కష్టనష్టాలపై పోరాటం చేసిన చరిత్ర ఎమ్మార్పీఎస్ కు ఉందని మందకృష్ణ మాదిగ అన్నారు. సమాజంలో అట్టడుగు వర్గం నుంచి వచ్చిన తమ ఉద్యమాన్ని గుర్తించి గుండెలకు హత్తుకున్న నరేంద్ర మోదీని, ఉద్యమానికి అడుగడుగున బాసటగా నిలిచిన సమాజానికి తాను రుణపడి ఉంటానని అన్నారు. సమావేశంలో మాజీ ఎంపీ బి.వెంకటేష్ నేత, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాదరావు, బీజేపీ దళిత మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, వివిధ సంఘాల నాయకులు సాయి కృష్ణ, సుధాకర్ గండే, పిట్ట శ్రీనివాస్ రెడ్డి,పెద్దాపురం నరసింహ, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, దాసన్న తదితరులు పాల్గొన్నారు.

# మూసీ పునర్జీవంపై పార్లమెంట్‌లో ప్రస్తావన..

**హైదరాబాద్ సిటీ:** మూసీనది పునర్జీవంపై రాజ్యసభ సభ్యులు అనీల్ కుమార్ యాదవ్‌పార్లమెంట్‌లో ప్రస్తావించారు. శుక్రవారం జీరో అవర్‌లో మాట్లాడిన అనీల్‌కుమార్ యాదవ్.. మూసీనదిని జాతీయ నదీ పునర్జీవం పథకంలో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోనే పుట్టి పెరిగిన ఆయన పార్లమెంట్‌లో మాట్లాడేందుకు దక్కిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ మూసీ విశిష్టతను, పునర్జీవం ఆవశ్యకతలను వివరించే ప్రయత్నం చేశారు. మూసీనదికి గొప్ప చరిత్ర ఉందని, ఒకనాడు హైదరాబాద్ తాగునీటికి, వ్యవసాయానికి దోహదపడిన మూసీనది ప్రస్తుతం పూర్తిగా కలుషితమై మురుగు నాలాగా మారిందని తెలిపారు. హైదరాబాద్ నగర విస్తరణలో పలు కంపెనీల కాలుష్య వ్యర్థాలు, సీవరేజ్ వ్యర్థాలు మూసీలో కలుస్తున్నాయని, దీని పరివాహక ప్రాంతాల్లో జీవనోపాధి దెబ్బతిన్నదని వివరించారు.

మూసీనదికి పూర్వవైభవం తీసు కొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మూసీనది అభి వృద్ధి ప్రాజెక్టుకు కేంద్రం తగిన నిధులిచ్చి సహకరించాలని డిమాండ్ చేశారు. మూసీనది పునర్జీవంతో నగరవాసులకు, రైతులకు, గంగపు త్రులకు జీవనోపాధి మెరుగవుతుందని తెలిపారు.



# సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవానికి స్థలం పరిశీలన

**కోదాడ ఫిబ్రవరి 8 (సాక్ష్యం)** సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను సేవాలాల్ కమిటీ సభ్యులతో కోదాడ రాజ్యస అధికారి సూర్యనారాయణ కోదాడ బైపాస్ దగ్గరలో ఉన్న శ్రీనివాస్ గారి స్థలంలో పరిశీలించిన చేసి ఆ స్థలంలో సేవాలాల్ జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అందులో భాగంగానే ఉత్సవ కమిటీ కన్వీనర్ గా బాబు నాయక్, కో కన్వీనర్ భూక్యా రవి నాయక్, గౌరవ అధ్యక్షుడు ధరావత్ హాజీ నాయక్, ధరావత్ స్వామి నాయక్, బర్మావత్ రాజు నాయక్,గుగులోతు రాము నాయక్, ధరావత్ కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**చిట్యాల ఫిబ్రవరి08(సాక్ష్యం);** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం నాడు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది విద్యార్థులు అధికారుల,ఉపాధ్యాయుల పాత్రలను నిర్వహించారు.ముఖ్యంగా కలెక్టర్ డీ దీక్షిత,డిఈఓ ఆర్ అజెయ్,ఎంపీడీవో ఆర్ సాత్విక,ఎంఈఓ పి సిద్ధార్థ, ప్రధానోపాధ్యాయులుగా పి తారకేశ్వర్ ఆయా పాత్రల విధులను అద్భుతంగా నిర్వహించడం జరిగింది అనంతరము ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శ్రీనివాస్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మేడి ఎల్లమ్మ, ఉపాధ్యాయులు విజయలక్ష్మి,శ్రీధర్,వనజ,చంద్రకళ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వర్‌లో సాంకేతిక సమస్యలు..



**హైదరాబాద్ సిటీ:** హైదరాబాద్ మహానగర తాగునీటి, మురుగునీటి నిర్వహణలో వినియోగదారులకు సేవలందించే వాటర్ బోర్డు వెబ్‌సైట్‌శుక్రవారం మొరాయించింది. దీంతో నీటి ట్యాంకర్ బుకింగ్‌కు ఇబ్బందులు తలెత్తాయి. నీటి బిల్లుల చెల్లింపులూ జరగలేదు. పక్షం రోజుల క్రితం వాటర్‌బోర్డు వెబ్‌సైట్, సర్వర్ హ్యాక్ అవడంతో ప్రైవేటు ప్రకటనలు రావడంతో పాటు సాంకేతిక సమస్యలు తలెత్తగా, తాజాగా వాటర్‌బోర్డు సర్వర్ మొరాయించడంతో వెబ్‌సైట్ పని చేయలేదు. ఈ సమస్యను విన్నవించేందుకు వాటర్‌బోర్డు టోల్‌ఫ్రీ నంబర్ 155313ని సంప్రదించేందుకు పలువురు కాల్ చేసినా అదీ పని చేయలేదు.శుక్రవారం ఉదయం 9.30గంటల నుంచి 10.25గంటల వరకు గంట పాటు టోల్ ఫ్రీ నంబర్ పనిచేయలేదని వినియోగదారులు తెలిపారు. వాటర్‌బోర్డు వెబ్‌సైట్ ద్వారా, మొబైల్‌లోని వాటర్‌బోర్డు యాప్ ద్వారా నీటి ట్యాంకర్ బుక్ చేసుకునే సదుపాయం ఉన్నది. సాంకేతిక సమస్యలతో అవి పనిచేయకపోవడంతో శుక్రవారం రెండు, మూడు గంటల పాటు ట్యాంకర్ బుకింగ్‌లు జరగలేదు. కొద్దిసేపు టోల్ ఫ్రీ నంబర్ కూడా పనిచేయకపోవడంతో ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక కొందరు వినియోగదారులు తలపట్టుకున్నారు.

# మార్టిగేజ్ మతలబు!

**హైదరాబాద్,:** ధరణి పోర్టల్‌లో ఉన్న చిన్న లొసుగును అడ్డుపెట్టుకుని సర్కారు ఖజానాకు భారీగా గండి పెడుతున్నారు. ప్రభుత్వానికి రావాల్సిన కోట్లాది రూపాయల ఆదాయాన్ని అధికారులు, ఆపరేటర్లు తమ జేబుల్లో వేసుకుంటున్నారు. దీనిపై తహసీల్దార్ల పర్యవేక్షణ లేకపోవడంతో క్షేత్రస్థాయిలో ఆపరేటర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఒక రైతు తన అనుభవంలో ఉన్న 10 ఎకరాలకు వ్యవసాయ రుణం తీసుకోవాలంటే మార్టిగేజ్ చార్జీ చెల్లించాల్సిన పని లేదు. కేవలం డాక్యుమెంట్ చార్జీతో పంట రుణం పొందవచ్చు. అదే వ్యక్తి తన 10 ఎకరాలు తాకట్టు పెట్టి వాణిజ్య అవసరాలకు రుణం పొందాలంటే భూమి విలువలో మార్టిగేజ్ చార్జి 0.6 శాతం చెల్లించాల్సి ఉంటుంది. ఇక్కడే ఆపరేటర్లు తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారు.

# స్థిరమైన బుద్ధి



మన జీవిత ప్రయాణంలో మనం ఎన్నో విషయాలను వింటూ ఉంటాం. వాటిలో ఒకే అంశం గురించి విరుద్ధమైన అభిప్రాయాలు ఉంటాయి. ఇది మనకు కలవరపాటు కలిగిస్తాయి. వార్తలు కావచ్చు, ఇతరుల అనుభవాలు కావచ్చు, నమ్మకాలు కావచ్చు. వాటి మీద వివిధ అభిప్రాయాలు, వాదనలు విన్నప్పుడు.మన జీవిత ప్రయాణంలో మనం ఎన్నో విషయాలను వింటూ ఉంటాం. వాటిలో ఒకే అంశం గురించి విరుద్ధమైన అభిప్రాయాలు ఉంటాయి. ఇది మనకు కలవరపాటు కలిగిస్తాయి. వార్తలు కావచ్చు, ఇతరుల అనుభవాలు కావచ్చు, నమ్మకాలు కావచ్చు. వాటి మీద వివిధ అభిప్రాయాలు, వాదనలు విన్నప్పుడు కూడా మన బుద్ధి స్థిరంగా ఉన్నప్పుడే అత్యున్నతమైన యోగ స్థితిని పొందుతామని 'భగవద్గీత'లో శ్రీకృష్ణుడు బోధించాడు. దీనిలోని అంతరార్థాన్ని అవగాహన చేసుకోవడానికి చెట్టు సరైన ఉదాహరణ. చెట్టు పైభాగం మనకు కనిపిస్తుంది. దాని కింది భాగం వేర్ల మూల వ్యవస్థతో కూడి ఉంటుంది. అది బయటకు కనిపించదు. పైభాగం తీవ్రమైన గాలులకు ఊగుతూ ఉంటుంది. కానీ దానివల్ల వేర్ల వ్యవస్థ ప్రభావితం కాదు. ఎగువ భాగం బాహ్య శక్తుల ప్రభావంతో ఊగిపోతూ ఉంటే... దిగువ భాగం నిశ్చలంగా, సమాధి స్థితిలో ఉన్నట్టు ఉంటుంది. అది స్థిరంగా ఉడడంతోపాటు మొత్తం చెట్టుకు పోషకాహారాన్ని అందించే బాధ్యతను నిర్వహిస్తుంది. బాహ్యభాగం ఊగిసలాడుతూ... అంతర్గతంగా నిశ్చలంగా ఉండడమే చెట్టుకు యోగ స్థితి.అజ్ఞాన స్థితిలో ఉన్నప్పుడు మన బుద్ధి చంచలంగా ఉంటుంది. అది బయటి విషయాల ప్రభావానికి గురై దానంతట అదే ఊగిసలాడుతూ ఉంటుంది. తాత్కాలికమైన స్పందనలు, ఉద్వేగాలు, కోపాల రూపంలో ఈ ఊగిసలాట మన నుంచి బయటకు వస్తుంది. మన జీవితాలను సమస్యాత్మకం చేస్తుంది. మన వ్యక్తిగత జీవితాలనే కాదు, మన కుటుంబ సభ్యుల జీవితాలను, మనం పని చేసే చోట తోటి వారి జీవితాలను కూడా ఇది సమస్యాత్మకంగా మారుస్తుంది. కొందరు ఈ ఊగిసలాటను అణచివెయ్యడం కోసం ముఖానికి ఒక ముసుగు తొడుక్కుంటారు. అందరిముందూ ధైర్యంగా, ఆహ్లాదంగా ఉన్నట్టు ప్రవర్తిస్తారు. కానీ ఇది ఎక్కువకాలం సాగదు. ఈ బాహ్యమైన ఊగిసలాటలు అనిత్యమైనవని తెలుసుకొని... నిశ్చలంగా ఉన్న అంతరాత్మను చేరుకోవడమే దీనికి పరిష్కారమని శ్రీకృష్ణుడు స్పష్టం చేశాడు.ల

# అంతా సమానమే



సమాజంలో కొన్ని ఆచారాలు, సంప్రదాయాలు, పద్ధతులు ఉంటాయి. సాధారణ ప్రజలు వాటిని సాధ్యమైనంతవరకూ ఆచరిస్తారు. వయస్సులో పెద్దవారు వస్తే చిన్నవారు లేచి నిలబడతారు. పండితులు వస్తే పామరులు లేచి నిలబడి నమస్కరిస్తారు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు వస్తే... ఇతరులు వారికి స్వాగతం పలికి, పూలదండలు వేసి, శాలువాలు కప్పి తమ గౌరవాన్ని చాటుతారు. కానీ జ్ఞానులు ఇలాంటి సాంఘిక ఆచారాలు పాటించడంలో శ్రద్ధసమాజంలో కొన్ని ఆచారాలు, సంప్రదాయాలు, పద్ధతులు ఉంటాయి. సాధారణ ప్రజలు వాటిని సాధ్యమైనంతవరకూ ఆచరిస్తారు. వయస్సులో పెద్దవారు వస్తే చిన్నవారు లేచి నిలబడతారు. పండితులు వస్తే పామరులు లేచి నిలబడి నమస్కరిస్తారు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు వస్తే... ఇతరులు వారికి స్వాగతం పలికి, పూలదండలు వేసి, శాలువాలు కప్పి తమ గౌరవాన్ని చాటుతారు. కానీ జ్ఞానులు ఇలాంటి సాంఘిక ఆచారాలు పాటించడంలో శ్రద్ధ చూపించరు. పెద్దలు, పిన్నలు, ధనికులు, పేదలు, , పండితులు, పామరులు, రాజులు, సామాన్యులు... ఇలా అందరిపట్లా సమభావమే కనబరుస్తారు. వారికి అణకువ ఉండదు, అహంకారం కూడా ఉండదు. సమత్వ గుణం వారిలో తొణికిసలాడుతూ ఉంటుంది. తమలో లేని అణకువను, నమ్రతను కృత్రిమంగా తెచ్చిపెట్టుకొని నటించరు. తమకు ఏది చేయాలని తోస్తే అది చేస్తారు. ''నాకు అణకువ మీద విశ్వాసం లేదు. నేను సమదర్శిత్వాన్ని నమ్ముతాను'' అన్నారు స్వామి వివేకానంద. అలాంటి వ్యక్తి లావోట్జు. చైనా తత్త్వవేత్తలలో కన్ఫ్యూసియస్ ప్రముఖుడు. అతను అన్ని మర్యాదలు, ఆచారాలు, పద్ధతులు తెలిసినవాడు. ప్రజలందరూ లావోట్జు గురించి గొప్పగా చెప్పుకోవడం అతను విన్నాడు. ఎక్కడో మారుమూల ప్రాంతంలో ఉన్న లావోట్జును వెతుక్కుంటూ వెళ్ళి కలిశాడు. ప్రశాంతంగా కూర్చొని ఉన్న లావోట్జుతో ''నేను కన్ఫ్యూసియస్‌ని. మీతో కొన్ని విషయాలు చర్చించాలని వచ్చాను'' అన్నాడు. తన గొప్పతనం గురించి లావోట్జు విని ఉంటాడనీ, తను ఎవరో చెప్పిన వెంటనే లేచి నిలబడతాడనీ ఊహించాడు. కానీ లావోట్జు లేచి నిలబడలేదు.అప్పుడు కన్ఫ్యూసియస్ ''నేను నీకన్నా వయసులో పెద్దవాణ్ణి. పాండిత్యంలో నిన్ను మించినవాణ్ణి. లేచి నిలబడాలనే మర్యాద కూడా నీకు తెలీదా''? అన్నాడు కోపంగా.లావోట్జు గట్టిగా నవ్వి ''నాకన్నా ఎవరూ పెద్దవారూ లేరు, చిన్నవారూ లేరు. 'నేను', 'పెద్దవాణ్ణి' అనే అహంకారాన్ని పక్కన పెట్టి కూర్చో, మాట్లాడుకొందాం'' అన్నాడు.కన్ఫ్యూసియస్‌కు కనువిప్పు కలిగింది. తనకు ఉన్నది ఉత్త పాండిత్యమేననీ, లావోట్జుకు ఉన్నది అనుభవ జ్ఞానమనీ, ఆ జ్ఞానం ముందు తన మేధస్సు, పాండిత్యం నిర్జీవ పదార్థాలనీ తెలిసివచ్చింది. లావోట్జు తను ఊహించలేనంత ఉన్నతుడని గ్రహించాడు. అతనికి నమస్కరించి, వెనుతిరిగి వెళ్ళిపోయాడు.

# ఫలితాలు ఇచ్చేది అదే!

జీవితంలో మంచి ఫలితాలు పొందడానికి పూర్వ పుణ్యాలే కారణమవుతాయని తన 'నీతి శతకం'లోని ఈ శ్లోకంలో భర్తృహరి వర్ణించాడు. దాన్ని...

**ఫలితాలు ఇచ్చేది అదే!**

**నైవాకృతిః ఫలతి నైవ కులం న శీలం**
**విద్యాపి నైవ న చ యత్న కృతాపి సేవా**
**భాగ్యాని పూర్వతపసా ఖలు సంచితాని**
**కాలే ఫలంతి పురుషస్య యథైవ వృక్షాః..**

జీవితంలో మంచి ఫలితాలు పొందడానికి పూర్వ పుణ్యాలే కారణమవుతాయని తన'నీతి శతకం'లోని ఈ శ్లోకంలో భర్తృహరి వర్ణించాడు. దాన్ని...


రమ్యరూపంబు, విద్యయు, రాజసేవ
కులము శీలంబు జాలవు ఫల మొసంగ
బూర్వపుణ్య సంచిత భాగ్యములు ఫలించు
గాలమున బనసాది వృక్షముల కరణి...

అనే పద్యరూపంలో ఏనుగు లక్ష్మణకవి తెలుగువారికి అందించాడు.

భావం: అందమైన రూపం, ఉన్నతమైన విద్య, గొప్ప కులం, మంచి నడవడిక, అధికారంలో ఉన్నవారి ఆశ్రయం... ఇవేవీ మనిషికి గొప్ప ఫలితాలను ఎల్లప్పుడూ ఇవ్వలేవు. కొన్నిసార్లు వాటివల్ల ప్రయోజనం ఉండదు. పూర్వం చేసిన పుణ్యం వల్ల మాత్రమే కర్మ ఫలం లభిస్తుంది. చెట్లు నాటిన తరువాత... అవి పెరిగి పెద్దవై, పండ్లు కాయడానికి సమయం పడుతుంది. అలాగే తగిన కాలం వచ్చినప్పుడే పూర్వ పుణ్యాల వల్ల ప్రతిఫలం లభిస్తుంది. కాబట్టి ఎప్పుడూ పుణ్యకార్యాలు చేస్తూ ఉండాలి. వాటి వల్ల ఫలితం భవిష్యత్తులో తప్పకుండా ఉంటుంది.

# సమతుల్యత సాధించాలంటే...

భూమికి అక్షం ఉంటుంది. భూమి చలనం దాని మీద ఆధారపడి జరుగుతుంది. అదే విధంగా మానవుడిని సమతుల్య స్థితిలో ఉంచే అక్షం (ఇరుసు)... సూక్ష్మ నాడీ వ్యవస్థలో అంతర్గతంగా ఉన్న సుషుమ్నా నాడి. ఇదే మనకు ఆధారం. ఇది మనలో మధ్యస్థంగా ఉండే నాడి. ఎవరిలో సుషుమ్నా నాడి సరైన రీతిలో ఉండదో... వారి శరీరంలోని వివిధ చక్రాలలో సమస్యలు, ఇబ్బందులు ఏర్పడతాయి.భూమికి అక్షం ఉంటుంది. భూమి చలనం దాని మీద ఆధారపడి జరుగుతుంది. అదే విధంగా మానవుడిని సమతుల్య స్థితిలో ఉంచే అక్షం (ఇరుసు)... సూక్ష్మ నాడీ వ్యవస్థలో అంతర్గతంగా ఉన్న సుషుమ్నా నాడి. ఇదే మనకు ఆధారం. ఇది మనలో మధ్యస్థంగా ఉండే నాడి. ఎవరిలో సుషుమ్నా నాడి సరైన రీతిలో ఉండదో... వారి శరీరంలోని వివిధ చక్రాలలో సమస్యలు, ఇబ్బందులు ఏర్పడతాయి. ఈ ఇరుసు పరిధిని దాటి కుడి పార్శ్వం వైపు మొగ్గినప్పుడు... వ్యక్తి తన అహంకారంతో సమస్యలను సృష్టించుకుంటాడు. ఎడమ ఎడమ పార్శ్వం వైపు మొగ్గు చూపినప్పుడు.. తన వినాశనాన్ని కొని తెచ్చుకుంటాడు. సుషుమ్నా నాడిలో ప్రవహిస్తున్న శక్తి... ముప్పావు వంతు చుట్టుకున్న కాగితంలా ఉంటుంది. దాని లోపలే బ్రహ్మనాడి ఉంటుంది. ఈ బ్రహ్మనాడి మామూలుగా అయితే చాలా సన్నగా.. వెంట్రుక వాసిలో ఉంటుంది. అటువంటి సన్నని బ్రహ్మనాడిలోంచీ ఇంకా సన్నటి పోగులా ఉండే కుండలినీ శక్తి ఊర్ధ్వముఖంగా పయనిస్తుంది. ఈ పోగు బాగా సన్నగా ఉన్నవారు పైకి చూడడానికి గంభీరంగా, ధైర్యంగా తెలివైనవారుగా, మంచివారుగా కనిపిస్తారు. కానీ అంతర్గతంగా ఆధ్యాత్మికమైన లోతు ఉండదు. ఏ వ్యక్తయినా ఆధ్యాత్మికంగా లోతులకు వెళ్ళగలిగినప్పుడు... అతని బ్రహ్మనాడి విశాలం అవుతుంది. దానిలో ప్రయాణించే కుండలినీ పోగులు కూడా వెడల్పుగానే ఉంటాయి. ఆధ్యాత్మికమైన లోతు ఉన్నవారికి వైఖరి చాలా సుందరంగా, మనోహరంగా ఉంటుంది. వారు అందరికీ ఆనందాన్ని పంచుతారు.కాబట్టి మన సుషుమ్నా నాడిని దృఢంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఈ స్థితిని సాధించడానికి భక్తి శ్రద్ధలే అనువైన మార్గం. ముందు మీ జీవితం మీద మీకు శ్రద్ధ ఉండాలి. ''ఈ జీవితంతో నేను ఏం చేస్తున్నాను? నేను జీవితాన్ని ఎలా వృథా చేస్తున్నాను? ఎందుకు వృథా చేస్తున్నాను? నా జీవితానికి పరమార్థం ఉండాలి కదా! ఆ పరమార్థాన్ని నేను నెరవేరుస్తున్నానా?'' అనే ప్రశ్నలు మీరు వేసుకోవాలి. అప్పుడు మీ అహంకారంతో పోరాటం చేయడం చాలా సులువని మీరు అర్థమవుతుంది. ఎప్పుడయితే చిత్తం అంతర్గతంగా ప్రయాణం ప్రారంభిస్తుందో... అప్పుడు బ్రహ్మనాడి విస్తరించడం మొదలవుతుంది. ఆ తరువాత ఎలాంటి పరిస్థితులలోనైనా, ఎటువంటి స్థితిలోనైనా, ఎటువంటి జీవన విధానంలోనైనా మీరు సౌకర్యంగా ఉండేలా చేస్తుంది. కుండలినీ జాగృతి ద్వారా ఆత్మ సాక్షాత్కారం పొంది సహజయోగ సాధన చేస్తున్నవారు ఈ స్థితిని సాధించగలరనీ, నిరంతర ధ్యాన సాధన ద్వారా ఈ స్థితిని




సుస్థిరపరుచుకోగలరని శ్రీమాతాజీ నిర్మలాదేవి పలు సందర్భాలలో స్పష్టం చేశారు.

# మనసు ఏం చేస్తోందో గమనిస్తున్నారా?



మనస్సుకు మరో ధోరణి కూడా ఉంది. అది: ప్రతికూలతను అంటిపెట్టుకొని ఉండడం. మన జీవితంలో పది సందర్భాలు, సంఘటనల్లో ఒకటి ప్రతికూలంగా జరిగితే... అనుకూలంగా జరిగినవాటిని మరచిపోతాం. ఆ ఒక్క ప్రతికూలమైన దాని గురించే ఆలోచిస్తూ ఉంటాం.విద్యను, సమాచారాన్ని పొందడానికి మనకు ఎన్నో మార్గాలు ఉన్నాయి. పాఠశాలకు, కళాశాలకు, విశ్వవిద్యాలయానికి వెళ్ళడం ద్వారా, గురువుల ద్వారా విద్యను సంపాదించగలం. వార్తా పత్రికల ద్వారా ఇతర మాధ్యమాల ద్వారా సమాచారం తెలుసుకోగలం. పుస్తకాలను చదవడం ద్వారా విజ్ఞానాన్ని పొందగలం. ఇలా మనకు ఎన్నో మార్గాలు కనిపిస్తాయి. కానీ జ్ఞానం పొందాలంటే ఇలాంటి మార్గాల ద్వారా సాధ్యం కాదు. మన మనసులో ప్రస్తుతం ఏం జరుగుతోందో తెలుసుకోవడమే జ్ఞానం. కానీ మనసు గురించి అవగాహన చేసుకోవడానికి ఇతర మార్గాలేవీ దోహదపడవు.ప్రతి క్షణం మీ మనసు ఏం చేస్తోందో, అక్కడ ఏం జరుగుతోందో మీరు గమనించారా? తరువాత జరగబోయేది ఏమిటో అది ఆలోచిస్తూ ఉంటుంది. అది గతానికి, భవిష్యత్తుకు మధ్య ఊగిలాడుతూ ఉంటుంది. గతంలో జరిగిన దాని గురించి విచారంగా, లేదా కోపంగా ఉంటుంది. లేదా భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతుంది. మనస్సుకు మరో ధోరణి కూడా ఉంది. అది: ప్రతికూలతను అంటిపెట్టుకొని ఉండడం. మన జీవితంలో పది సందర్భాలు, సంఘటనల్లో ఒకటి ప్రతికూలంగా జరిగితే... అనుకూలంగా జరిగినవాటిని మరచిపోతాం. ఆ ఒక్క ప్రతికూలమైన దాని గురించే ఆలోచిస్తూ ఉంటాం. ఈ ధోరణిని మార్చుకోవడమే మీకు మీరు చేసుకోగలిగే పెద్ద సహాయం. ఈ ధోరణి గురించి అర్థం చేసుకోవడం వల్ల మీ జీవితం మరింత సహజంగా, మరింత సరళంగా మారుతుంది. అంతర్గతమైన వికాసం కలుగుతుంది. నిజానికి మనం పుట్టినప్పుడు ఎంతో అమాయకంగా ఉంటాం. పరిణతి చెందుతున్నకొద్దీ, తెలివైనవారిగా మారుతున్న కొద్దీ ఆ అమాయకత్వాన్ని కోల్పోతాం. చివరకు కఠినంగా మారుతాం. దానివల్ల జీవితంలో ఆనందం కోల్పోతాం. ఆ కాఠిన్యాన్ని విడిచిపెట్టండి. అందరిపట్ల, అన్నిటిపట్ల దయగా, ప్రేమగా ఉండండి. అప్పుడు జీవితం మరింత ఆనందదాయకంగా, మరింత సంతృప్తికరంగా, ఆసక్తికరంగా మారుతుంది. ఇదంతా మీ మనసును అవగాహన చేసుకున్నప్పుడు, జరుగుతుంది. అందుకోసం మనసు ఏం చేస్తోందో గమనించాలి. ప్రతికూలమైన విషయాల గురించి ఆలోచించడం మానేయాలి. సానుకూలమైన దృక్పథంతో జీవితాన్ని కొనసాగించాలి. అప్పుడు అంతా ఆనందమే!

# సకల విద్యాప్రదాయిని

సరస్వతీదేవిని 'జ్ఞానం దేహి స్మృతి దేహి విద్యాం విద్యాధి దేవతే ప్రతిష్ఠా, కవితాం దేహి శక్తిం శిష్య ప్రబోధితాకామ్' అని 'బ్రహ్మవైవర్త పురాణం' వర్ణించింది. ''విద్యాధిదేవత అయిన సరస్వతీ దేవి జ్ఞానాన్ని, జ్ఞాపకాన్ని ప్రసాదించే తల్లి. విద్యను, ప్రతిష్ఠను, కవితాశక్తిని ఆమె అనుగ్రహిస్తుంది.సర్వశక్తిమయి అయిన జగదంబను వాక్కు, బుద్ధి, జ్ఞానాల స్వరూపిణిగా భావన చేస్తే... ఆ రూపమే సరస్వతీదేవి. ఆమెను ఆరాధించే గొప్ప పర్వదినం మాఘ శుద్ధ పంచమి. దీనినే 'శ్రీ పంచమి' అని కూడా అంటారు. సరస్వతీదేవిని 'జ్ఞానం దేహి స్మృతి దేహి విద్యాం విద్యాధి దేవతే ప్రతిష్ఠా, కవితాం దేహి శక్తిం శిష్య ప్రబోధితాకామ్' అని 'బ్రహ్మవైవర్త పురాణం' వర్ణించింది. ''విద్యాధిదేవత అయిన సరస్వతీ దేవి జ్ఞానాన్ని, జ్ఞాపకాన్ని ప్రసాదించే తల్లి. విద్యను, ప్రతిష్ఠను, కవితాశక్తిని ఆమె అనుగ్రహిస్తుంది. శిష్యులను జ్ఞానవంతులుగా చేసే శక్తిని సమకూరుస్తుంది'' అని భావం.

ప్రాణశక్తి, జ్ఞాన శక్తి...

ప్రతిభ, మేధ, శ్రద్ధ, స్ఫురణ, సాహిత్య సంగీతాది కళా నైపుణ్యాలు సరస్వతీ గుణాలు. పూర్వం గురువులు 'సరస్వతీ నమస్తుభ్యం' అంటూ ప్రార్థన చేయించిన తరువాత విద్యార్థులకు బోధన ప్రారంభించేవారు. అక్షరాభ్యాసానికి ముందు సరస్వతిని పూజించి, పలక మీద బలపంతో శివ పంచాక్షరిని రాయించే ఆనవాయితీ ఉంది. బ్రహ్మదేవుడు సరస్వతిని ఆరాధించి, జ్ఞానాన్ని పొంది... సృష్టిని ఆరంభించాడని పురాణాలు చెబుతున్నాయి. వాణి, భారతి, వీణాపాణి, విద్యావాచస్పతి, వాగ్దేవి, బుద్ధిధాత్రి, ప్రజ్ఞ... ఇలా ఆమెకు సహస్రాధికంగా పేర్లు ఉన్నాయి. లౌకికమైన విద్యలకు, పారమార్థికమైన బ్రహ్మవిద్యకు అధినేత్రి సరస్వతి. భ్రమ, బుద్ధిమాంద్యం, మతిమరపు, వాక్కులో లోపాలు తదితరాలను సమూలంగా నశింపజేస్తుంది కాబట్టి 'నిశ్శేష జాడ్యాపహా' అని సరస్వతీదేవిని వర్ణించారు. వేదాల్లో సరస్వతీ సూక్తాలు ఉన్నాయి. ప్రాణ శక్తిగా, జ్ఞానశక్తిగా పూర్వులు సరస్వతిని ఆరాధించారు. 'యా బ్రహ్మాచ్యుత శంకరః ప్రభృతిభిః దేవై సదా పూజితా..' సరస్వతీ దేవిని సర్వ దేవతలూ పూజిస్తారు.

నాటి వ్యాసపురి... నేటి బాసర

పురాణ గ్రంథాల ప్రకారం... వాల్మీకి మహర్షి... సరస్వతిని ఉపాసించి రామాయణ మహా కావ్య రచన చేశాడు. ఆ బాటలోనే వ్యాస మునీంద్రుడు కూడా నడచి వేదవిభజన చేశాడు. పురాణాలను ఆవిష్కరించి, మహా భారత, భాగవత, బ్రహ్మసూత్రాది రచనలు చేసి... భారతీయ సంస్కృతికి, సనాతన ధర్మానికి ఆచార్యుడు అయ్యాడు. సరస్వతీ దేవిని సాక్షాత్కరించుకున్న వ్యాసుడు ఆ తల్లి ఆజ్ఞపై పరమ పావన గోదావరీ తీరంలోని వాసర క్షేత్రంలో ఆమెను సైకత మూర్తిగా ప్రతిష్ఠించాడు. ఆ రోజు మాఘ శుద్ధ పంచమి అనీ



'దేవీ భాగవతం' తదితర గ్రంథాలు పేర్కొంటున్నాయి వ్యాసపురిగా ప్రసిద్ధి చెందిన ఆ క్షేత్రం అనంతర కాలంలో 'బాసర'గా ప్రాచుర్యం పొందింది. సరస్వతీ కృపతోనే అపారమైన తత్త్వ విజ్ఞానాన్ని పొందానని చెప్పిన ఆది శంకరులు శృంగేరిలో శారదామాతను ప్రతిష్ఠించి, ఆరాధించారు. యాజ్ఞవల్క్యుడు గురు శాపం కారణంగా అభ్యసించిన విద్యలన్నిటినీ కోల్పోయాడు. సూర్యుడి సూచనల మేరకు సరస్వతిని ఉపాసించి ఆమె కరుణను పొందాడు. మళ్ళీ విద్వాంసుడయ్యాడు.మాఘ శుద్ధ పంచమి రోజున జన్మించిన సరస్వతీ దేవి తెలుపు వర్ణంలో వెలుగులీనుతూ ఉంటుంది. ఆమెకు ఇష్టమైన రంగు తెలుపు. తెల్లని పద్మం ఆమె పీఠం. హంస ఆమె వాహనం. తెల్లని పుష్పాలు ఆమెకు ఇష్టం. తెల్ల రంగు వస్త్రాలతో ఆమెను అలంకరించి, పూజించి, తెల్లని పాయసాన్ని నివేదిస్తే అనుగ్రహిస్తుందని పెద్దలు చెప్పారు. పుస్తక ధారిణి అయిన సరస్వతిని పుస్తక రూపంలోనూ పూజించవచ్చు. గాయత్రిగా, సావిత్రిగా, పరాశక్తిగా శ్రుతులు పేర్కొన్న సరస్వతిని శ్రీపంచమినాడు భక్తితో అర్చిస్తే సర్వ శుభాలు చేకూరుతానేది పెద్దల మాట.

## అంతర పంటల సాగు ద్వారా రైతులు ఆర్థికంగా

# అభివృద్ధి చెందవచ్చు

### కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,(ఫిబ్రవరి 08)





రైతులు ఒకే పంట మీదే ఆధారపడకుండా అంతరపంటల సాగు ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందవచ్చునని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం ములకలపల్లి మండలంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ములకలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మట్టితో తయారుచేసిన ఇటుకలు తో నిర్మించే ప్రహరీ గోడ పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ ప్రహరీ గోడ నిర్మాణానికి స్థానికంగా మట్టితో తయారుచేసిన ఇటుకలను ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పాతూరులో ఈదర మురళి అనే రైతు సాగు చేస్తున్నటువంటి ఫామ్ పౌండ్ లో చేపల పెంపకాన్ని పరిశీలించి, ఇంకా ఫామ్ పాండ్ అభివృద్ధి పరచటానికి మరియు ఏ రకం చేపల పెంపకం ద్వారా ఎక్కువ ఆదాయం చేకూరుతుందో తగు సూచనలు చేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ఒక్క పంట పైనే ఆధారపడకుండా అంతర్ పంటలు,చేపల పెంపకం, మునగ, నాటు కోళ్లు మరియు తేనెటీగల పెంపకం వంటివి సాగు చేయడం ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు. ఈ అంతర పంటల సాగుకు ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా మునగ పంట వేసుకున్న వారికి అన్ని విధాలుగా ప్రోత్సాహకాలు సబ్సిడీలు అందుతాయని , పంట చేనులో ఫారం ఫాండ్లు ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా తీయడం జరుగుతుందని అన్నారు. ఈ ఫారం పాండ్లలో రైతులు చేపల పెంపకం చేసుకుంటే లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. ఈ పర్యటనలో ఎంపీడీవో రేవతి , సంబంధిత అధికారులు , తదితరులు,పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,ఫిబ్రవరి 08, (సాక్ష్యం న్యూస్)

మహర్షి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు తోలేం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు .శనివారం పినపాక మండలంలోని వలస ఆదివాసి గ్రామం పిట్టతోగు గ్రామంలో ఆదివాసుల చదువు కోసం ఏర్పాటుచేసిన శ్రీ సత్య సాయి పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలు, ఇతర విద్యా ఉపయోగిత సామాగ్రిని ఐటీడీఏ ఉద్యోగ రమణ అయినా అందజేశారు. అనంతర శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆదివాసీ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలని ఉద్దేశంతో విద్యా సౌకర్యాలను మెరుగు పరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి అనూష, గ్రామస్తులు సంతోష్, మహేష్, ఎర్రయ్య, బద్రి, జ్యోతి, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.



## మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఫిబ్రవరి 08,( సాక్ష్యం న్యూస్):**

మిర్చి పంటలలో తెగుళ్ళు వచ్చి కనీసం పెట్టుబడి రాక నష్టపోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలనీ బహుజన సమాజ్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు కొండ కౌశిక్ అన్నారు . శనివారం చర్ల మండల పరిధిలోని రాళ్ల గూడెం గ్రామ సమీపంలో గల మిర్చి తోటలను మండల ఇన్చార్చ్ సామల ప్రవీణ్ సూచనల మేరకు ఆయన సందర్శించారు .అనంతరం మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న రైతాంగం ఆయా పంటల పై ఆరుగాలం కష్టం చేసి



లక్షల రూపాయలను వడ్డీలకు అప్పులుతెచ్చి పంటలు పండిస్తూ ఉంటారని ఆయన గుర్తుచేశారు. మిర్చి తోటలు, ఇతర పంటలు రైతు కళ్ళముందే ఎర్ర తెగుళ్లు, ఆకు రాలుట, బొల్లి వైరస్లు, కాయలు సైతం రాలిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో ఎక్కడ చూసినా మిర్చి తోటలో ఎర్ర తెగుళ్ళచోకి పంట చేతికి రాక తెచ్చిన అప్పులు తీర్చ లేక రైతులు భయభ్రాంతులకు గురౌతున్నారని అన్నారు.ప్రతీ పంట మీద నష్టం జరిగిన రైతుని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు

సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని నష్టపోయిన రైతుల్నిపంట నష్టాన్ని అంచనా వేసి వారికి అండగా నిలవాలని కోరారు.లేనియెడల నష్టపోయిన బాధిత రైతాంగాన్ని కాపాడుకునే దిశగా బహుజన్ సామాజ్ పార్టీ ఆధ్వర్యంలో రైతులందరిని పెద్ద ఎత్తున ఐక్యం చేసి ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు బి,కొండయ్య, రవణ,సందీప్, జి, పెంటయ్య, బహుజన సమాజ్ పార్టీ చర్ల మండల కార్యదర్శి నక్కా, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యాన్యువల్ స్పోర్ట్స్

# ముగింపు వేడుకలు

### విజేతలను అభినందించిన ఎస్పీ

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఫిబ్రవరి 08,( సాక్ష్యం న్యూస్ )

మూడు రోజులు పాటు విజయవంతంగా









జరిగిన స్పోర్ట్స్ మీట్లో గెలిచిన విజేతలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అభినందించారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగిన జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్–2025 ముగింపు వేడుకలు హెడ్క్వార్టర్స్లో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం 100 మీటర్స్ పరుగు పందెం ఫైనల్ టగ్ ఆఫ్ వార్ ఫైనల్ మ్యాచ్ లను తిలకించారన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఎంతో ఉత్సాహంగా క్రీడా పోటీలలో పాల్గొని తమ ఆసక్తిని చూపినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఉత్కంఠ భరితంగా సాగిన కొన్ని క్రీడా పోటీలను చూసి సిబ్బంది లోని పోరాట పటిమను గమనించానని తెలిపారు. వయసుతో కూడా సంబంధం లేకుండా కొంతమంది అధికారులు,సిబ్బంది చాలా ఉత్సాహంగా పాల్గొనడం సంతోషదాయకంగా ఉందని తెలిపారు. ఈ స్పోర్ట్స్ మీట్లో విభాగాల వారీగా జరిగిన క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అభినందనలు తెలియజేసి వారికి మెడల్స్ ను అందజేశారు. పోటీ ప్రపంచంలో గెలుపోట ములు సహజమని,క్రీడలలోనే కాదు జీవితంలో కూడా ఎదురయ్యే ఒడిదుడుకులను సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. స్పోర్ట్స్ మీట్ను అద్భుతంగా ఏర్పాటు చేసిన అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సబ్ డివిజన్ల వారీగా క్రీడాకారులు స్పోర్ట్స్ మీట్ ముగింపు పేరెడ్ తో ఎస్పీ గౌరవ వందనాన్ని సమర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని పోలీసు అధికారులు,సిబ్బంది తమ అనందోత్సవాలను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖలోని అన్ని విభాగాలలో పనిచేస్తున్న పోలీసు అధికారులు , సిబ్బంది , తదితరులు, పాల్గొన్నారు.

## అంతర్గత డ్రైనేజీ వ్యవస్థ నిర్మించాలి..

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఫిబ్రవరి 08,(సాక్ష్యం న్యూస్ )**

మణుగూరు మండలం అంబేద్కర్ సెంటర్ నుండి రైల్వే గేట్ వరకు 2వ సైడ్ డ్రైనేజీ కాలువను వెంటనే నిర్మించాలని సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు డిమాండ్ చేశారు . శనివారం మద్దెల పద్మ నివాసంలో పప్పుల అనసూయ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండవ సైడ్ డ్రైనేజ్ నిర్మాణం చేపట్టకపోవడం వలన వర్షాకాలంలో వరద నీరు ఇళ్లల్లో ప్రవహిస్తుందన్నారు. సైడ్ డ్రైనేజీలు పొంగి పొర్లుతున్నాయనీ, దీని కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు .దుర్గంధం కారణంగా ప్రజలు ఇళ్లల్లో ఉండలేకపోతున్నారని అన్నారు .విపరీతంగా దోమలు పెరుగుతున్నాయని, దీని కారణంగా ప్రజలు జ్వరన బారిన పడుతున్నారన్నారు.. వెంటనే రెండవ సైడ్ డ్రై నేజీ కాలువ ,అంతర్గత డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలని డిమాండ్ చేశారు .రోడ్డు విస్తరణలో భాగంగా వన్ వే రవాణా కోసం రోడ్డు మధ్య మార్గంలో తవ్వకాలు చేయడం కారణంగా తీవ్ర ట్రాఫిక్ ఉండడం ,ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి ప్రమాదాల గురవుతున్నాయని వాపోయారు. సంబంధిత అధికారులు దృష్టి సారించి రోడ్డును సక్రమంగా నిర్మించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల్ల వెంకన్న ,మహిళా కార్యదర్శి దొడ్డి నిర్మల ,సీనియర్ నాయకురాలు ఆలవాల కమలమ్మ ,విజయ, కొడిశాల ఐలమ్మ, స్వరూప, తదితరులు, పాల్గొన్నారు.



## చిన్నారి చైత్ర పటేల్ మొదటి జన్మదిన వేడుకలు

### పాల్గొన మంత్రి దనసరి అనసూయ సీతక్క

**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 08 (సాక్ష్యం):**

ములుగు మండలం జాకారం గ్రామానికి చెందిన పత్రిక విలేకరి పిట్టల



మధుసూదన్ కుమారుడి కూతురు మొదటి జన్మదిన వేడుకల్లో రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క . పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ , టీపీసీసీ సభ్యులు మల్లాడి రామ్ రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్,జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ %బూబూ% చైర్మన్ బొక్క సత్తి రెడ్డి జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు పల్లె జైపాల్ రెడ్డి ,గ్రామ కమిటీ అధ్యక్షుడు లాల్ పాషా తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఫిబ్రవరి 08,(సాక్ష్యం న్యూస్)**

ఖమ్మం జిల్లా నెహ్రూ యువ కేంద్ర వారి సహకారంతో కెసిఆర్ నగర్ యూత్ క్లబ్ ప్రెసిడెంట్ బి. మురళీకృష్ణ, సయ్యద్ షారుక్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కొత్తగూడెం జిల్లా గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ మణుగూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్ (షటిల్), 200 మీటర్ రన్నింగ్ పోటీలను నిర్వహించారు. ఈ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు, ప్రిన్సిపాల్ కెప్టెన్ దొడ్డి భద్రయ్య, సీనియర్ కామర్స్ లెక్చరర్ జి. రామ తిరుపతి స్పోర్ట్స్ కిట్టు, మెడల్స్, మెమెంటోస్ సర్టిఫికెట్లు అందజేశారు . ఈ కార్యక్రమానికి సహకరించిన కోచ్ ఎం.నాగిరెడ్డి కి నెహ్రూ యువ కేంద్ర ధన్యవాదాలు తెలిపారు.





## పెట్రోల్ బంకుల్లో అన్యాయాలను అరికట్టాలి

### గౌడిశాల రామనాథం

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఫిబ్రవరి 08,( సాక్ష్యం న్యూస్ )**

పెట్రోల్ బంకుల్లో అన్యాయాలను అరికట్టాలని కాంగ్రెస్ పార్టీ పినపాక మండల అధ్యక్షులు గౌడిశాల రామనాథం డిమాండ్ చేశారు. శనివారం పినపాక మండలం బయ్యారం క్రాస్ రోడ్డులో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొన్ని పెట్రోల్ బంకుల్లో మోసాలు యథేచ్ఛగా సాగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్న వాటిని అరికట్టడంతో అధికార యంత్రాంగం విఫలం అవుతున్నారని ఆరోపించారు. బంకుల్లో తనిఖీలు తూతూమంత్రంగానే కొనసాగుతున్నాయని ఇదే అదునుగా భావించిన కొందరు బంక్ నిర్వాహకులు అధికారులతో లోపాయికారిగా ఒప్పందాలు చేసుకొని ఈ మోసాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. తూనికలు, కొలతల శాఖ అధికారులు ఈ బంకులను విధిగా తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు.లీటర్ పెట్రోల్లో ఏమైనా కోత వేస్తున్నారా? పూర్తి స్థాయిలో పాయింట్లు వస్తున్నాయా? ఎక్కడైనా పాయింట్లు జంప్ అవుతున్నాయా? పెట్రోల్ నాసిరకంగా వస్తుందా? అనేవీ తరచూ పరిశీలించాలని కోరారు. పెట్రోల్ బంకుల్లో తప్పుగా డెన్సిటీ చూపించి అమ్మకాలు చేస్తున్నారని వారు పరిశీలించినట్లుగా తెలిపారు. ఈ విషయంలో అధికారులు నిజా నిజాలు తేల్చి , తప్పుగా డెన్సిటీ చూపించిన బంకులపై చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోడి రెక్కల సాయికుమార్,పినపాక మండల యూత్ ప్రెసిడెంట్ సింహాద్రి ,మనోజ్ ,తదితరులు , పాల్గొన్నారు.



# రైతులను మోసం చేసింది రేవంత్ సర్కార్

## స్టేషన్ ఘనపూర్‌లో కడియం రాక్షస పాలన

## మీడియాతో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, ఫిబ్రవరి 08 ( సాక్ష్యం ) : రేవంత్ రెడ్డి సర్కార్ రైతులను మోసం చేసిందని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాజయ్యలు మండిపడ్డారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య లు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎక్కడ చూసినా నరకయాతన ఎదుర్కొంటున్న ప్రజలు రేవంత్ రెడ్డి సర్కార్ ను తిట్టిన తిట్లు ఏ ప్రభుత్వాన్ని తిట్టలేదు అని పేర్కొన్నారు.రైతులను మోసం చేసింది ఏరేవంత్ సర్కార్. 420 హామీలు ఏమో గాని, రేవంత్ రెడ్డి , మంత్రులు , ఎమ్మెల్యేలు 42 సార్లు ఢిల్లీ యాత్ర చేశారు. కేటీఆర్ పై ఫార్ములా ఈ కేసు , హరీష్ రావు పై ఫోన్ టాపింగ్ కేసులు పెట్టింది రేవంత్ సర్కార్ అని అన్నారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి తుగ్లక్ పాలన చేస్తుంటే , స్టేషన్ ఘనాపూర్ లో కడియం శ్రీహరి రాక్షస పాలన చేస్తున్నాడు అని విమర్శించారు.కూతురు రాజకీయం కోసం పార్టీ మారి చరిత్ర హీనుడైన వ్యక్తి కడియం శ్రీహరి అని శ్రీనివాస్ రెడ్డి దుయ్యబట్టారు.కాంగ్రెస్ పార్టీకి అమ్ముడుపోయి , కడియం శ్రీహరి



ఆత్మాభిమానాన్ని చంపుకున్నాడన్నారు.
రేవంత్ రెడ్డి పై విమర్శలు చేసిన కడియం శ్రీహరి , తిరిగి రేవంత్ రెడ్డి కింద పని చేయడం విడ్డూరం అని, పది సంవత్సరాలు కెసిఆర్ , కేటీఆర్ , హరీష్ రావు , లను పొగిడిన వ్యక్తి కడియం కాదా అన్నారు. రాజకీయాల్లో ఉండాలనుకున్నాం, నీలాగా దిగజారుడు రాజకీయాలు చేయడం మాకు రాదని అన్నారు.
రేవంత్ రెడ్డి మెప్పు కోసమో, కాంగ్రెస్ పెద్దల మెప్పు కోసమో అబద్ధాలు మాట్లాడవద్దు అని హెచ్చరించారు.
రాహుల్ గాంధీ బీజేపీ పార్టీకి సి టీం లాంటి వాడని, కేజ్రీవాల్ ను ఓడించడానికి ముస్లిం వర్గం , సిక్కు వర్గం ఓట్లు చీల్చి బిజెపి గెలవడానికి కారకులయ్యారని తెలిపారు.ఢిల్లీలో రెండవసారి గుండు సున్నా లాగా మిగిలింది కాంగ్రెస్ పార్టీ అని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణతో పాటు , కర్ణాటకలో ఫెయిల్యూర్ అయ్యిందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కేజ్రీవాల్ నెరవేర్చడం లేదు కాబట్టే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారు . బి ఆర్ ఎస్ పార్టీ బి ఫార్మ్ తీసుకొని ఎన్నికల్లో గెలిచి, స్వార్థ రాజకీయాల కోసం కాంగ్రెస్ పార్టీ లో చేరిన కడియం కు చిత్త శుద్ధి లేదని, బి ఆర్ ఎస్ లో ఎమ్మెల్యే గా గెలిచి రాజీనామా చేయకుండా ఇన్ని రోజులు అధికారం చెలయించావు. ఇక నువ్వు రాజీనామా చేయకున్నా ఇప్పుడు బై ఎలక్షన్స్ ఖచ్చితంగా వస్తాయి. తాటికొండ రాజయ్య చేతిలో లక్ష ఓట్ల మెజారిటీ తో ఓటమి పాలు కావడం ఖాయం అని, ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఆ విధంగా సన్నద్ధం అయ్యారని ఎన్నికల్లో టి ఆర్ ఎస్ పార్టీ సత్తా చూపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్, ఆకుల కుమార్, తాటికొండ సురేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుమారన్న మళ్ళీ వచ్చినట్టు ఉంది

### మంత్రి దనసరి అనసూయ సీతక్క

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 08 (సాక్ష్యం): నల్లెల్ల కుమారస్వామి మనవరాలు ఇటీవలే వారం రోజుల క్రితం మగ బిడ్డకు జన్మించింది శనివారం ములుగులోని వారి నివాసంలో చిన్నారిని




ఎత్తుకుని ఆడిస్తూ మంత్రి వర్యులు సీతక్క కాసేపు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ...చిన్నారిని చూస్తే అచ్చం వాళ్ళ తాతయ్య కీ,శే నల్లెల్ల కుమారస్వామి లాగా ఉన్నాడని సంబర పడ్డారు మంత్రి సీతక్క తో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# గో అక్రమ రవాణా..

- నిత్యం పదుల సంఖ్యలో అక్రమ రవాణా
- కబేలాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులు
- పలుమార్లు పట్టుబడిన మారని అక్రమార్కుల తీరు

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 8 (సాక్ష్యం): ములుగు జిల్లా ఏటూరునాగారం చెక్ పోస్ట్ వద్ద తెల్లవారు జామున వాహన తనిఖీలు చేపట్టిన పోలీసులకు చర్ల మండలం నుండి హైదరాబాద్ కు పశువులను తరలిస్తున్న డీసీఎం పట్టుబడింది.డీసీఎంలో





అక్రమంగా తరలిస్తున్న 25 పశువులను స్వాదినం చేసుకున్న పోలీసులు వెటర్నరీ డాక్టర్ తో పరిక్షలు నిర్వహించి భూపాలపల్లి జిల్లా రాంపూర్ గోశాలకు తరలించారు. అనంతరం లారీని సీజ్ చేసి పశువులను అక్రమంగా తరలిస్తున్న డ్రైవర్, క్లీనర్ పై కేసు నమోదు చేసిపశువుల అక్రమ రవాణా, కబేళాలకు తరలిస్తే కఠిన చర్యలుంటాయని ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్ పశువు అక్రమ రవాణా చేసే వారు మానుకోవాలని హెచ్చరించారు.

## అప్పు తీసుకుని బెదిరిస్తున్న జనసేన నేత

### జనసేన నేతపై ఓ మహిళ సెల్ఫీ వీడియో

తిరుపతి,ఫిబ్రవరి8(సాక్ష్యం): తిరుపతి జనసేన ఇన్‌చార్జ్ కిరణ్ రాయల్ అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చిందో మహిళ. తన వద్ద కోటి రూపాయిలకు పైగా అప్పు తీసుకోవడమే కాకుండా తనను బెదిరిస్తున్నాడని లక్ష్మి అనే మహిళ పేర్కొంది. ఈ మేరకు ఓ సెల్ఫీ వీడియో విడుదల చేసింది. తాను అప్పు చేసి నగలు తాకట్టు పెట్టి ఆ మొత్తాన్ని ఇచ్చానని స్పష్టం చేసింది. 'నావద్ద నుంచి తిరుపతి జనసేన ఇన్‌చార్జ్‌గా ఉన్న కిరణ్ రాయలఅనే వ్యక్తి కోటి 20 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. అప్పు తీర్చమని అడిగితే తన పిల్లల్ని చంపుతానని బెదిరిస్తున్నాడు. నేను కూడా అప్పు చేయడమే కాకుండా ఉన్న నగల్ని తాకట్టు పెట్టి ఆ డబ్బును తెచ్చాను. రూ. 30 లక్షలు ఇచ్చేందుకు బాండ్స్, చెక్ రాసిచ్చాడు. నన్ను బెదిరించి, భయపెట్టి వీడియో తీసుకున్నారు. నాకు అప్పులు ఇచ్చిన వాళ్ల వద్ద నుంచి ఒత్తిళ్లు ఎక్కువ అయ్యాయి. నాకు చావే శరణ్యం' అంటూ సెల్ఫీ వీడియో విడుదల చేసింది లక్ష్మి అనే మహిళ. తనకు ఆత్మహత్యే శరణ్యమంటూ ఆవేదన వ్యక్తం చేసింది. కాసేపటికే ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ప్రస్తుతం ఆమెకు తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.

# భీష్మ ఏకాదశితో ఆలయాల్లో విష్ణు సహస్రనామ పారాయణం

విజయవాడ,ఫిబ్రవరి8(సాక్ష్యం): భీష్మ ఏకాదశి పర్వదినాన పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే విష్ణు సహస్రపారాయణాలు చేపట్టారు. ఉదయం నుంచే వైష్ణవాలయాల్లో రద్దీ కనిపించింది. ప్రసిద్ధ ఆలయాలు భక్తులతో రద్దీగా మారాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తణుకులో కొలువైన భూదేవి శ్రీదేవి సమేత శ్రీ కేశవ స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారికి పురాణ కాలం నాటి చరిత్ర ఉంది. త్రిలోక సంచారి అయిన నారదుడు భూలోకంలో సంచారం చేస్తూ ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు స్వామివారిని ప్రతిష్ఠించినట్లు పురాణ కథనం. ఇంతటి విశిష్టత కలిగిన స్వామి వారిని భీష్మ ఏకాదశి పర్వదినాన దర్శించుకుంటే సర్వ శుభాలు జరుగుతాయని, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తులు విశ్వసిస్తారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవస్థానం పాలకవర్గం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తెలంగాణలోని యాదాద్రి, హైదరాబాద్ వెంటకేశ్వర స్వామి ఆలయాల్లో రద్దీ కనిపించింది.

# అవినీతిని సహించేది లేదన్న ఢిల్లీ ప్రజలు

### ఆప్ ఓటమికి అవినీతే కారణమన్న కిషన్ రెడ్డి

### ఢిల్లీలో అవినీతి ఆప్‌ను చీపురుతో ఊడ్చేశారు

### అవినీతికి రాజకీయాల్లో తావు లేదని తేల్చారు

### ఢిల్లీ ఫలితాలపై కేంద్రమంత్రి బండి వ్యాఖ్యలు

హైదరాబాద్,ఫిబ్రవరి8(సాక్ష్యం): అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతామని రాజకీయాల్లోకి వచ్చిన ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్.. చివరికి ఆయనే అవినీతికి చిరునామాగా మారిపోయారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. అవినీతిలో మునిగిన కారణంగానే ఢిల్లీ ప్రజలు తిరస్కరించి ఓడించారని అన్నారు. చివరకు లిక్కర్ స్కామ్‌లో కూడా తేలియాడారని అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతిలో కూరుకుపోతే ఏం జరుగుతుందో ఢిల్లీ ఫలితాలు ఉదాహరణ అని పేర్కొన్నారు. 'కేజ్రీవాల్, సిసోదియా లాంటి నేతలను ఢిల్లీ ప్రజలు ఓడించారు. కాంగ్రెస్ దీనస్థితి చూస్తే అందరికీ జాలి కలుగుతోంది. రాహుల్‌గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌కు ఇది ఎన్నో ఓటమో లెక్కపెట్టాలి. ఢిల్లీలో వరుసగా 3 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ డకౌట్ అయ్యింది. అసలు గెలవాలనే ఆలోచన కాంగ్రెస్‌కు ఎప్పుడూ ఉండదు. మోదీని, భాజపాను ఓడించాలని మాత్రమే రాహుల్‌గాంధీ ఆలోచిస్తారు. రాజ్యాంగం చేతిలో పట్టుకుని తిరగటం కాదు.. రాజ్యాంగ విలువలు పాటించాలి. కేజీవ్రాల్ నాయకత్వంలోనే ఢిల్లీలో లిక్కర్ స్కామ్ జరిగిందని ప్రజలు నమ్మారు. లిక్కర్ స్కామ్‌పై ఢిల్లీ ప్రజలు తీర్పు ఇచ్చారు.. ఇక కోర్టు తీర్పు రావాల్సి ఉంది. ఎన్ని ఉచితాలు ఇస్తామన్నా కేజీవ్రాల్‌ను ప్రజలు నమ్మలేదు. జైలు నుంచే పరిపాలన చేసిన కేజీవ్రాల్ డ్రామాలను ప్రజలు తిప్పికొట్టారు. పదేళ్లుగా అభివృద్ధికి నోచుకోని ఢిల్లీలో ఇకపై అభివృద్ధి జరగనుంది' అని కిషన్‌రెడ్డి అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాకు భారీ విజయాన్ని కట్టబెట్టినందుకు అక్కడి ప్రజలకు ఎంపీ ఈటల రాజేందర్ అభినందనలు తెలిపారు. కేజీవ్రాల్ పాలనలో ఢిల్లీ ప్రజల జీవన ప్రమాణాలు ఏమాత్రం బాగుపడలేదన్నారు. లిక్కర్ స్కామ్‌లో కేజీవ్రాల్ ఇరుక్కుపోయి ఢిల్లీ ప్రజల పరువు తీశారన్నారు. కేజీవ్రాల్ విధానాలను ఢిల్లీ ప్రజలు తిరస్కరించారనే దానికి ఈ ఫలితాలే నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీపైన దేశ ప్రజలకు నమ్మకం లేదన్నారు. మోదీ పాలన వల్లే దేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. రాబోయే కాలంలో తెలంగాణలో కాషాయ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీ ప్రజలు చీపురుతో ఆమ్ ఆద్మీ పార్టీని ఊడ్చేశారని , ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. ప్రజాస్వామ్య బద్ధమైన పాలన ఢిల్లీ ప్రజలు కోరుకున్నారని చెప్పారు. ఇక తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలు గెలవబోతున్నామని అన్నారు. తెలంగాణలో రాబోయేది బిజెపి అధికారమేనని అన్నారు. శనివారం కరీంనగర్‌లో బీజేపీ



పట్టభద్రుల సంకల్పయాత్ర జరిగింది. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఈ యాత్రలో పాల్గొన్నారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. అవినీతి, కుంభకోణాలు, జైలు పార్టీలు తమకు వద్దని ప్రజలు అనుకున్నారని బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఢిల్లీలో కాషాయ జెండా ఎగురుతుందని ముందు నుంచి ఊహించిందేనని అన్నారు. మేధావివర్గం అంతా బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మేధావివర్గం, ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. శాసనసభలో ప్రజా సమస్యలపై ప్రశ్నించేది బీజేపీ ఒక్కటేనని బండి సంజయ్ పేర్కొన్నారు.

# ఢిల్లీ ఫలితాలు మోడీపై నమ్మకానికి నిదర్శనం : పవన్‌కళ్యాణ్

అమరావతి,ఫిబ్రవరి8(సాక్ష్యం): ఢిల్లీ ఫలితాలు ప్రధాని నరేంద్ర మోడీపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తెలిపారు. మోడీ లక్ష్యాలను అందుకోవడంలో ఢిల్లీ పాత్ర కీలకమని ప్రశంసించారు. డిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి ఘన విజయం సాధించడంతో జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి విజయం శుభపరిణామం అని కొనియాడారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారానే అభివృద్ధి సాధ్యమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బిజెపి హామీలను ప్రజలు నమ్మారని, మిత్రపక్ష నాయకులకు అభినందనలు తెలిపారు.

# ఆప్ ఓటమి స్వయంకృతమన్న ఆమ్ ఆద్మీ

### కేజ్రీవాల్అ వినీతే కొంపముంచిందన్న హజారే

ముంబయి,ఫిబ్రవరి8( ): ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై అన్నా హజారే స్పందించారు. అధికార దాహంతోనే మాజీ ముఖ్యమంత్రి కేజీవ్రాల్ హారే ఓడిపోయారని ధ్వజమెత్తారు. కేజీవ్రాల్‌పై అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయన్నారు. లిక్కర్ స్కామ్‌తో కేజీవ్రాల్ అప్రతిష్ఠపాలయ్యారని, అందుకే ఆప్ ను ప్రజలు ఓడించారరని దుయ్యబట్టారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి దూసుకుపోతోంది. ఇప్పటివరకు జరిగిన ఓట్ల లెక్కింపులో బిజెపి మ్యాజిక్ ఫిగర్ 36 దాటింది. ప్రస్తుతం బిజెపి 46స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతుండగా అధికార పార్టీ ఆప్ 24 సీట్లలో ముందంజలో ఉంది. కేజ్రీవాల్‌తో పాటు సిఎం అతిషి కూడా ఓటమి చెందారు. ఈ క్రమంలో సామాజిక కార్యకర్త అన్నా హజారే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమిపై స్పందించారు.




ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తికి మంచి క్యారెక్టర్ ఉండాలని, మంచి ఆలోచనపరులనే ప్రజలు ఎన్నుకుంటారంటూ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పార్టీ ఓటమిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఎప్పటినుంచో ఎన్నికల విషయంపై కేజ్రీవాల్ ను హెచ్చరించినా, వాటిని పెడచెవిన పెట్టారని.. దాని ఫలితమే ఇదన్నారు అన్నా హజారే. ఎన్నికల్లో పోటీ చేయడంపై పలుమార్లు హెచ్చరించాను. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థికి మంచి వ్యక్తిత్వంతో పాటు, మంచి ఆలోచనలు ఉండాలని నేను భావిస్తాను. వ్యక్తికి సంబంధించిన క్లీన్ ఇమేజ్ ఉండాలి. లేకపోతే ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఆప్ నేతలు అవినీతి ఆరోపణల్లో చిక్కుకుని జైలుకు వెళ్లారు. ఇలాంటివి ఉండకూడదని చాలా కాలం నుంచి చెబుతున్నాను. ఆప్ నేతలు లిక్కర్ స్కామ్, అనివీతి ఆరోపణలలో చిక్కుకున్నారు. వాటి ఫలితంగా అరవింద్ కేజీవ్రాల్ ఇమేజ్ దెబ్బతింది. అందువల్లే ఆప్ నేతలకు, కేజీవ్రాల్‌కు ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు వస్తున్నాయని అన్నారు. ప్రజలకు సేవ చేయడం భగవంతుడికి సేవచేయడమేనని, అలాంటి భావన లేకుంటే ఏ పార్టీ కూడా రాణించదని అన్నారు.

# ఇలా మీలో మీరే కొట్టుకుంటూ ఉండండి

### అప్పుడు కూటమి ఏర్పాటు అవసరమేముంది

### ఢిల్లీ ఫలితాల తీరుపై కాశ్ఈమర్ సిఎం ఓమర్ అబ్దుల్లా

### ఆప్, కాంగ్రెస్‌ల తీరుపై అసహనం



శ్రీనగర్,ఫిబ్రవరి8 : దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగానే ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్‌ను దాటి దూసుకుపోతోంది. అధికార ఆమ్‌ఆద్మ ఓడిపోగా, కాంగ్రెస్ పార్టీ ఖాతా కూడా తెరవలేదు. దీనిపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్పందిస్తూ ఆప్, కాంగ్రెస్‌లకు చురకలు అంటించారు. దిల్లీలో బలం ఉన్న ఆప్‌కు కాంగ్రెస్ సహకరించలేదని, అందువల్లే ఎన్నికల ఫలితాల్లో వెనకబడిపోతున్నారని మండిపడ్డారు. ఇంకా మీలో మీరే కొట్టుకుంటూ ఉండండి అంటూ వారి తీరుపై అసహనం వ్యక్తంచేశారు. ఢిల్లీ ఎన్నికల విషయంలో 'ఇండియా' కూటమిలో భాగమైన కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ పార్టీల మధ్య విభేదాలు తలెత్తాయి. దాంతో ఇరుపార్టీలు వేరువేరుగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించాయి. అంతేకాకుండా ఎన్నికల ప్రచారాల సమయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆప్‌పై పలు ఆరోపణలు చేశారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఇండియా కూటమికి ప్రాముఖ్యం తగ్గిపోయిందంటూ ఆప్ సహా కూటమి నేతలు అసహనం వ్యక్తంచేశారు. దీనివల్ల ఆగ్రహానికి గురైన ఒమర్‌అబ్దుల్లా కలసికట్టుగా లేకపోతే కూటమికి ముగింపు పలకాలంటూ వ్యాఖ్యానించారు. కేంద్రంలోని ఎన్డీయే సర్కారును గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి ఇండియా కూటమిగా ఏర్పడ్డాయి. ఎన్నికల సమయంలో స్థానిక పార్టీలు బలంగా ఉన్న ప్రాంతాల్లో కాంగ్రెస్ పోటీ చేయకుండా వారికే అవకాశం ఇవ్వాలనే ఒప్పందంతో ఈ కూటమి ఏర్పడింది. కాగా ఆప్ అధికారంలో ఉన్న దిల్లీలో తమకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అయితే అప్పటికే జరిగిన లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పరాజయాన్ని ఎదుర్కోవడంతో ఆప్ దానికి అంగీకరించలేదు. దీంతో రెండు కూటమి పార్టీలు ఒంటరి పోరుకు సిద్ధమయ్యాయి. ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం పేలవమైన పనితీరుపై ప్రతిపక్ష వర్గాల మధ్య మేధోమథనం తీవ్రమైంది. ఇండియా అలయన్స్‌లో ముఖ్యమైన భాగస్వామి అయిన నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ నేత, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఢిల్లీ ఫలితాలపై సోషల్ మీడియా వేదికగా పోస్ట్‌ను పంచుకున్నారు. రామాయణాన్ని షేర్ చేసిన ఒమర్ అబ్దుల్లా, 'మీలో మీరు మరింత పోరాడండి' అని రాశారు. దీని ద్వారా, ఎన్నికల సమయంలో ఇండియా అలయన్స్‌లో స్పష్టంగా కనిపించిన విభేదాలపై ఆయన వ్యంగ్య వ్యాఖ్య చేశారు. ఇంకా కొట్లాడుకోండి, ఇంకా దారుణ ఫలితాలు చూస్తారంటూ ఒమర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఢిల్లీ ఫలితాలపై స్పందిస్తూ.. రామాయణం వీడియోని షేర్ చేశారు ఒమర్ అబ్దుల్లా..ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రారంభ ట్రెండ్స్‌లో, భారతీయ జనతా పార్టీ మెజారిటీ సాధిస్తున్నట్లు కనిపిస్తోంది.
అదే సమయంలో, ఆమ్ ఆద్మీ పార్టీ బీజేపీ నుంచి గట్టి

## వివాహ వేడుకల్లో పాల్గొన్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి

నారాయణఖేడ్, సాక్ష్యం న్యూస్:

హైదరాబాద్ పట్టణంలోని కొంపల్లి లో జస్టిస్ విజయ సేన కుమార్తె



మరియు చంద్రశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి సెక్రటరీ కుమారుని వివాహానికి హాజరైన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

## ఢిల్లీలో వికసించిన కమలం

**రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా వికసించనున్న కమలం.**

**వినుకొల్లు చక్రవర్తి ఏటూర్ నాగారం మండల అధ్యక్షుడు**

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 08 (సాక్ష్యం):



ములుగు జిల్లా ఏటూర్ నాగారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు మండల అధ్యక్షుడు వినుకొల్లు చక్రవర్తి మాట్లాడుతూ ఢిల్లీలో అత్యధిక మెజార్టీతో భారతీయ జనతా పార్టీని గెలిపించిన ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా బిజెపి వస్తుందని తెలిపారు ప్రస్తుత తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కి ఢిల్లీలో ఒక సీటు కూడా రాకపోవడం ఆ పార్టీపై ప్రజలకు ఉన్న అసహనం తెలంగాణలో ఇచ్చిన ఆరు పథకాలలో ఏ ఒక్క పథకం కూడా సామాన్యునికి అందకపోవడం సిగ్గుచేటు గ్రామసభల పేరుతో ప్రజలను స్థానిక ఎన్నికల కోసం మభ్యపెట్టారు తెలంగాణల ప్రజలు అలసిపోయా రు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు అని తెలిపారు.

## మానవత్వం చాటుకున్న పోలీస్ కానిస్టేబుల్ అజయ్

**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 08 (సాక్ష్యం)**




ములుగు జిల్లా కన్నాయి గూడెం మండలంలో ముకునూర్ (తుపాకులగూడెం) కు చెందిన మహిళ అనారోగ్యం తో ఏటూరునాగారం హాస్పిటల్ రావటం జరిగింది. వైద్యులు పరీక్ష లు నిర్వహించి రక్తం చాలా తక్కువగా ఉంది అని వెంటనే రక్తం ఎక్కించుకోవాలని సూచించారు. ఈ విషయం తెలుసుకున్న ఏటూరునాగారం పోలీస్ కానిస్టేబుల్ అజయ్ ఏ పాజిటివ్ రక్తదానం చేసి ప్రాణదాత అయ్యారు. ఆపదలో ఉన్న మహిళకు రక్తదానం చేసిన అజయ్ ని ఏటూరునాగారం ఎస్ఐ తాజొద్దిన్. అభినందించారు

## పేరూరు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఏటూరునాగారం ఏఎస్పి

**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 8 (సాక్ష్యం)**

ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్ ను శనివారం ఏటూరునాగారం ఏఎస్పి శివ ఉపాధ్యాయ ఐపీఎస్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు సంబంధించిన అన్ని రికార్డ్స్ ను వెంకటాపురం సీఐ





బండారి కుమార్ అందించగా పరిశీలించారు. ప్రస్తుతం పోలీస్ స్టేషన్ లో పాటిస్తున్న 5-%ా% ఇంప్లిమెంటేషన్ ఎప్పుడు ఇలాగే కొనసాగించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిఆర్పీఫ్ క్యాంపు లోని అన్ని గార్డులను తనిఖీ చేసి తగు జాగ్రత్తల సూచించారు. సిఆర్పీఫ్ డి. ఎస్. పి, సిబ్బంది తో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో కొత్తగా నిర్మిస్తున్న సెక్యూరిటీ పెన్సింగ్ గురించి తగు సూచనలు ఇచ్చారు. పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జి.కృష్ణప్రసాద్ స్టేషన్ పరిధిలోని పూర్తి సమాచారాన్ని పోలీసు ఉన్నతాధికారికి వివరించారు. గంజాయి, గుడుంబా, కోడిపందాలు, పేకాట, మరియు అటవీ జంతువుల వేట తదితరాల గురించి ఆరా తీశారు. విద్యుత్ తీగలు అమర్చి అడవి జంతువులను వేటాడే వేటగాళ్ళను ఉపేక్షించరాదని వారి పైన కేసులు నమోదు చేసి కఠిన శిక్షలు పడేలా చూడాలని ఏఎస్పీ ఆదేశించారు. అలాగే మావోయిస్టుల కదలికల పైన ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలి పోలీసు అధికారులనూ ఆదేశించారు

# నకిలీ విత్తనాలపై చర్యలు శూన్యం.?

- 45 రోజులకే ఈనుతున్న వరి పంట
- రైతు కళ్ళల్లో కన్నీళ్లే తక్కువ
- లబోదిబో పొమ్మంటున్న రైతులు
- వరి పొలాలను నామమాత్రంగా
- పరిశీలన చేస్తున్న అధికారులు
- షాపులపై చర్యలు కరువు
- రైతులు వరి పంటను సమయానికి
- వెయ్యలేదని చెబుతున్న అధికారులు

కోదాడ ఫిబ్రవరి 8 (సాక్ష్యం):

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా నకిలీ విత్తనాలు అమ్ముతున్న షాపుల పై చర్యలు తీసుకోకుండా రైతులు వరి పంటను సమయానికి వేయలేదని శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.45 రోజులకే వరి పంట ఈనుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు.కౌలు రైతు కళ్ళల్లో కన్నీళ్లే మిగిలాయంటూ లబోదిబో మొత్తుకుంటున్నారు. అయితే ఈమధ్య కాలంలోనే వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో కోదాడ నియోజవర్గంలో ఉన్న మండలాల్లో వరి పొలాలను తనిఖీలు నిర్వహించారు. కాగా అనంతగిరి మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామానికి చెందిన పొనుగోటి ధనమూర్తి తాను వరి పంట వేయటకు భవాని ఫర్టిలైజర్ షాప్ లో 10 బ్యాగుల విత్తనాలు తీసుకోవడం జరిగింది. అవి తీసుకున్న 45 రోజులకే వరి నారు ఈనడంతో ఆగ్రహానికి గురైన రైతు వ్యవసాయ అధికారులను సంప్రదించారు. అధికారులు షాప్ యజమానిపై చర్యలు తీసుకోకుండా రైతులకే సమాధానాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చెందారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి నకిలీ విత్తనాల షాపులపై తగిన చర్యలు తీసుకోవాలని రైతులు,కౌలు రైతులు కోరుతున్నారు.



# 16 కోట్లతో కొండాయి బ్రిడ్జి నిర్మాణం

**కొండాయి బ్రిడ్జి శాశ్వతంగా దృఢంగా ఉండాలని నిర్మాణ పనులకు నిధులు**

**కేటాయించడంలో అదనపు సమయం పట్టింది**

**త్వరలో టెండర్ ప్రక్రియ ప్రారంభం కానున్నది**

**నిధులు మంజూరు చేయించినందుకు మంత్రి సీతక్క కి ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపిన కొండాయి గ్రామస్తులు ప్రజలు కాంగ్రెస్ నాయకులు**

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఏటూరునాగారం**

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 08 (సాక్ష్యం)

కొండాయి గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి దనసరి



అనసూయ సీతక్క కి కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలియజేసినారు మొదటగా 9 కోట్ల 50 లక్షల రూపాయలతో కొండాయి బ్రిడ్జిని మంజూరు చేయగా అట్టి బ్రిడ్జికి ఎస్టిమేషన్లో డబ్బులు సరిపోకపోవడంతో సీఎం రేవంత్ రెడ్డి తో మంత్రులందరితో మాట్లాడి వారిని ఒప్పించి మరల 12 కోట్లకు పెంచి మంజూరు చేయించారు.ఇంజనీరులు మరల పరిశోధన చేసి అట్టి బ్రిడ్జిని 16 కోట్లకు ఎస్టిమేషన్ తయారు చేసి ఇచ్చినారు అలా శాశ్వతంగా బ్రిడ్జి నిర్మాణం ఉండాలని 16 కోట్లను మంజూరు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి,మంత్రులకు, మంత్రి సీతక్క కి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసినారు.

త్వరలోనే బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని వివిధ గ్రామస్తులు కోరినారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి ఖలీల్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, పి ఎస్ ఎస్ వైస్ చైర్మన్ చెన్నూరు బాలరాజు, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నరసింహారావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షుడు ఎండి రియాజ్, టౌన్ అధ్యక్షుడు ఎండి సులేమాన్, గ్రామ కమిటీ అధ్యక్షులు కుక్కల రాములు, తిప్పనపల్లి రవీందర్, నాగార్జున్, పరికి ప్రసాద్, గ్రామ కమిటీ అధ్యక్షులు కావేరి మొండయ్య, మాజీ వార్డ్ మెంబర్ కొండ గొర్ల నరసింహులు,డోంగిరి ప్రకాష్, వావిలాల సుదర్శన్, రాజు, మాదరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పేసా చట్టానికి తూట్లు

- గ్రావెల్ దందాను అడ్డుకునేది ఏవరు
- ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతర అధికారులు-గిరిజనేతర కాంట్రాక్టర్లదే దందా
- వినతిపత్రం ఇచ్చిన స్పందించని వాజేడు తహసీల్దార్
- అక్రమ మొర్రం తొలకాలపై జిల్లా కలెక్టర్ స్పందించాలి
- రాష్ట్ర అధ్యక్షుడు దబ్బకట్ల.సుమన్

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 08 (సాక్ష్యం):



ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రానికి కూతవేటు దూరంలో తహసీల్దార్ కార్యాలయానికి సరిగ్గా 300మీటర్ల దూరంలో ఏజెన్సీ హక్కులు చట్టాలు అయిన పేసా చట్టాన్నీ నీరుగారుస్తూ ప్రభుత్వ భుములలో ఉన్న మొర్రంని ఏటూరునాగారం పట్టా క్వారీకోసం అక్రమంగా భారీ వాహనాల ద్వారా తొలకలు జరుపుతున్నా ఏజెన్సీ ప్రాంతంలో హక్కులు చట్టాలను కుని చేస్తున్నా వాటిని కాపడవాల్సిన స్థానిక తహశీల్దార్ ఏమాత్రం స్పందించకుండా ఉ ఒడటం ఇది ఎంత వరకు సమంజసమని అన్నారు.

ఏజెన్సీ ప్రాంతంలో పేసా గ్రామ సభ జరిగిన తర్వాతనే ఇసుక మొర్రం తొలకలు జరపాలని రాజ్యాంగ నిబంధనలు ఉన్నప్పటికి చట్టాలను అక్రమార్కుల చుట్టాలుగా మల్చుకొని అక్రమంగా తొలకాలు జరుపుతున్నా సదరు వ్యక్తుల మీద విచారణ జరిపి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వెంటనే తొలకాలను నిలుపుదల చేయాలని ఆదివాసీ లిబరేషన్ ఫోర్స్.రాష్ట్ర అధ్యక్షుడు దబ్బకట్ల.సుమన్ డిమాండ్ చేశారు.%+ూ%.03 మైనింగ్ ప్రకారం పట్టా భూములలో ఇసుక తొలకాలు జరుపుతే మరల వ్యవసాయానికి అనుకూలంగా ఉంటేనే అనుమతులు ఇవ్వాలని %+ూ%.03లోని నిబంధన(7)తెలియజేస్తున్నప్పటికి ఏటూరునాగారం .మానస పల్లి పట్టా భూముల పేరుతో ఇసుక అక్రమ తొలకపు అనుమతులు ఇచ్చిన అగ్రికల్చర్ అధికారి మీద జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని అన్నారు.అధికారులు చర్యలు తీసుకొని పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపట్టాక తప్పదని ప్రభుత్వ అధికారులను హెచ్చరించారు

## సంబరాలు చేసుకున్నా బీజేపీ నాయకులు

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 8 (సాక్ష్యం):

ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రం లో బీజేపీ మండలపార్టీ అధ్యక్షులు వినుకొల్లా చక్రవర్తి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు ఈ కార్యమానికి ముఖ్య అతితీగా హాజరైనా బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత



మాట్లాడుతూ కెసిఆర్ కేటీఆర్ కవిత రావు తో లిక్కర్ మాపియా లో కలిసి అవినీతి అక్రమాలకు పాల్పడినందుకే ఆరోజు లిక్కర్ మాపియా నాయకులు నాడు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పారు నేడు లిక్కర్ మాపియా నాయకునికి ఢిల్లీ ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు ఇప్పటికైనా రాజకీయాలు చెయ్యడానికి రావడం మంచిదే కానీ దోపిడీ చెయ్యడానికి కాకుండా ప్రజలకు సేవ చెయ్యడానికి వస్తే ప్రజలు ఎప్పుడు గుర్తు చేస్తూనే ఉంటారని అన్నారు ఈ సంబరాలలో బీజేపీ మాజీ అధ్యక్షులు గాడిచార్ల రాజశేఖర్ మండల ప్రధాన కార్యదర్శి గద్దల ప్రణయ్ మాజీ ఎంపీటీసి ఎర్రల ఎల్లయ్య యువమోర్చ అధ్యక్షులు రాఖేష్ కన్నాయిగూడెం మండల ప్రధానకార్యదర్శి కుమ్మరి సత్యం యువమోర్చ అధ్యక్షులు జనగాం ఆనంద్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలి

**స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమన్వయం తో పని చేయాలి**

**10 యేండ్లు పాలించిన కేసీఆర్ తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిండు**

**రైతును రాజు చేయాలన్న లక్ష్యం తో కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ చేసింది**

**రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క**

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 8 (సాక్ష్యం):

ములుగు మండలం లోని ఇంచేర్ల ఎంఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ అధ్యక్షతన నిర్వహించిన ములుగు, వెంకటాపూర్ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం అమ లు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు

ముఖ్యమంత్రి రేవంతరెడ్డి అభివృద్ధి, సంక్షేమంతో పాటు పేదల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందన్నారు నేను మంత్రి అయిన నాటి నుండి ఇప్పటి వరకు ములుగు నియోజక వర్గం లో సుమారు 30 కోట్ల సీడీఎఫ్ నిధులతో దళిత గిరిజన వాడల్లో సిసి రోడ్స్ డ్రైనేజీలు కల్వర్టు లు మంజూరు చెయ్యడం జరిగిందని అదే విధంగా ములుగు నూతన బస్ స్టాండ్ ఏటూరు నాగారం లో బస్ డిపో కు నిధులు 80 కోట్ల రూపాయలతో టూరిజం డెవలప్మెంట్ పంచాయితీ రాజ్ శాఖ నుండి బిటి రోడ్లకు సుమారుగా 310 కోట్ల రూపాయలు



కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందని ఇలా అనేక రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అని నాయకులకు కార్యకర్తలకు మధ్యలో విభేదాలుంటే నా దృష్టికి తీసుకురావాలిని సీతక్క అన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల మధ్యలో ఉండాలి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల మధ్యలోకి తీసుకెళ్లాలి మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉండాలి గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి కానీ ఎక్కడా మాట్లాడకూడదు పార్టీ కోసం పనిచేసిన వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీట్ చేయడం కోసం అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలి పార్టీ కోసం కష్టపడే వారికే స్థానిక సంస్థలలో టికెట్లు ఇవ్వడం జరుగుతుంది అని రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. భూమి లేని రైతు కూలీలను అధ్వానంగా చూశారని, రూ.కోట్లు ఉన్న ఆసాములకు మాత్రం రైతు బంధు సాయం ఇచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదల అభ్యున్నతికి దృష్టిలో పెట్టుకుని కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తుండటంతో బీఆర్ఎస్ నేతలకు కడుపు మంటగా ఉన్నట్లుందని మంత్రి వర్యులు సీతక్క అన్నారుఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## 10న చంద్రబాబు అధ్యక్షతన బ్యాంకర్ల సమావేశం

### విజన్ డాక్యుమెంట్ తదితర అంశాలపై చర్చ

అమరావతి,ఫిబ్రవరి8(సాక్ష్యం): ఏపీ ప్రజలకు ప్రభుత్వ పథకాలు, రుణాలు అందించి వారికి అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. దీనిలో భాగంగానే ఈ నెల 10వ తేదీన సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం జరుగనున్నది. 229, 230 వ బ్యాంకర్ల సమావేశాలను ఒకేసారి నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా గత ఏడాది అక్టోబరు 17 తేదీన ఎస్ఎల్ బీసీ సమావేశం జరిగింది. ఎల్లుండి జరగబోయే సమావేశంలో వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలు, పీ4 విధానం అమలు అంశాలపై ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది.ప్రాథమిక రంగానికి రుణాల వితరణ, ఎంఎస్ఎంఈలకు ఆర్థిక సహకారం, వార్షిక రుణ ప్రణాళికలపై సమీక్ష, 228 వ బ్యాంకర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, యాక్షన్ టేకెన్ రిపోర్టు పైన ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది. టిడ్కో ఇళ్లు, డ్వాక్రా రుణాలు, ముద్రా రుణాలు, స్టాండప్ ఇండియా, పీఎం స్వానిధి లాంటి కేంద్ర పథకాలపైనా సమీక్షించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ నెట్వర్క్ డిజిటల్ జిల్లాల అంశంపైనా ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది. ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఇతర శాఖల మంత్రులు.. ఉన్నతాధికారులు హాజరు కానున్నారు.

## మోడీపై విశ్వాసం మరోమారు రుజువైంది

### ఢిల్లీ ఫలితాలపై పవన్ కళ్యాణ్ వ్యాఖ్య

అమరావతి,ఫిబ్రవరి8(సాక్ష్యం): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయాన్ని అందుకోవడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ఢిల్లీలో బీజేపీ విజయంపై స్పందించిన జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై విశ్వాసం మరోమారు రుజువైందన్నారు.. 2047 నాటికి మన దేశం అభివృద్ధి చెందిన దేశంగా నిలిచేలా నరేంద్ర మోడీ చిత్తశుద్ధితో పరిపాలన సాగిస్తున్నారు.

సంక్షేమాన్ని విస్మరించని అభివృద్ధి కార్యక్రమాలతో దేశ ఆర్థిక వ్యవస్థకు జవసత్వాలు ఇస్తున్నారు. నరేంద్ర మోడీ నిర్దేశిరచిన లక్ష్యాన్ని అందుకోవడంలో దేశ రాజధాని ఢిల్లీ పాత్ర అత్యంత కీలకంగా పేర్కొన్నారు.. ఈ తరుణంలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కూటమి ఘన విజయం సాధించడం స్వాగతించదగ్గ పరిణామం అన్నారు పవన్ కల్యాణ్.. డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా దేశ రాజధానిలో సమ్మిళిత అభివృద్ధి, సంక్షేమం క్షేత్ర స్థాయికి చేరతాయి. ఢిల్లీ అభివృద్ధికి, దేశ రాజధానిలోని ప్రజల శ్రేయస్సు, సంక్షేమం కోసం వికసిత సంకల్ప్ పత్రం ద్వారా బీజేపీ ఇచ్చిన హామీలు ప్రజల మెప్పు పొందాయి. నరేంద్ర మోడీపై ఢిల్లీ ప్రజలు ఉంచిన విశ్వాసానికి ప్రతీక అక్కడి ఘన విజయం. ఆర్థిక అవకతవకలకు ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాల అమలు, పరిపాలన సాగుతాయని అక్కడి ప్రజలు విశ్వసించారు. కేంద్ర హోం శాఖామాత్యులు అమిత్ షా.. దేశ రాజధాని ప్రజల ఆకాంక్షలు అర్థం చేసుకొన్నారు. ఆయన రాజకీయ అనుభవం, చాతుర్యం సత్ఫలితాలను ఇచ్చాయి. కేంద్ర ఆరోగ్య శాఖామాత్యులు, బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా.. కూటమిని ముందుకు తీసుకువెళ్లడంలో సఫలీకృతులయ్యారని పేర్కొన్నారు.. ఇక, ఢిల్లీ శాసన సభ ఎన్నికల్లో విజయానికి మూల కారకులైన ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా, జేపీ నడ్డా, బీజేపీ, దాని మిత్ర పక్ష నాయకులకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ.. జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఓ ప్రకటన విడుదల చేశారు..

## అన్నిరంగాల్లో కూటమి ప్రభుత్వం విఫలం

### ఎపి అవినాశ్ రెడ్డి ఘాటు విమర్శలు

వైఎస్ఆర్ కడప,ఫిబ్రవరి8(సాక్ష్యం): కూటమి ప్రభుత్వం అన్ని విధాలా విఫలం అవుతోందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. శనివారం వైఎస్సార్ జిల్లా జెడ్పీ మీటింగ్ అనంతరం అవినాష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ' రైతులకు రూ.20 వేలు ఇస్తామన్నారు. ఇంతవరకు ఇచ్చింది లేదు. మా అధినేత వైఎస్ జగన్ 9 గంటల విద్యుత్ సరఫరా ఇస్తే దాన్ని 7 గంటలకు కుదించేందుకు ప్రయత్నిస్తున్నారు. అదే జరిగితే రో÷-లడెక్కుతాం.రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ లేదు. పంటల బీమా లేదు. కనీసం బీమా ప్రీమియం కూడా రైతులే కట్టుకోవాల్సి వస్తోంది. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ దరఖాస్తులు వేలల్లో పెండింగులో ఉన్నాయి. వాటినీ మంజూరు చేయడం లేదు. గతంలో ఉన్న పథకాలూ అమలు చేయడం లేదు. గొప్పలు చెప్పుకున్న సూపర్ సిక్స్ అమలు అంతకన్నా లేదు. కానీ ఈ 9 నెలల్లో రూ.1.40 లక్షల కోట్లు అప్పు మాత్రం తెచ్చారు..ఎక్కడ ఖర్చు చేశారో తెలియదు. చంద్రబాబు అనుభవం ఉన్న ఆర్థిక వేత్త అని చెప్పుకుంటారు. ఆయన కచ్చితంగా సూపర్ సిక్స్ అమలు చేసి తీరాల్సిందే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసే ఆనాడు హామీలు ఇచ్చారు కదా. హామీలు అమలు చేయాల్సిన బాధ్యత వారిదే. ఆనాడు అలవిగాని హామీలు ఇచ్చి..ఓటరు దేవుడా అంటూ దండాలు పెట్టి ఇప్పుడు ఘోరంగా మోసం చేస్తున్నారు. ' అని అన్నారు.

## ఢిల్లీ ఫలితాలు అవినీతి నేతలకు కనువిప్పు

### ప్రచారంలో పాల్గొన్న చంద్రబాబుకు సత్యకుమార్ అభినందనలు

అమరావతి,ఫిబ్రవరి8(సాక్ష్యం): దేశ రాజధాని ఢిల్లీలో కమలం వికసించింది.. బీజేపీ తిరుగులేని విజయాన్ని అందుకోవడంతో ఎన్నికల ప్రచారంలో కీలకంగా వ్యవహరించినవారికి, ప్రచారంలో పాల్గొన్నవారికి ఆ పార్టీ నేతలు ధన్యవాదాలు తెలుపుతున్నారు .. ఢిల్లీలో బీజేపీ విజయంపై స్పందించిన ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్.. ప్రధాని నరేంద్ర మోడీ పట్ల ప్రజలకు ఉన్న అచంచల విశ్వాసానికి నిదర్శనంగా అభివర్ణించారు.. ఎన్నికల్లో ప్రచారం చేసి ఈ విజయంలో ముఖ్య పాత్ర పోషించిన ఏపీ సీఎం చంద్రబాబుకి ధన్యవాదాలు తెలిపారు. ఢిల్లీ ఎన్నికల్లో అరవింద్ కేజ్రీవాల్‌తో సహా ఆప్ పార్టీ ముఖ్యనాయకుల్ని ఓడించి ప్రజాధనాన్ని దోచుకునే వారిని క్షమించబోమని ఢిల్లీ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు.. అభివృద్ధి, సంక్షేమానికి అందలం ఎక్కించి, అవినీతి, అబద్ధాలకు ఢిల్లీ ప్రజలు గుణపాఠం నేర్పారన్నారు.. ఇక, కాంగ్రెస్ సమాధిపై ఢిల్లీ ప్రజలు మరో రాయిని పేర్చారు అంటూ ఎద్దేవా చేశారు సత్యకుమార్.. బీజేపీకి పట్టం కట్టి దేశ రాజధానిని ఒక వికసిత్ ఢిల్లీగా తీర్చి దిద్దడానికి బాటలు వేసుకున్నారు.. ఢిల్లీ ప్రజలకు, కార్యకర్తలకు, ముఖ్యంగా ఈ సారి బీజేపీని ఆదరించిన దక్షిణ రాష్ట్రాల ప్రజలకు ధన్యవాదాలు.. గెలుపొందిన వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు అంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ మేరకు చంద్రబాబుకు కూడా ఆయన అభినందనలు తెలిపారు.

## ఏపీ ప్రభుత్వం మరో నిర్ణయం

### మహానాడు రోడ్డు పేరును యథాయధంగా కొనసాగించాలని నిర్ణయం

అమరావతి,ఫిబ్రవరి8(సాక్ష్యం): మహానాడు రోడ్డు పేరును యథాతథంగా ఉంచాలంటూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో దేవినేని అవినాష్ ప్రోద్బలంతో మహానాడు రోడ్డు పేరును దేవినేని రాజశేఖర్ రెడ్డి పేరుగా మార్చారు. మహానాడు పేరు కొనసాగించాలంటూ స్థానికుల నుంచి పెద్దఎత్తులో విజ్ఞప్తులు ప్రభుత్వానికి వచ్చాయి. స్థానికుల విజ్ఞప్తితో పాటు రోడ్డు చరిత్రను వివరిస్తూ మున్సిపల్ కమిషనర్‌కు విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు లేఖ రాశారు. ఈ లేఖపై స్పందించి రికార్డును పరిశీలించి, సమగ్ర నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి మున్సిపల్ కమిషనర్ నివేదించారు. కౌన్సిల్ తీర్మానం వివాదాస్పదంగా ఉండటంతో ఆ తీర్మానాన్ని రద్దు చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# విస్తృత జనజాగృతితో నవోదయానికి కృషిచేద్దాం

### ఎ.కొండూరు కిడ్నీ వ్యాధి ప్రభావిత ప్రాంతాల్లో అవగాహన

### సమన్వయ శాఖల అధికారులతో ప్రత్యేక బృందం ఏర్పాటు

### ప్రచార సామగ్రితోపాటు డిజిటల్ మెటీరియల్ రూపొందించాలి

### సీకేడీ నివారణ, నియంత్రణ సమన్వయ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,ఫిబ్రవరి8(సాక్ష్యం): ఎ.కొండూరు కిడ్నీ వ్యాధుల ప్రభావిత ప్రాంతాల్లో వైద్య ఆరోగ్యశాఖ.. వివిధ శాఖల సమన్వయంతో విస్తృత జనజాగృతి కార్యక్రమాలు నిర్వహించాలని, కార్యక్రమాల నిర్వహణ, పర్యవేక్షణకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.

నివారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన ఎ.కొండూరు కిడ్నీ వ్యాధి ప్రభావిత ప్రాంతాల్లో నివారణ, నియంత్రణ పరంగా భవిష్యత్తు కార్యాచరణపై సమన్వయ సమావేశం జరిగింది. క్రానిక్ కిడ్నీ డిసీజ్ (సీకేడీ) కేసులపై ఈ ఏడాది జనవరి 18న జీజీహెచ్‌లో స్పెషలిస్టు వైద్యులతో పాటు గ్రామీణ నీటి సరఫరా, డా. ఎన్‌టీఆర్ వైద్య సేవ, వ్యవసాయం, డ్రగ్ కంట్రోల్, ఎక్సైజ్, కాలుష్య నియంత్రణ తదితర శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో చర్చించిన అంశాలు, వచ్చిన సూచనలపై తాజా సమావేశంలో చర్చించి, ఇకపై చేయాల్సిన పనులపై మార్గనిర్దేశనర చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీల్చే గాలిలో యురేనియం, కాడ్మియం, ఆర్సెనిక్ తదితర ఆనవాళ్లు ఏమైనా ఉన్నాయా? అనేదాన్ని నిర్ధారించేందుకు 20 రోజుల్లోగా పరీక్షలు నిర్వహించాలని కాలుష్య నియంత్రణ అధికారులను ఆదేశించారు.

వ్యవసాయ శాఖ ద్వారా నెఫ్రో టాక్సిక్ మెటల్‌కు సంబంధించి సాయిల్ పరీక్షలు నిర్వహించాలన్నారు. ఇప్పటికే గ్రామీణ నీటి సరఫరా శాఖ ఒకవైపు సురక్షిత తాగునీటిని అందిస్తూనే మరోవైపు భూగర్భ జలాల నమూనాలను భార, హానికర మూలకాలపై ఐసీఎంఆర్, ఏఎన్‌జీఆర్‌యూ ల్యాబ్స్‌లో నిర్వహించిన పరీక్షల ఫలితాలు సాధారణంగా ఉన్నందున ఇళ్ల ఆవరణల్లోని నీటి వనరుల నమూనాలను కూడా పరీక్షించాలని సూచించారు. ఒకవైపు శాస్త్రీయ శోధనలు నిర్వహిస్తూనే ఈలోపు 3,600 గృహాలున్న 15 తండాలతో పాటు తండాయేతర ప్రాంతాల్లోనూ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఎక్సైజ్ శాఖ ఇప్పటికే నవోదయం ద్వారా వివిధ కార్యక్రమాలు చేపడుతోందని.. వీటిని విస్తరించాల్సిన అవసరముందన్నారు. కాపుసారాకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయడం, విచ్చలవిడిగా పెయిన్ కిల్లర్స్, యాంటీ బయాటిక్స్ వంటివి వాడకుండా చూడటం తదితరాలపై ప్రచార సామగ్రిని, డిజిటల్ కంటెంట్‌నూ రూపొందించాలని ఆదేశించారు. వినూత్నంగా కళాజాత ప్రదర్శనలు ఏర్పాటుచేయాలన్నారు. అదేవిధంగా నెఫ్రాలజిస్టు, డయాలసిస్ సేవలు నిరాంటకంగా షెడ్యూల్ ప్రకారం కొనసాగేలా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డీసీహెచ్ఎస్ డా. బీసీకే నాయక్, అసోసియేట్ ప్రొఫెసర్ కె.శ్రీనివాస్, జీజీహెచ్ నెఫ్రాలజీ విభాగాధిపతి సీహెచ్ నాగేశ్వరరావు, డా. ఎన్‌టీఆర్ వైద్య సేవ సమన్వయకర్త డా. జె.సుమన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ విద్యాసాగర్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పి.శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి బీచ్‌లో అక్రమంగా నిర్మాణాలు

### హైకోర్టు ఆదేశాలతో జిఎంసి అధికారుల సర్వే

విశాఖపట్నం,ఫిబ్రవరి8(సాక్ష్యం):

సీఆర్‌జడ్ నిబంధనలకు విరుద్ధంగా భీమిలి బీచ్‌లో నిర్మాణాలు చేపట్టారని హైకోర్టులో పిటిషన్ దాఖలు కాగా, దీని విచారణ చేసిన కోర్టు విచారణకు ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలతో భీమిలి బీచ్‌లో జీవీఎంసీ అధికారులు శనివారం సర్వే చేపట్టారు. సీఆర్‌జడ్, ఆర్‌డీవో, పీసీబీ, మున్సిపల్ అధికారులు సర్వేలో పాల్గొన్నారు. విశాఖ జిల్లా భీమిలి తీర ప్రాంతంలో కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సీఆర్‌జడ్) పరిధి ఎంతో సర్వే చేయాలని, అక్రమ నిర్మాణాలుంటే కూల్చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఈ వ్యవహారంపై వారంలో నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది. విశాఖ జిల్లాలో సీఆర్‌జడ్ పరిధిని తేల్చి, అందులో అక్రమ నిర్మాణాలను కూల్చడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒక శాఖ అధికారులు మరొక శాఖపై బాధ్యతను నెట్టుకుంటూ అలసత్వం ప్రదర్శిస్తున్నారని, ఇకనైనా మేల్కొనాలని ఘాటుగా వ్యాఖ్యానించింది. సీఆర్‌జడ్ పరిధిని తేల్చడానికి ఇబ్బందేంటని సూటిగా ప్రశ్నించింది. ఏపీ కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఏపీసీజడ్ఎంఏ), జీవీఎంసీ కమిషనర్, విశాఖ జిల్లా కలెక్టర్‌తో కమిటీని ఏర్పాటు చేసింది.నిబద్ధత గల అధికారుల బృందంతో సర్వే చేయించాలని కమిటీకి స్పష్టం చేసింది. ప్రస్తుతం సర్వేను భీమిలికి పరిమితం చేస్తున్నామని, తర్వాత భీమిలి నుంచి విశాఖలోని ఆర్‌కే బీచ్ వరకు సర్వే చేయిస్తామని తేల్చి చెప్పింది. నివేదిక ఇవ్వడంలో విఫలమైతే తదుపరి విచారణకు హాజరుకావాలని కమిటీ సభ్యులను ఆదేశించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో అధికార యంత్రాంగంలో కదలిక వచ్చింది.

భీమిలి బీచ్ వద్ద సముద్రానికి అతి సమీపంలో సీఆర్‌జడ్ నిబంధనలకు విరుద్ధంగా వైకాపా మాజీ నేత విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి



కాంక్రీట్ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని జనసేన కార్పొరేటర్ పీఎల్‌వీఎన్ మూర్తి యాదవ్ గతంలో హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. భీమునిపట్నం (భీమిలి) సీఆర్‌జడ్ జోన్ పరిధిలో శాశ్వత రెస్టోబార్ల ఏర్పాటుతో తాబేళ్ల ఉనికికి ప్రమాదం పొంచి ఉందంటూ గ్రామాభివృద్ధి సేవా సంఘం అధ్యక్షుడు గంటా నూకరాజు మరో పిల్ వేశారు. ఈ వ్యాజ్యాలపై విచారణ జరిపిన హైకోర్టు.. సీఆర్‌జడ్ పరిధి నిర్ణయించి, అక్రమ నిర్మాణాలు ఉంటే కూల్చివేయాలని ఆదేశించింది.

## విద్యార్థి బంగారు భవితకు ప్రాథమిక విద్యే పునాది

### పాఠశాల విద్యలో 1, 2 తరగతులు చాలా కీలకమైనవి

### ఆహ్లాదకర వాతావరణాన్ని ఉపాధ్యాయులు పెంపొందించాలి

### ఫౌండేషనల్ లిటరసీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,ఫిబ్రవరి8(సాక్ష్యం): పాఠశాల విద్యలో 1, 2 తరగతులు చాలా కీలకమైనవని.. విద్యార్థి బంగారు భవితకు ప్రాథమిక విద్యే పునాదని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులు.. చిన్నారులకు సమగ్ర నైపుణ్యాలను అందించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ప్రాథమిక విద్యను బలోపేతం చేయడంలో భాగంగా విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నగరంలోని మేరీస్ స్టెల్లా కాలేజీలో జరుగుతున్న ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ లక్ష్మీశ పరిశీలించారు. 5వ బ్యాచ్‌గా 418 మంది ఉపాధ్యాయులకు ఈ నెల 3న శిక్షణ ప్రారంభం కాగా శనివారం చివరిరోజు కార్యక్రమానికి కలెక్టర్ హాజరై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయులే చిన్నారులకు రోల్ మోడల్స్ అని.. విద్యా నైపుణ్యాలతో పాటు ఉన్నత విలువలు, సత్ప్రవర్తన, క్రమశిక్షణనూ పెంపొందించేలా, ఎలాంటి భయం లేకుండా సందేహాలపై ప్రశ్నలు అడిగి, నివృత్తి చేసుకునేలా తరగతి గదిలో ఆహ్లాదకర వాతావరణాన్ని ఏర్పరచాలన్నారు. పేదరికం అడ్డంకులను తొలగించుకుంటూ బాగా



చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగిన మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని చిన్నారులు రోజువారీ అభ్యసన కార్యక్రమాల్లో కొత్త ఉత్సాహంతో పాల్గొనేలా చూడాలని సూచించారు. మూడో తరగతి పూర్తిచేసే నాటికి నిర్దిష్ట స్థాయిలో చిన్నారులు చదవడం, రాయడం, గణిత సామర్థ్యాలను పెంపొందింపజేయాలనే ప్రధాన లక్ష్యంతో అత్యున్నత ప్రమాణాలతో ఉపాధ్యాయులకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఆరంభ దశలో చిన్నారుల సమగ్రాభివృద్ధికి దోహదం చేసే తరగతిగది ప్రణాళికల రూపకల్పనకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో డీఈవో యూవీ సుబ్బారావు, సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ అభివృద్ధి కోసం బీజేపీకి పట్టంకట్టిన ప్రజలు

### కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

అమరావతి,ఫిబ్రవరి8(సాక్ష్యం): ఢిల్లీ అభివృద్ధి కోసం ప్రజలు ప్రధాని మోదీకి పట్టంకట్టారని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. సంక్షేమం, తాయిలాలతో ప్రజలను మభ్యపెట్టాలని కేజ్రీవాల్ చూశారని విమర్శించారు. ప్రజల్లో స్పష్టమైన మార్పు తాము ప్రచారం చేసినప్పుడే కనిపించిందని అన్నారు. ఢిల్లీలో వెహికల్ పొల్యూషన్‌తో పాటు



పొలిటికల్ పొల్యూషన్ ఉందని అన్నారు. బీజేపీ గెలుపుతో పొలిటికల్, వెహికల్ పొల్యూషన్ పోతాయని చెప్పారు. సీఎం చంద్రబాబు, తాను ఢిల్లీ ఎన్నికల్లో ప్రచారం చేసిన చోట బీజేపీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలిచారని గుర్తుచేశారు. ఎన్నికల్లో ఓడిపోయిన వారు ఏం మాట్లాడాలనేది ముందుగానే నిర్ణయించుకుంటారని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్‌ను కోరుకున్నారని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీ మాటలు ప్రజలు విశ్వసించడం లేదన్నారు. ఢిల్లీ ప్రజలు మార్పు కోరుకున్నారని అన్నారు. కేజ్రీవాల్ ఢిల్లీ ప్రజలకు తాగునీరు, సరైన రోడ్లు కూడా ఇవ్వలేకపోయారని మండిపడ్డారు. కేజ్రీవాల్ మంచి చేస్తారని రెండుసార్లు గెలిపిస్తే అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నారని చెప్పారు. నీతి నిజాయితీతో రాజకీయం చేస్తానని గెలిచిన కేజ్రీవాల్ ఆ విధంగా చేయలేకపోయారని .. అందుకే ప్రజలు ఆప్‌ను ఘోరంగా ఓడించారని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

**27 ఏళ్ల తరువాత బీజేపీ అధికారంలోకి వచ్చింది: అడ్డూరి శ్రీరామ్**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడంతో ఏపీ కమలం నేతలు సంబురాలు చేసుకుంటున్నారు. బీజేపీ ఏపీ కార్యాలయంలో ఆనందోత్సవాలు మిన్నంటాయి. ఢిల్లీ గడ్డ బీజేపీ అడ్డా అనే నినాదాలతో బాణసంచా కాల్చి, బీజేపీ నాయకులు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ నేత అడ్డూరి శ్రీరామ్ మీడియాతో మాట్లాడారు. 27 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఢిల్లీలో బీజేపీ అధికారం చేపట్టిందని గుర్తుచేశారు. అవినీతి, అక్రమాల ఆరోపణలు ఎదుర్కోవటంతో ఆమ్ ఆద్మీ పార్టీని ప్రజలు తిప్పి కొట్టారని అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఢిల్లీలో అధికారంలో ఉన్నా అవినీతి పార్టీలను ప్రజలు తరిమి కొట్టారని చెప్పారు. రానున్న రోజుల్లో దక్షిణాది రాష్ట్రాల్లో కూడా బీజేపీకి ప్రజలు అధికారం ఇస్తారని తెలిపారు. ఢిల్లీలో బీజేపీకి అధికారం కట్టబెట్టిన ప్రజలకు అడ్డూరి శ్రీరామ్ ధన్యవాదాలు తెలిపారు.

**అవినీతే ఆప్ కొంప ముంచింది: శివన్నారాయణ**

బీజేపీకి అన్నివర్గాల నుంచి ఆదరణ లభించిందని ఏపీ బీజేపీ అధికార ప్రతినిధి శివన్నారాయణ తెలిపారు. అవినీతి అంతం అంటూ అధికారంలోకి ఆమ్ ఆద్మీ పార్టీ వచ్చిందని.. కానీ ఆ అవినీతిలోనే కేజ్రీవాల్ కూరుకుపోయారని విమర్శించారు. యమున నది కాలుష్యం అంటూ బీజేపీపై విమర్శలు చేశారని.. కానీ ప్రజలు మాత్రం బీజేపీ భారతదేశం విలువలు పెంచిన పార్టీ అని తెలుసుకున్నారని అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ సాధారణ పార్టీ అని చెప్పి... ఇక్కడ జగన్ ఏ విధంగా ప్యాలెస్‌లు కట్టుకున్నారో... ఢిల్లీలో కేజ్రీవాల్ కూడా అదే విధంగా వ్యవహరించారని ఆరోపించారు. అందుకే ఆప్‌ను ప్రజలు తిప్పి కొట్టారని శివన్నారాయణ పేర్కొన్నారు.

## శాసన మండలి ఎన్నిక నుంచి పారిపోయిన వైసీపీ

### ఏపీ ఫైబర్‌నెట్ కార్పొరేషన్ చైర్మన్ జీవీ రెడ్డి

అమరావతి,ఫిబ్రవరి8(సాక్ష్యం): రాష్ట్రంలో జరుగుతున్న శాసన మండలి ఎన్నికల బరి నుంచి వైసీపీ ఎందుకు తప్పుకుందో సమాధానం చెప్పాలని ఏపీ ఫైబర్‌నెట్ కార్పొరేషన్ చైర్మన్ జీవీ రెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా గుంటూరు జిల్లా మాచర్ల టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం వైసీపీ ఈవీఎంలపై ఆరోపణలు చేసిందని, ఇప్పుడు శాసనసమండలి ఎన్నికలు బ్యాలట్ పేపర్లో జరుగుతాయని, కనుక వైసీపీ తాను చేసిన ఆరోపణలు నిరూపించుకునేందుకు ఇది చక్కటి అవకాశం కదా అని అన్నారు. కానీ, ఇప్పుడు ఎన్నికల బరి నుంచి తప్పుకోవడంతో వారు చేసిన ఆరోపణలు నిరాధారమైనవిగా రుజువైందని చెప్పారు. రాష్ట్రాన్ని జగన్ ఆర్థికంగా పాతాళానికి తొక్కేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం 9 నెలల కాలంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలోని ఆర్థిక సమస్యల దృష్ట్యా ఇచ్చిన హామీలు అమలులో కాస్త ఆలస్యం కావొచ్చు గానీ అమలు చేయబోమని చెప్పడం లేదని ఆయన స్పష్టం చేశారు. వైసీపీ మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి రాజధాని ఏదో తెలియని గందరగోళంలో ప్రజలు బతికారని, నేడు సగర్వంగా రాష్ట్ర నడిబొడ్డున ఉన్న అమరావతి రాజధాని అని ప్రజలు తలెత్తుకు తిరిగేలా చేశామని చెప్పారు. రాష్ట్రంలో ప్రాంతాల వారీగా రెచ్చగొట్టేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని జీవీ రెడ్డి ఆరోపించారు. కూటమి నేతల మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. కృష్ణా, గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించుకోవాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు.

## కువైట్ వేధింపులు తాళలేకపోతున్నా.. రక్షించాలని మంత్రికి వేడుకోలు

అమరావతి,ఫిబ్రవరి8(సాక్ష్యం):

ఉపాధి కోసం కువైట్ వెళ్లి పని ప్రదేశంలో తాను పడుతున్న ఇబ్బందులను బాధితురాలు తెలిపింది. బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశం కువైట్‌కు వెళ్లిన ఓ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది 'నన్ను చాలా ఇబ్బందులు పెడుతున్నారు.. కాపాడండి' అంటూ వీడియోలో వాపోయింది. చాలీచాలని జీతాలతో బతుకుభారంగా మారిన కొందరు సగటు జీవుల కష్టాల కడలి నుంచి గట్టెక్కడానికి ఎడారి దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో మోసపోతున్నారు. ఇబ్బందుల్లో ఉన్నామంటూ బాధితులు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తున్నారు. తాజాగా కోనసీమ జిల్లాకు చెందిన మహిళ వీడియో అందరినీ కదిలిస్తోంది. బతుకుదెరువునకు కువైట్ వెళ్లిన ఓ మహిళకు అగచాట్లు తప్పలేదు. తనను ఓ గదిలో బంధించి చిత్రహింసలు పెడుతున్నారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. తన ఏజెంట్ తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని తెలిపింది. తనను కువైట్ తీసుకెళ్లిన ఏజెంట్ పెట్టే బాధలు భరించలేక స్వదేశానికి రప్పించేలా ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ , మంత్రి నారా లోకేశ్ చర్యలు తీసుకోవాలని వేడుకుంటూ ఆ మహిళ వీడియో విడుదల చేసింది. కోనసీమ జిల్లా మండపేటకు చెందిన అమ్ములు ఆరు నెలల క్రితం ఓ ఏజెంట్ ద్వారా కువైట్‌కు వెళ్లింది. అక్కడ ఇళ్లలో పని చేసేందుకు ఓ ఏజెంట్ బాధితురాలని నియమించాడు. అక్కడ ఇళ్లలో పరిమితికి మించి పనులు చెప్పడంతో బాధిత మహిళ ఆ పనులు చేయలేకపోయింది. పనిలో నుంచి తీసేసి రూ.2 లక్షలు కట్టే వరకు వదిలేది లేదని ఆ ఏజెంట్ గదిలో బంధించాడు. తన పరిస్థితిని వివరిస్తూ కాకినాడ జిల్లా ఉప్పాడలోని తన కోడలు దుర్గకు ఆ మహిళ వీడియో పంపించింది. ఈ వీడియో చూసిన వారు బంధుమిత్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత మహిళను స్వదేశానికి తీసుకు వచ్చేలా ఏపీ ప్రభుత్వం



చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వెళ్తున్న తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ఏజెంట్ల చేతిలో మోసపోతున్నారు. మరికొందరేమో పని ప్రదేశంలో తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఉపాధి పేరుతో ఆయా దేశాలకు తీసుకెళ్లిన తర్వాత పని ఇప్పించకపోవడం, లేదా ఎవరూ చేయలేని అతికష్టమైన పనులను అప్పగిస్తూ బాధితులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో మోసపోతున్న ఘటనలు ఇటీవల కాలంలో ఎక్కువ అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు కువైట్, మస్కట్, సౌదీ వెళ్లి అక్కడ మోసపోయి.. దేశం కాని దేశంలో ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా, ఉపాధికోసం కువైట్‌కు వెళ్లి.. అక్కడ నరకయాతన అనుభవిస్తోన్న కొంతమంది బాధితులను ఏపీ ప్రభుత్వం క్షేమంగా స్వదేశానికి తీసుకొచ్చింది. అలాగే కోనసీమ జిల్లా మండపేటకు చెందిన అమ్ములు అనే మహిళ కూడా పనిచేసే చోట తాను ఎదుర్కొంటున్న ఇబ్బందులను వీడియో ద్వారా వివరించింది. స్వస్థలానికి సురక్షితంగా తీసుకురావాలని వీడియోలో వేడుకుంది. కాగా, ఇటీవల తెలుగు రాష్ట్రాలకు చెందిన బాధితులు ఎడారిలో తమ కష్టాలను వివరిస్తూ రక్షించాలని వేడుకున్న ఘటనలు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే.



# ఒత్తిడితోనే రోహిత్ విఫలమవుతున్నాడు

**రోహిత్ ఫామ్ పై సంజయ్ మంజ్రేకర్ ఆందోళన**

**భారత వన్డే, టెస్టు కెప్టెన్ రోహిత్ శర్మ బ్యాటింగ్ పరంగా బ్యాడ్ ఫేజ్ నడుస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది ద్వితీయార్థం నుంచి తను సరిగ్గా రాణించిందే లేదు. బంగ్లాదేశ్ తో టెస్టు సిరీస్ నుంచి మొదలు పెడితే, న్యూజిలాండ్ సిరీస్, ఆస్ట్రేలియా టూర్ లో మూడు టెస్టుల్లో తను ఘోరంగా విఫలమయ్యాడు. ఒకనొక దశలో కెప్టెన్ అయినా కూడా అతడిని పక్కన పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఇక ఈనెల నుంచి మొదలైన ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్ లో సత్తా చాటుతాడనుకుంటే రెండు పరుగులకే తొలి మ్యాచ్ లో ఔటై విమర్శల పాలు అయ్యాడు.**

రోహిత్ ఫామ్ పై మాజీ క్రికెటర్, కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ ఆందోళన వ్యక్తం చేశాడు. రోహిత్ ఫామ్ ఇలాగే సాగితే కష్టమేనని తేల్చి చెప్పాడు. మిగతా ఫార్మాట్లతో పోలిస్తే వన్డే ఫార్మాట్లో క్రికెటర్లు తమ ఫామ్ ను దొరకబుచ్చుకోవచ్చనేది విశ్లేషకుల వాదన. కావలినంత టైమ్ ఉండటంతో పాటు ఫీల్డింగ్ రిస్ట్రిక్షన్ల మూలంగా కూడా బ్యాటర్లు చెలరేగడానికి అవకాశముంటుంది. ఇక రోహిత్ ఫామ్ పై మంజ్రేకర్ మాట్లాడుతూ.. అతను ఎదుర్కొంటున్న పరిస్థితి ప్రతి క్రికెటర్ ఒకనొక దశలో ఫేస్ చేయాల్సిందేనని పేర్కొన్నాడు. తాను కూడా గతంలో ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొన్నానని పేర్కొన్నాడు. హిట్ మ్యాన్ ప్రస్తుతం ఒత్తిడిలో ఉండటం వల్లనే అలా ఔట్ అవుతున్నాడని వ్యాఖ్యానించాడు. అయితే సాధ్యమైనంత త్వరగా రోహిత్ గాడిలో పడాలని సూచించాడు. టాప్ త్రీలో, అది కూడా ఓపెనర్ గా ఆడుతున్నప్పుడు బాగా రాణించాలన్న ఒత్తిడి ఉంటుందని, దాన్ని ఎలా అధిగమించాలో రోహిత్ కు తెలుసని వ్యాఖ్యానించాడు. మరోవైపు ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్, ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో రోహిత్ గాడిన పడకపోతే తన కెరీర్ కే ముప్పు వచ్చే పరిస్థితి ఉందని వ్యాఖ్యానించాడు. రోకో ద్వయంగా పేరుగాంచిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల ఫామ్ పై గత కొంతకాలంగా విమర్శలు చెలరేగుతున్నాయి. బ్యాట్ తో సత్తా చాటకుండా, జట్టుకు భారంగా మారరని, రిటైర్మెంట్ పై త్వరగా ఏదో ఒకటి తేల్చాలని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. వీళ్ల కారణంగా యంగ్ ప్లేయర్లకు అవకాశాలు రాకుండా పోతున్నాయని పేర్కొన్నారు. ఏదేమైనా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి ముందు ఇంగ్లాండ్ వన్డే సిరీస్ సువర్ణావకాశంగా లభించింది. అయితే తొలి వన్డే ఇద్దరికి ఉపయోగపడలేదు. ఈ మ్యాచ్ లో మోకాల్లో స్వెల్లింగ్ కారణంగా కోహ్లీ దూరమైతే, కేవలం రెండు పరుగులు మాత్రమే చేసిన రోహిత్ విఫలమయ్యాడు. తను ఫామ్ లో ఉన్నప్పుడు అలవోకగా షాట్లు ఆడే బంతులకే తను ఔటవుతున్నాడు. సాధ్యమైనంత త్వరగా ఈ బలహీతను రోహిత్ అధిగమించాల్సి ఉంటుంది. వన్డే సిరీస్ లోనే రోకో ద్వయం ఫామ్ లోకి వస్తే, రాబోయే మెగాటోర్నీలో భారత్ మరింత శక్తివంతంగా మారతుంది. ఇక వన్డే సిరీస్ లో రెండో మ్యాచ్ ఆదివారం అంటే ఈనెల 9న కటక్ లో జరుగుతుంది. మెగాటోర్నీ ఈనెల 19 నుంచి పాక్ లో స్టార్ట్ అవుతుండగా, 20 నుంచి భారత్ మ్యాచ్ లు దుబాయ్ లో జరుగుతాయి.

# సచిన్ రికార్డ్‌పై రోహిత్ గురి

టీమ్ఇండియా కెప్టెన్ మరో అరుదైన రికార్డ్‌కు చేరువయ్యాడు. ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌లో ఆడుతున్న రోహిత్, క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్ రికార్డ్ బ్రేక్ చేసే అవకాశం ఉంది. అతడు మరో 50 పరుగులు చేస్తే, అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో భారత ఓపెనర్‌గా నిలుస్తాడు. ఇప్పటివరకు రోహిత్ శర్మ 342 మ్యాచ్‌ల్లో ఓపెనర్‌గా బరిలోకి దిగి 45.22 సగటుతో 15,285 పరుగులు చేశాడు. కాగా, ఈ లిస్ట్‌లో వీరేంద్ర సెహ్వాగ్ (16,119 పరుగులు) టాప్‌లో ఉన్నాడు. సచిన్ (15,335 రన్స్) రెండో స్థానంలో నిలిచాడు. ఇంగ్లాండ్‌తో మిగిలిన రెండు వన్డేల్లో రోహిత్ 50 రన్స్ చేస్తే సచిన్‌ను అధిగమిస్తాడు. ఓవరాల్‌గా ఈ జాబితాలో శ్రీలంక మాజీ క్రికెటర్ సనత్ జయసూర్య (19,298 పరుగులు) అగ్రస్థానంలో ఉన్నాడు.

## భారత్‌ను ఓడించడమే పాకిస్థాన్ జట్టు అసలు కర్తవ్యం

### పాకిస్థాన్ ప్రధాని షెహ్‌బాజ్ షరీఫ్

ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో విజేతగా నిలవడం కంటే భారత్‌ను ఓడించడమే తమ జట్టు అసలు కర్తవ్యమని పాకిస్థాన్ ప్రధాని షెహ్‌బాజ్ షరీఫ్ అన్నారు. ఈ విషయంతో యావత్ దేశం తమ జట్టుకు అండగా నిలుస్తోందని తెలిపారు. అప్‌కమింగ్ ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్, పాకిస్థాన్ జట్లు ఫిబ్రవరి 23న తలపడనుంది. లండన్ వేదికగా జరిగిన గత ఎడిషన్ ఫైనల్లో భారత్‌ను ఓడించి పాకిస్థాన్ విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. ఆ తర్వాత కరోనా, వన్డే, టీ20 ప్రపంచకప్ టోర్నీలతో ఐసీసీ.. ఛాంపియన్స్ ట్రోఫీని నిర్వహించలేదు. 8 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో పాకిస్థాన్ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి



ఆతిథ్యం ఇస్తోంది. పాకిస్థాన్ వెళ్లేందుకు భారత్ ససేమిరా అనడంతో ఇరు దేశాల క్రికెట్ బోర్డుల పరస్పర అంగీకారంతో ఛాంపియన్స్ ట్రోఫీని హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేందుకు పాకిస్థాన్ ఒప్పుకుంది. దాంతో భారత్ మ్యాచ్‌లన్నీ దుబాయ్ వేదికగా జరగనున్నాయి. ఈ టోర్నీ కోసం భారీగా ఖర్చు చేసిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు.. స్టేడియాలను పునరుద్ధరించింది. శనివారం లాహోర్‌లోని గడ్డాఫి స్టేడియాన్ని పాకిస్థాన్ ప్రధాని షెహ్‌బాజ్ షరీఫ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత్-పాక్ మ్యాచ్‌ను ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'మాకు మంచి జట్టు ఉంది.

# గిల్‌క్రిస్ట్ రికార్డును అధిగమించిన అలెక్స్ క్యారీ

**ఆసియా గడ్డపై అత్యధిక పరుగులు చేసిన ఆసీస్ కీపర్‌గా రికార్డు**



ఆస్ట్రేలియా వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ టెస్ట్ క్రికెట్‌లో కొత్త రికార్డు నెలకొల్పాడు. ఆసియా గడ్డపై టెస్ట్ మ్యాచ్‌లో అత్యధిక పరుగులు చేసిన తొలి ఆసీస్ వికెట్ కీపర్గా నిలిచాడు. శ్రీలంకతో గాలే వేదికగా జరిగిన రెండో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో 156 పరుగులు చేసి, ఆడమ్ గిల్‌క్రిస్ట్ 2004లో శ్రీలంకపై చేసిన 144 పరుగుల రికార్డును అధిగమించాడు. అలెక్స్ క్యారీ 156 పరుగులతో ఆసియా గడ్డపై 150ం పరుగులు చేసిన నాన్-ఆసియా బ్యాటర్ల జాబితాలో చోటు సంపాదించాడు. ఈ జాబితాలో ఆండీ ఫ్లవర్ (232, 183), ఏబీ డివిలియర్స్ (164), టాటెండా టైబు (153), క్లైడ్ వాల్‌కట్ (152), వారెన్ లీస్ (152)లిలి లాంటి దిగ్గజాలు ఉన్నారు. ఈ ఇన్నింగ్స్‌లో క్యారీతో పాటు కెప్టెన్ స్టీవ్ స్మిత్ (131) కూడా సెంచరీ సాధించడంతో, ఆస్ట్రేలియా 414 పరుగుల భారీ స్కోర్ చేసింది. మొదటి ఇన్నింగ్స్‌లో 257 పరుగులకు ఆలౌట్ అయిన శ్రీలంకపై ఆసీస్ 157 పరుగుల ఆధిక్యం సాధించింది. ప్రభాత్ జయసూరియా ఐదు వికెట్లు (5/151) తీయగా, నిషన్ పీరిస్ మూడు, రమేశ్ మెండీస్ రెండు వికెట్లు తీశారు. శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌లో 128 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది. మాథ్యూ కుహ్నేమన్ మూడు, నాథన్ లయన్ రెండు వికెట్లు తీసి శ్రీలంకను కష్టాల్లో నెట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో కుశాల్ మెండిస్ (85) తప్ప అందరూ విఫలమయ్యారులి. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్, కుహ్నేమన్, లయన్ మూడేసి వికెట్లు తీయగా, ట్రావిస్ హెడ్ ఒక వికెట్ తీశాడు. అలెక్స్ క్యారీ ఆసియా గడ్డపై టెస్ట్ సెంచరీ చేసిన రెండో ఆస్ట్రేలియా కీపర్-బ్యాటర్. ఇంతకుముందు ఆడమ్ గిల్‌క్రిస్ట్ నాలుగు సెంచరీలు సాధించాడు. 33 ఏళ్ల క్యారీ తన గత టెస్ట్ మ్యాచ్‌లలో స్పిన్ బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో ఇబ్బంది పడ్డాడు, కానీ ఈసారి తన తొలి టెస్ట్ సెంచరీని ఆసియా గడ్డపై సాధించాడు. 91/3 ఉన్నప్పుడు, స్టీవ్ స్మిత్‌తో కలిసి క్యారీ 259 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. ఈ ద్వయం నిలబడి ఆస్ట్రేలియాకు తిరిగి గెలుపు అవకాశాలు తీసుకొచ్చింది. శ్రీలంక స్పిన్నర్లు విఫలమవ్వడంతో, ఆసీస్ భారీ ఆధిక్యం సాధించింది. శ్రీలంకకు ఈ మ్యాచ్‌లో తిరిగి విజయ అవకాశాలు తక్కువ. బ్యాట్స్‌మెన్ మెరుగైన ప్రదర్శన చేయకపోతే, ఆస్ట్రేలియా ఈ సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసే అవకాశం ఉంది.


# నాగపూర్ వన్డేకు ఇంగ్లాండ్ తుది జట్టు ప్రకటన

### జట్టులో చేరనున్న వెటరన్ స్టార్ జో రూట్

టీ20ల మాదిరిగానే మ్యాచ్ కు ఒకరోజు ముందే తుది జట్టును ప్రకటించే ఆనవాయితీని ఇంగ్లాండ్ జట్టు వన్డేలోనూ పాటించింది. శుక్రవారం నుంచి భారత్ తో నాగపూర్ లో జరిగే తొలి వన్డేకు 24 గంటల ముందే తుది జట్టును ప్రకటించింది. జట్టులో టీ20 సిరీస్ లో ఆడిన ప్లేయర్లే ఉండగా, వెటరన్ స్టార్ జో రూట్ చేరిక మాత్రమే కొత్తగా ఉంది. సౌతాఫ్రికాలో జరుగుతున్న ఎస్ఏటీ20 లీగ్ లో పార్ల్ రాయల్స్ తరపున పాల్గొని నేరుగా అక్కడి నుంచి ఇండియాకు రూట్ చేరుకున్నాడు. 2023 వన్డే ప్రపంచకప్ తర్వాత తొలిసారి ఇంగ్లాండ్ తరపున రూట్ బరిలోకి దిగనున్నాడు. 5 టీ20ల సిరీస్ లో ఇంగ్లాండ్ 4-1తో ఓడిపోయిన సంగతి తెలిసిందే. అయితే ఆ విషయాన్ని మనసులో నుంచి తీసేసి, వన్డేల్లోనూ అగ్రెసివ్ గా ఆడుతామని ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్ పేర్కొన్నాడు. భారత కుర్రాళ్ల దాటికి ఇంగ్లాండ్ కేవలం ఒక్క మ్యాచ్ లోనే విజయం సాధించింది. ఇంగ్లాండ్ టెస్టు జట్టు హెడ్ కోచ్ గా బాధ్యతలు చేపట్టి, బజ్ బాల్ ఆటతో ప్రకంపనలు రేపిన న్యూజిలాండ్ బ్రెండన్ మెకల్లమ్ కు ఇంగ్లాండ్ జట్టు వైట్ బాల్ హెడ్ కోచ్ గా తొలి సిరీస్ లోనే చుక్కెదురైంది. భారత్ తో జరిగిన సిరీస్ ను ఓడిపోవడం సెట్ బ్యాకే. సాధ్యమైనంత త్వరగా దీన్ని మర్చిపోయి వన్డే సిరీస్ లో సత్తా చాటాలని భావిస్తున్నాడు. ఇక అనుభవజ్ఞుడైన జో రూట్ తిరిగి రావడం ఇంగ్లాండ్ కు వెయ్యి ఏనుగుల బలం వచ్చినట్లు అయింది. ఇక వన్డేల్లోనూ దూకుడుగా ఆడి, ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెడుతామని పేర్కొన్నాడు. వన్డేల్లో ప్రత్యర్థులు భారీ భాగస్వామ్యాలు నెలకొల్పకుండు, వరుస విరామాల్లో వికెట్లు తీయడానికి వ్యూహాలు రచించామని, వాటిని అమల్లో పెట్టాల్సి ఉందని పేర్కొన్నాడు. భారత్ తో జరిగిన టీ20 సిరీస్ మాదిరిగానే వన్డే సిరీస్ లో ఇంగ్లాండ్ కూర్పు ఉండబోతోంది. మూడో నెంబర్లో జో రూట్ ఆడటం, బట్లర్ స్థానం మార్పు మాత్రమే కీలకాంశాలుగా ఉన్నాయి. ఓపెనర్లుగా బెన్ డకెట్, ఫిల్ సాల్ట్ బరిలోకి దిగుతారు. వన్ డౌన్ లో జో రూల్, మిడిలార్డర్లో వరుసగా హారీ బ్రూక్, జోస్ బట్లర్ ఆడతారు. ఆల్ రౌండర్ల కోటాలో లియామ్ లివింగ్ స్టన్, జాకబ్ బెతెల్ బరిలోకి దిగుతారు. పేసర్లుగా బ్రైడెన్ కార్స్, జోఫ్రా ఆర్చర్, సాఖిబ్ మహ్మూద్ ఆడతారు. జట్టులో ఏకైక స్పిన్నర్ గా ఆదిల్ రషీద్ బరిలోకి దిగుతాడు. ఈనెల 6న నాగపూర్ , 9న కటక్, 12న అహ్మదాబాద్ లో వరుసగా మూడు వన్డేలు జరుగనున్నాయి. ఈ సిరీస్ కు భారత్ తరపున రోహిత్ శర్మ నాయకత్వం వహించనున్నాడు. విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా, శుభమాన్ గిల్, శ్రేయస్ అయ్యర్ లాంటి చాలామంది ఆటగాళ్లు వన్డే జట్టుతో చేరారు. టీ20 జట్టుతో పోలిస్తే వన్డే జట్టులో దాదాపు 6,7 మంది ప్లేయర్లు కొత్తగా బరిలోకి దిగుతారు.



# బుమ్రా గాయంపై ఉత్కంఠ



భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా గాయానికి సంబంధించి అప్డేట్ మరి కొన్ని గంటల్లో తెలిసే అవకాశముంది. ఇప్పటికే చికిత్స కోసం బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీకి చేరుకున్న బుమ్రాకు శుక్రవారం స్కాన్లు జరిగాయి. రిపోర్టులు మొత్తం ఒక్కరోజులో రెడీ అవుతాయని తెలుస్తోంది. ఈ రిపోర్టుల పరిశీలన అనంతరం బుమ్రా గాయంపై బీసీసీఐ మెడికల్ టీమ్ ఒక అవగాహనకు వచ్చే అవకాశముందని తెలుస్తోంది.

ఆ తర్వాతే ఈ విషయంపై టీమ్ మేనేజ్మెంట్ కు దిశానిర్దేశం చేసే చాన్స్ ఉంది. మరోవైపు ఈ రిపోర్టులను న్యూజిలాండ్ కు చెందిన ఫేమస్ డాక్టర్ షౌటన్ కు పంపుతారు. గతంలో కూడా బుమ్రాకు చికిత్స అందించాడు. సిడ్నీలో బుమ్రా గాయపడినటప్పటి నుంచి తనను పర్యవేక్షిస్తున్నాడు. చికిత్స కోసం ఈనెల 2న ఎన్సీఏకు బుమ్రా వచ్చాడు. అప్పటి నుంచి నిపుణుల పర్యవేక్షణలో చికిత్స జరుగుతోంది. ఇక రిపోర్టుల అనంతరం తాజా స్థితిగతులపై బుమ్రాకు బ్రీఫ్ ఇవ్వనున్నారు. అందుకోసం మరొక్క రోజు తను ఎన్సీఏలోనే ఉండనున్నాడు. మరోవైపు ప్రతిష్టాత్మకు చాంపియన్స్ ట్రోఫీ కోసం తుదిజట్టును ప్రకటించేందుకు గడువు ముంచుకొస్తోంది. ఈనెల 11 లోపల తుది స్క్వాడ్ ను ప్రకటించాల్సి ఉంది. ఆలోగా బుమ్రా గాయంపై స్పష్టత రావాలని భారత అభిమానులు కోరుకుంటున్నారు. ఇక ఇంగ్లాండ్ తో మూడు వన్డేల సిరీస్ కు ఎంపికైన బుమ్రా.ను. గాయం కారణంగా పక్కన పెట్టారు. అతని స్థానంలో మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని ఎంపిక చేసినా, అతడిని తొలి వన్డేలో ఆడించలేదు. అయితే పేసర్ హర్షిత్ రాణాను ఆడించగా, తను మూడు వికెట్లతో సత్తా చాటాడు. ఒకవేళ మెగాటోర్నీకి బుమ్రా అందుబాటులో లేకపోతే ఇద్దరిలో ఎవరిని ఎంపిక చేయాలో అని టీమ్ మేనేజ్మెంట్ ఇబ్బందులు పడక తప్పదు. ఈనెల తొలి వారంలో ఆస్ట్రేలియాలోని సిడ్నీలో జరిగిన ఐదో టెస్టులో సందర్భంగా బుమ్రా వెన్నుగాయానికి గురయ్యాడు. మ్యాచ్ మధ్యలో వెన్ను నొప్పికి గురి కావడంతో తను ఆస్పత్రికి వెళ్లి స్కాన్లు కూడా తీసుకొచ్చాడు. అప్పట్లో తను ఐదు వారాలు విశ్రాంతి తీసుకుంటుంటే సరిపోతుందని అన్నారు. ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్ కల్లా జట్టులోకి వస్తారని భావించినా, ఇప్పటికీ తన గాయంపై స్పష్టత లేదు. ఇక 2013లో చివరిసారగి ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ గెలిచిన భారత జట్టు.. మరోసారి టోర్నీని గెలుచుకోవలని పట్టుదలగా ఉంది. అయితే ఒకవేళ బుమ్రా దూరమైతే అది పెద్ద దెబ్బేనని చెప్పుకోవచ్చు. బుమ్రా లేకపోతే టోర్నీ గెలిచే అవకాశాలు దాదాపు 30 శాతం వరకు దెబ్బ తింటాయని పలువురు మాజీలు అంచనా వేస్తున్నారు. ఇక 2017లో చివరిసారిగా ఈ టోర్నీ ఫైనల్లోకి ప్రవేశించిన భారత్.. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ చేతిలో ఓడిపోయింది. ఈనెల 19 నుంచి ఈ టోర్నీ పాక్ లో ప్రారంభమవుతుండగా, ఈనెల 20 నుంచి తన మ్యాచ్ లను దుబాయ్ లో భారత్ ఆడనుంది. 20న బంగ్లాదేశ్, 23న పాక్, వచ్చేనెల 2న న్యూజిలాండ్ తో లీగ్ మ్యాచ్ లు ఆడుతుంది. ఒకవేళ భారత్ నాకౌట్ కు చేరితే సెమీస్, ఫైనల్ మ్యాచ్ లను కూడా దుబాయ్ లో నిర్వహిస్తారు.

# రెండో వన్డేలో పంత్‌కు చోటు లభించేనా?

ప్రతిష్టాత్మక ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి సన్నాహకంగా టీమ్ఇండియా ప్రస్తుతం వన్డే సిరీస్‌ను ఆడుతోంది. ఇంగ్లాండ్‌తో జరుగుతోన్న ఈ పోరులో ఇప్పటికే ఒక గేమ్ నెగ్గి మంచి జోష్‌లో ఉంది. ఇక ఆదివారం రెండో మ్యాచ్ జరగనుంది. అయితే తొలి వన్డేలో వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్‌ను తుది జట్టులోకి తీసుకున్న మేనేజ్‌మెంట్, రిషభ్ పంత్‌ను బెంచ్‌కు పరిమితం చేసింది. అంతే కాకుండా కేఎల్‌ను కాదని అక్షర్ పటేల్‌ను బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకు పంపించింది. ఇక ఆ మ్యాచ్ లో అతడు హాఫ్ సెంచరీ సాధించి ఆకట్టుకున్నాడు. అయితే కేఎల్‌ను కాకుండా అక్షర్‌ను ముందుకు పంపించడం వెనక రీజన్ ఏంటా అంటూ క్రీడాభిమానులు సతమతమవుతున్నారు. కుడి-ఎడమ కాంబినేషన్ కోసమే వాళ్లు ఇలా చేసినట్లు తెలుస్తోంది. దీంతో ఇంగ్లాండ్‌తో మిగతా వన్డేల్లోనూ, అలాగే రానున్న ఛాంపియన్స్ ట్రోఫీలో కూడా పంత్‌కు తుది జట్టులో అవకాశాలు రావడం కష్టమేనంటూ క్రికెట్ వర్గాల మాట. మరోవైపు మిడిలార్డర్‌లో పంత్ ఉంటే ప్రత్యర్థులు కాస్త భయపడతారని, జట్టును గెలిపించే ఇన్నింగ్స్ ఆడటం తన స్పెషాలిటీ అని మరికొందరు కొనియాడారు. ఈ నేపథ్యంలో భారత మాజీ క్రికెటర్, వ్యాఖ్యాత సంజయ్ మంజ్రేకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "ఛాంపియన్స్ ట్రోఫీని దృష్టిలోఉంచుకొని ఇంగ్లాండ్‌తో తొలి వన్డే మ్యాచ్‌కు ముందు రిషభ్ పంత్‌ను జట్టులోకి తీసుకోవాలని సూచించాను. టాప్ -7 బ్యాటర్లలో కచ్చితంగా ఎడమ చేతివాటం ప్లేయర్లు ఉండాలి. ఈ తొలి వన్డే తర్వాత నాకు అక్షర్‌ను ఎంచుకోవడం బెస్ట్ ఆప్షన్‌గా అనిపిస్తోంది. టెస్టుల్లోనూ అతడు ఎంతో అద్భుతమైన ఆటతీరును కనబరిచాడు. వన్డేల్లోనూ స్పిన్నర్లపై ఎదురుదాడి చేస్తూ చెలరేగిపోతున్నాడు. అయితే ఈ సారి ఛాంపియన్స్ ట్రోఫీలో స్పిన్ ఎఫెక్ట్ చాలా ఎక్కువగా ఉండనుంది. అందుకే మిడిలార్డర్‌లో అక్షర్ సరిపోతాడని నా అభిప్రాయం. తన ఉంటే బౌలింగ్ ఆప్షన్ కూడా మన వద్ద ఉన్నట్లే. కేఎల్ రాహుల్ ప్రస్తుతం మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి వన్డేలో తక్కువ స్కోరుకే వెనుదిరిగినప్పటికీ తన గురించి కంగారు పడనవసరం లేదు. ఐసీసీ టోర్నీలోనూ ప్రధాన వికెట్ కీపర్‌గా కేఎల్‌నే ఎంచుకోవచ్చు. కానీ రిషభ్‌కు మాత్రం ఛాన్స్‌లు తక్కువే" అని మంజ్రేకర్ తన అభిప్రాయాన్ని తెలియజేశాడు.

## కోహ్లీ ఛాంపియన్స్ ట్రోఫీలో మూడు శతకాలు సాధిస్తాడు

### మాజీ క్రికెటర్ సురేశ్ రైనా జోస్యం



పేలవ ఫామ్‌తో సతమతమవుతున్న టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో మూడు శతకాలు సాధిస్తాడని మాజీ క్రికెటర్ సురేశ్ రైనా జోస్యం చెప్పాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు టీమిండియా.. ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడుతోంది. నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలి వన్డేలో విజయం సాధించి ఈ సిరీస్‌లో శుభారంభం చేసింది. అయితే ఈ మ్యాచ్‌కు విరాట్ కోహ్లీ దూరమైన విషయం తెలిసిందే. మోకాలి గాయంతో అతను ఈ మ్యాచ్ ఆడలేదు. అతని స్థానంలో బరిలోకి దిగిన శ్రేయస్ అయ్యర్ హాఫ్ సెంచరీతో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆదివారం జరిగే రెండో వన్డేలో కోహ్లీ బరిలోకి దిగే అవకాశం ఉంది. కోహ్లీ రాకతో జైస్వాల్ బెంచ్‌కే పరిమితం కానున్నాడు. ఇక కోహ్లీ గత కొద్ది రోజులుగా పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు. అతనితో పాటు కెప్టెన్ రోహిత్ శర్మ కూడా పరుగులు చేయలేకపోతున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ ముందు ఈ ఇద్దరి వైఫల్యం ఆందోళనకు గురి చేస్తోంది. సురేశ్ రైనా మాత్రం కోహ్లీ మూడు శతకాలతో చెలరేగుతాడని ధీమా వ్యక్తం చేశాడు. మరో నాలుగేళ్ల పాటు అతను అంతర్జాతీయ క్రికెట్‌లో కొనసాగుతాడని చెప్పాడు. 'ఆటగాడిగా విరాట్ కోహ్లీ సాధించాల్సింది ఇంకా చాలా ఉంది. అతను మరో నాలుగేళ్ల పాటు అంతర్జాతీయ క్రికెట్ ఆడగలడు.

వన్డే క్రికెట్‌లో అతను నిలకడగా ఆడుతాడు. అతని ఈ ఫార్మాట్ ఆడటం చాలా ఇష్టం. ఐసీసీ టోర్నీల్లోని నాకౌట్ మ్యాచ్‌ల్లో విరాట్ కోహ్లీకి మెరుగైన రికార్డ్ ఉంది. టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్లోనూ అతను ఆడిన ఇన్నింగ్స్‌ను ఎవరూ మర్చిపోలేరు. ఛాంపియన్స్ ట్రోఫీలో విరాట్ కోహ్లీ మూడు శతకాలు సాధిస్తాడని నేను భావిస్తున్నా.'అని సురేశ్ రైనా చెప్పుకొచ్చాడు. ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుండగా.. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో భారత్ తొలి మ్యాచ్ ఆడనుంది.



## తల మూవీ నుంచి 'ప్రేమ కుట్టిందంటే' లిరికల్ వీడియో సాంగ్ విడుదల

అమ్మ రాజశేఖర్ దర్శకత్వంలో ఆయన తనయుడు అమ్మ రాగిన్ రాజ్ హీరోగా రూపొందిన సినిమా తల. రీసెంట్ గా మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి చేతుల మీదుగా విడుదలైన ఈ మూవీ తమిళ్, తెలుగు ట్రైలర్ కు అద్భుతమైన స్పందన వచ్చింది. చూసిన వాళ్లంతా సూపర్బ్ అని మెచ్చుకుంటున్నారు. రణం తర్వాత అంతకు మించిన బ్లాక్ బస్టర్ ను అందుకోబోతున్నాడు అమ్మ రాజశేఖర్ అనే టాక్ కూడా వినిపిస్తోంది.
తాజాగా ఈ చిత్రం నుంచి 'ప్రేమ కుట్టిందంటే' అనే లిరికల్ వీడియో సాంగ్ ను విడుదల చేశారు. పాట వినగానే ఇమ్మీడియెట్ గా కనెక్ట్ అయిపోయేలా ఉంది. బిగ్ బాస్ ఫేమ్ ఎనర్జిటిక్ సింగర్ భోలే షావలీ పాడిన ఈ గీతాన్ని మ్యూజిక్ డైరెక్టర్ ధర్మతేజ రాశాడు. విశేషం ఏంటంటే.. ఈ పాటను తమిళ్ లో మల్టీ టాలెంటెడ్ లెజెండరీ పర్సనాలిటీ టి రాజేందర్ పాడారు. ఇలాంటి హుషారైన గీతాలకు టి. రాజేందర్ పెట్టింది పేరు. అందుకే ఈ పాట తమిళ్ లోనూ ఊపేస్తోంది. ప్రధానంగా ఈ పాటను కమెడియన్ ముక్కు అవినాష్ పై చిత్రీకరించారు. ప్రేమలో పడితే ఎదురయ్యే సమస్యలు, కష్టాలు ఎలా ఉంటాయో అతను వివరిస్తున్నట్టుగా ఉంది సాహిత్యం. రణం చిత్రంలో అలీపై చిత్రీకరించిన 'నమ్మొద్దు నమ్మొద్దూ ఆడవాళ్లను నమ్మొద్దూ' అనే పాట ఎంత పెద్ద హిట్ అయిందో అంతకు మించిన హిట్ అయ్యే పాటలా ఉంది. 'చీమ ఎక్కడ కుడితే అక్కడే మంట పడుతుందయా.. దోమ కుట్టిందంటే వస్తుంది మలేరియా.. కానీ ప్రేమ కుట్టిందంటే పిచ్చెక్కిపోతుందయా' అంటూ మొదలైన ఈ పాటలో ఈ తరం యూత్ కు బాగా నచ్చేలా ఉంది సాహిత్యం. ప్రేమలో పడితే అమ్మాయిలు పెట్టించే ఖర్చులు, వారు పెట్టే ఇబ్బందులు తెలుపుతూ ఆఖర్లో ప్రేమ గురించి అడిగితే 'హూ ఆర్ యూ' అందిరా అంటూ వచ్చే ఫినిషింగ్ టచ్ ఆకట్టుకుంటుంది.



## 'వేవ్స్' కమిటీలో భాగమైనందుకు సంతోషంగా ఉంది

### ప్రధాని మోదీకి మెగాస్టార్ చిరంజీవి ధన్యవాదాలు

అంతర్జాతీయస్థాయిలో భారత్‌ను గ్లోబల్ ఎంటర్టైన్మెంట్ హబ్‌గా మార్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది చివర్లో వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ (వేవ్స్)ను నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో ఇండియన్ సినీ, పారిశ్రామిక ప్రముఖులందరితోనూ ప్రధాని నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడారు. ఈ క్రమంలో మెగాస్టార్ చిరంజీవిని వేవ్స్ అడ్వైజరీ బోర్డులో భాగం చేశారు. ఈ మేరకు చిరంజీవి తాజాగా తన సోషల్ మీడియా వేదికగా స్పందించారు.ప్రధాని మోదీ శుక్రవారం నాడు వేవ్స్ అడ్వైజరీ బోర్డు మెంబర్లతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడారు. ఇందులో చిరంజీవి, సుందర్ పిచాయ్, సత్య నాదేళ్ల, ముఖేష్ అంబానీ, ఆనంద్ మహీంద్రా, అమితాబ్ బచ్చన్, షారుఖ్ ఖాన్, మోహన్ లాల్, రజినీకాంత్, ఆమిర్ ఖాన్, ఏఆర్ రెహమాన్, అక్షయ కుమార్, రణ్ బీర్ కపూర్, దీపిక పదుకొణె వంటి వారు పాల్గొన్నారు.ఆర్థిక రంగం కోసం దావోస్‌లోని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ఎలా జరుగుతుందో.. వినోద పరిశ్రమ కోసం అంతర్జాతీయ శిఖరాగ్ర సదస్సుగా (వేవ్స్)ను రూపొందిస్తున్నారు. వినోదం, సృజనాత్మకత, సంస్కృతిలో భారతదేశాన్ని ప్రపంచ అగ్రగామిగా అభివృద్ధి చేయడం దీని లక్ష్యం. ఈ మేరకు మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ..ఇంతటి మహోత్తరమైన కార్యక్రమంలో భాగం చేసిన గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారెకి ధన్యవాదాలు. వేవ్స్ అడ్వైజరీ బోర్డ్‌లో భాగం కావడం, ఇతర గౌరవనీయమైన సభ్యులతో పాటుగా నా ఆలోచనల్ని పంచుకోవడం ఆనందంగా ఉంది. శ్రీ మోదీ గారి మానస పుత్రిక అయిన వేవ్స్ భారతదేశాన్ని ప్రపంచ వేదికలపై సగర్వంగా చాటుకునేలా చేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. త్వరలో జరగనున్న అద్భుతాల కోసం మనమంతా ఎదురచూస్తుండాలి అని అన్నారు. ఈ భేటీ మీద ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందిస్తూ.. వినోదం, సృజనాత్మకత, సంస్కృతి ప్రపంచాన్ని ఒకచోట చేర్చే ప్రపంచ శిఖరాగ్ర సదస్సు అయిన వేవ్స్ అడ్వైజరీ బోర్డ్ విస్తృతమైన సమావేశం ఇప్పుడే ముగిసింది. అడ్వైజరీ బోర్డు సభ్యులు వివిధ రంగాలకు చెందిన ప్రముఖ వ్యక్తులు. వారు తమ మద్దతును పునరుద్ఘాటించడమే కాకుండా భారతదేశాన్ని గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా మార్చడానికి మా ప్రయత్నాలను ఎలా మరింత మెరుగుపరచాలనే దానిపై విలువైన సలహాలు, సూచనల్ని పంచుకున్నారు అని అన్నారు.



## తండేల్ రికార్డుల మోత

అక్కినేని నాగ చైతన్య హీరోగా, సాయి పల్లవి హీరోయిన్‌గా నటించిన చిత్రం 'తండేల్'. చందు మొండేటి దర్శకత్వం వహించిన ఈ సినిమాను అల్లు అరవింద్ నిర్మించారు. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. జాలరి పాత్రలో నాగ చైతన్య కనిపించగా, అతన్ని ప్రేమించే పాత్రలో సాయి పల్లవి నటించారు. గాఢంగా ప్రేమించుకున్న జంట అనూహ్యం ఎడబాటుకు గురి అవుతుంది.



ప్రేమికులు తిరిగి ఎలా కలుసుకున్నారనేది 'తండేల్' కథ. ఈ కథలో దేశభక్తిని కూడా దర్శకుడు జోడించారు. దీంతో సినిమా అద్భుతంగా ఉందని ప్రేక్షకులు కితాబిస్తున్నారు. నాగ చైతన్య, సాయి పల్లవి పోటీపడి నటించారు. మొదటి భాగంలో సాయి పల్లవి ఎమోషన్స్ బాగా పండాయి. అదే విధంగా సాయి పల్లవిని డామినేట్ చేస్తూ నాగ చైతన్య నటించారు. చివర 20 నిమిషాలు సినిమా మరో లేవల్లో ఉందని ప్రేక్షకులు అంటున్నారు. చందు మొండేటి సినిమాను తన దర్వకత్వంతో కట్టిపడేశాడు. ఇదింతా ఒక ఎత్తు అయితే, దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చిన సంగీతం మరో ఎత్తు అని ప్రశంసలు కురిపిస్తున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఈ సినిమా ఆకట్టుకుంటుంది. మరోవైపు కలెక్షన్లలో కూడా 'తండేల్' సత్తా చాటింది. 'తండేల్' సినిమాకు తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 21.27 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. పాన్ ఇండియా రేంజ్‌లో సినిమా విడుదలైనప్పటికీ తెలుగులోనే అత్యధికంగా వసూళు సాధించింది. నాగచైతన్య కెరీర్‌లో బిగ్గెస్ట్ ఓపెనింగ్ చిత్రంగా 'తండేల్' రికార్డ్ క్రియేట్ చేసింది. అంతేకాకుండా ఫిబ్రవరిలో విడుదలైన తెలుగు సినిమాల్లో ఇంత భారీ ఓపెనింగ్ మరే ఏ సినిమా సాధించలేదు. దీంతో అరుదైన ఘనత సాధించిన సినిమాగా తండేల్ నిలిచింది. సినిమా పాజిటివ్ రివ్యూస్ రావడంతో వీకెండ్‌లో కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది.



## త్రిబాణధారి బార్బరిక్ మూవీ నుంచి సిద్ శ్రీరామ్ నీవల్లే సాంగ్ రిలీజ్..

ఈ మధ్యకాలంలో యూనిక్ కాన్సెప్ట్ తో వస్తున్న సినిమాలు ఆడియెన్స్ మెప్పు పొందుతున్నాయి. నయా దర్శకనిర్మాతల థాట్స్, ప్రెజెంటేషన్ నేటితరం ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతోంది. ఇదే బాటలో 'త్రిబాణధారి బార్బరిక్' అంటూ సరికొత్త పాయింట్‌తో రాబోతోన్నారు దర్శకుడు మోహన్ శ్రీవత్స. స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా విజయపాల్ రెడ్డి అడిదల నిర్మిస్తున్న 'బార్బరిక్' మూవీకి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహిస్తున్నారు. వానర సెల్యూలాయిడ్ బ్యానర్ పై తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో సత్యరాజ్, వశిష్ట ఎన్ సింహ, సాంచి రాయ్, ఉదయ భాను,సత్యం రాజేష్, క్రాంతి కిరణ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజ్ చేసిన పోస్టర్లు, మోషన్ పోస్టర్, గ్లింప్స్, టీజర్ ఆడియెన్స్‌లో ఇంట్రెస్ట్ పెంచగా.. తాజాగా నీవల్లే లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు.
ఈ పాటకు రఘురాం అందించిన లిరిక్స్, సిద్ శ్రీరామ్ సింగింగ్ మేజర్ హైలైట్ అయ్యాయి. సాంగ్ లో కనిపిస్తున్న సీన్స్ యూత్ ఆడియన్స్ కి కనెక్ట్ అయ్యేలా ఉన్నాయి. విడుదల చేసిన కాసేపట్లోనే ఈ సాంగ్ నెట్టింట వైరల్ గా మారింది. ఈ చిత్రానికి ఇంఫ్యూజన్ బ్యాండ్ ఇచ్చిన మ్యూజిక్-ఆర్ఆర్, కుశేందర్ రమేష్ రెడ్డి కెమెరా వర్క్, మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటింగ్ ప్రత్యేక ఆకర్షణ కానుందని మేకర్స్ అంటున్నారు. ప్రస్తుతం ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే ఈ చిత్రాన్ని గ్రాండ్ గా విడుదల చేయాలని సన్నాహాలు చేస్తోంది చిత్రయూనిట్.



## 'ఒక పథకం ప్రకారం' సినిమాను చూసిన వారంతా మెచ్చుకుంటున్నారు

### సక్సెస్ మీట్‌లో హీరో సాయి రామ్ శంకర్

సంచలన దర్శకుడు పూరి జగన్నాథ్ సోదరుడు సాయి రామ్ శంకర్ నటించిన సీట్ ఎడ్జ్ సస్పెన్స్ థ్రిల్లర్ 'ఒక పథకం ప్రకారం'. వినోద్ విహాన్ ఫిల్మ్స్ – విహారి సినిమా హౌస్ ప్రై.లి. బ్యానర్స్ మీద గార్లపాటి రమేష్ తో కలిసి దర్శకుడు వినోద్ కుమార్ విజయన్ నిర్మించారు . ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. శ్రీలక్ష్మి ఫిలిమ్స్‌పై బాపిరాజు ఈ మూవీని రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ ఎత్తున రిలీజ్ చేశారు. సినిమాకు వస్తున్న స్పందన పట్ల యూనిట్ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.
విలన్ ఎవరో కనిపెడితే పదివేలు ఇస్తామని చిత్రయూనిట్ ప్రకటించిన ఆఫర్‌తో సినిమా మీద అందరికీ ఆసక్తి ఏర్పడింది. దీంతో సినిమాకు మంచి ఓపెనింగ్ వచ్చాయి. ప్రస్తుతం ఈ చిత్రానికి వస్తున్న ఆదరణను చూసిన చిత్రయూనిట్ మీడియా ముందుకు వచ్చింది. శుక్రవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన ప్రీమియర్ షోలో 18 మంది మీడియా సభ్యులు విలన్ ఎవరనేది ఇంటర్వెల్ కంటే ముందు సీక్రెట్ చిట్స్ ద్వారా తెలిపారు. ఒక్కొక్కరికీ వెయ్యి రూపాయల చొప్పున 18 వేల రూపాయలను దర్శక నిర్మాతలు ఇచ్చారు. హీరో సాయి రామ్ శంకర్ మాట్లాడుతూ.. ''ఒక పథకం ప్రకారం' సినిమాను చాలా చోట్ల రిలీజ్ చేశారు. చూసిన ప్రతీ ఒక్కరూ అద్భుతంగా ఉందని అంటున్నారు. మేం అనుకున్నట్టుగానే అందరికీ రీచ్ అయింది. సముద్రఖని పాత్రకు అందరూ కనెక్ట్ అవుతున్నారు. పెద్ద ఓపెనింగ్స్ అని చెప్పను గానీ.. మా కథ, మా సినిమా బలంగా ఉందని చెప్పగలను. మా మూవీని చూసిన వారంతా మెచ్చుకుంటున్నారు. ఇకపై మీడియా సపోర్ట్ చేసి మరింత ముందుకు తీసుకెళ్లాల్సి ఉంటుంది. మా అందరికీ ఈ సినిమాతో గుర్తింపు వచ్చింది. విలన్‌ను కనిపెడితే పది వేలు ఇస్తామని ప్రకటించాం. చాలా చోట్ల లక్కీ డిప్ ద్వారా ఆడియెన్స్‌కు డబ్బులు ఇచ్చాం. ప్రేక్షకుల దగ్గరకు మా సినిమాను మరింతగా తీసుకెళ్లేందుకు మీడియా సహకరించాలి'' అని అన్నారు.
దర్శక, నిర్మాత వినోద్ విజయన్ మాట్లాడుతూ.. ''ఒక పథకం ప్రకారం' సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తోంది. అన్ని చోట్ల నుంచి మాకు ఆదరణ లభిస్తోంది. మీడియా మరింతగా సపోర్ట్ చేస్తూ మా సినిమాను ఆడియెన్స్ వద్దకు తీసుకెళ్లాలి' అని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత గార్లపాటి రమేష్ కూడా పాల్గొన్నారు.v



## ఇండియా సినిమాలకు దక్కని అవార్డులు

సినీ పరిశ్రమలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే క్రిటిక్స్ ఛాయిస్ అవార్డుల వేడుక ఘనంగా జరిగింది. శాంటా మోనికాలోని బార్కర్ హ్యాంగర్‌లో క్రిటిక్స్ ఛాయిస్ అవార్డుల వేడుక వేదికైంది. వివిధ భాషలకు చెందిన చిత్రాలు వివిధ కేటగిరీల్లో పోటీపడగా వాటిలో కొన్ని సినిమాలు విజేతలుగా నిలిచి అవార్డులు సొంతం చేసుకున్నాయి ఈ అవార్డుల్లో సమంత, వరుణ్ ధావన్ ప్రధాన పాత్రలో రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో వచ్చిన 'సిటడెల్ : హనీ బన్నీ' వెబ్ సిరీస్ పోటీపడింది. ఉత్తమ విదేశీ భాష సిరీస్‌ల జాబితాలో నామినేట్ అయిన 'సిటడెల్' అవార్డును గెలుచుకోలేకపోయింది. దీనిపై 'స్క్విడ్ గేమ్2' ఉత్తమ విదేశీ భాషా సిరీస్‌గా అవార్డును సొంతం చేసుకుంది. దీంతో స్క్విడ్ గేమ్ బృందానికి సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.

## అన్ను అంబానీగా చాలామణీ లో వుంది

పత్రికలో వచ్చే రాతలు కొన్నిసార్లు వాస్తవాన్ని మిస్ లీడ్ చేస్తాయి. ఓ చోట వచ్చిన వార్తే ప్రామాణికంగా మారిపోయే పరిస్థితి కూడా వుంటుంది. హీరోయిన్ అన్ను ది కూడా ఇలాంటి పరిస్థితే. మన్మధుడు సినిమాతో అందరి మనసులు కొల్లగొట్టిన అన్ను తర్వాత ప్రభాస్ రాఘవేంద్రలో కనిపించి ఆ తర్వాత మాయమైపోయింది. దాదాపు ఇరవై ఏళ్ల తర్వాత మళ్ళీ సందీప్ కిషన్ 'మజాకా' సినిమాతో ఇప్పుడు తెరపైకి వచ్చింది.
అయితే ఈ ఇరవై ఏళ్లలో ఆమె పేరు అన్ను అంబానీగా చాలామణీ లో వుంది. నిజానికి ఆమె ఇంటి పేరు అంబానీ కాదు. మరి ఆ పేరు ఎందుకు వచ్చి చేరిందో ఆమెకి కూడా తెలీదు. ఈ విషయాన్ని స్వయంగా అన్ను చెప్పింది. ఈ దేశంలో అంబానీ పేరు చాలా పాపులర్. అయితే నా ఇంటిపేరు అది కాదు. ఎవరో రిపోర్టర్ ఒకసారి అన్ను అంబానీ అని రాశారు. తర్వాత అందరూ అదే కంటిన్యూ చేశారు. చివరికి నా వికీపిడియాలో కూడా అదే పేరు వుంది. అక్కడ ఎలా మార్చాలో కూడా తెలీదు. నా పేరు అన్ను. నాకు ఇంటి పేరు వుంది కానీ. ఆ పేరు ఎక్కడ ఎప్పుడు వాడలేదు. నేను సచిన్ సాగర్ ని పెళ్లి చేసుకున్నాను. ఇప్పుడు అన్ను సాగర్. అంతే కానీ అంబానీ పేరుతో నాకు ఎలాంటి రిలేషన్ లేదు. అది ఓ మిస్టేక్' అని చెప్పుకొచ్చింది అన్ను.మన్మధుడు సినిమా అన్నుకి మంచి బ్రేక్ ఇచ్చింది. తర్వాత ప్రభాస్ తో నటించే అవకాశం వచ్చింది. ఈ సినిమా తర్వాత ఆమె లండన్ వెళ్లి అక్కడే సెటిల్ అయ్యింది. ఇప్పుడు తనకి ఇద్దరు పిల్లలు. మన్మధుడు రీరిలీజ్ కి వచ్చిన రెస్పాన్స్ తనని మళ్ళీ నటన వైపు నడిపేలా చేసిందని, ఇకపై మంచి క్యారెక్టర్స్ వస్తే చేస్తానని అంటోంది అన్ను.

## ర్యాంప్ వాక్‌తో అదరగొట్టిన రోజా కుమార్తె

చిత్ర పరిశ్రమలోకి సీనియర్ నటీనటుల వారసులు ఎంట్రీ ఇవ్వడం సర్వ సాధారణమే. అయితే వారిలో చాలా తక్కువమంది మాత్రమే వేరే రంగాల్లో కూడా అడుగుపెడతారు. ఆ విధంగా అక్కడ కూడా తమ టాలెంట్ నిరూపించుకోవాలని చూస్తుంటారు. ఎక్కువగా హీరోల కుమారులు, కుమార్తెలే ఎక్కువగా లైమ్ లైట్ లోకి వస్తుంటారు. ఇటీవల కాలంలో సీనియర్ హీరోయిన్ల కుమార్తెలు సైతం బాగానే పాపులర్ అవుతున్నారు. సీనియర్ నటి, మాజీ మంత్రి రోజా కుమార్తె.. అన్ను కూడా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలే. అయితే తాజాగా ఈ అమ్మడు మొదటిసారి ర్యాంప్ వాక్ చేస్తున్న ఫోటోలు కుర్రకారు గుండెల్ని కొల్లగొడుతున్నాయి. ఇప్పటికే రచయితగా తన ప్రతిభను చాటుకున్న ఆమె ఇప్పుడు ఫ్యాషన్ రంగంలోనూ తళుక్కుమంది. నైజీరియాలో జరిగిన ప్రతిష్ఠాత్మక 'గ్లోబల్ ఎంట్రపెన్యూర్షిప్ ఫెస్టివల్'లో సందడి చేసింది. ఫ్యాషనబుల్ దుస్తులు ధరించి ర్యాంప్ వాక్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆ ఫొటోలను తన సోషల్ మీడియా అకౌంట్స్ వేదికగా పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి. టాలీవుడ్ కు మరో హీరోయిన్ దొరికేసినట్టే అంటూ యూత్ అంతా క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756